www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
ఆదివారం

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 21, ఏప్రిల్ 2024

సంపుటి: 5 సంచిక: 332, పేజీలు: 12, వెల: రూ.5/-

నిజాంపేట్ వెలుతురు ఏప్రిల్ 20: నిజాంపేట్ మండల కేంద్రంలో బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ని గెలిపించాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడె సంగప్ప ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయడం జరిగింది

### ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటువేసే అవకాశం కోల్పోవద్దు..

- సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ పిలుపు

న్యూఢిల్లీ,ఏప్రిల్20వెలుతురు:
ఎన్నికల్లో ఓటు వేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని కోల్పోవద్దని.. ఇది దేశ ప్రజలందరి కర్తవ్యమని గుర్తు చేశారు.2024 లోక్ సభ

మిగతా..2లో

### 7 వాగ్దానాలతో కూటమి మేనిఫెస్టో త్వరలోనే విడుదల!

- ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించేందుకు ప్లాన్
- బాలికలకు రూ. 50 వేలు ఇచ్చే దిశగా మేనిఫెస్టో రూపకల్పన?

న్యూఢిల్లీ:ఏప్రిల్20వెలుతురు:
లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో భారత కూటమి ఉమ్మడి మేనిఫెస్టోను త్వరలోనే విడుదల చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అయితే, ఈ మేనిఫెస్టోలో పలు కీలక హామీలు ఉండనున్నాయని, అందులో ముఖ్యంగా 7 వాగ్దానాలు ఉండబోతున్నాయని,

మిగతా..2లో

### బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతా..!

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పష్టీకరణ

హైదరాబాద్,ఏప్రిల్20వెలుతురు:
కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానంటూ ప్రకటించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.. ఇప్పుడు ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరబోనని స్పష్టం చేశారు.

మిగతా..2లో

### ప్రలోభాలకు లొంగకుండా

# ఓటేయండి...

- ఓటరు అవగాహన కార్యక్రమంలో సిఇవో వికాస్ రాజ్

హైదరాబాద్,ఏప్రిల్20వెలుతురు:
ఎలాంటి ప్రలోభాలకు లోనవకుండా ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తో కలిసి ఎంజి బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. . ఎండ కారణంగా ఓటర్లు ఇబ్బంది పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఓటేసి.. పాలకులను ఎంచుకోవాలని సూచించారు. ఓటరు ఆన్‌లైన్ ద్వారా తమ ఓటు ఉందొ లేదో చెక్ చేసుకోవాలని చెప్పారు. ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల ద్వారా ఎదో ఒకటి చూపించైన ఓటు హక్కు వినియోగించుకోవచ్చుని వికాస్ రాజ్ తెలపారు. ఓటుపై అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు ఆర్టీసీ ఎండీ సజ్జనార్. ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతీ ఒక్కరూ పోలింగ్ లో పాల్గొనాలని.. యువత ముందుకొచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు సజ్జనార్. ఎంజీబీఎస్ లో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు. నగరంలోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఓటర్లకు అవగాహన పెంచేలా ఎన్నికల సంఘం ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసింది.

మిగతా..2లో

# కేడీని దించేశాం..

# ఇక మోదీనే!

- ఢిల్లీ మోదీ.. గజ్వేల్ కేడీల కుట్రలు.. ఎవరొచ్చినా మా ప్రభుత్వాన్నేం చేయలేరు
- కేసీఆర్.. నువ్వు ఖాళీ చేయడానికిది ఫుల్‌బాటిల్ కాదు
- కాంగ్రెస్ సర్కారు జోలికొస్తే బట్టలూడదీసి కొట్టిస్తా
- ఉచిత విద్యుత్తు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకపోతున్నరు
- కేసీఆర్ కారు పనైపోయింది.. ఫాంహౌస్ చుట్టూ
- పాత సామాన్ల వాళ్లు తిరుగుతున్నారు
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి దుర్మార్గుడు
- దుబ్బాకలో రఘునందన్‌ను గెలిపిస్తే ఏం చేశాడు?
- మెదక్ రోడ్‌షోలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

సిద్దిపేట, ఏప్రిల్ 20 వెలుతురు:
రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి ఢిల్లీ మోదీ, గజ్వేల్ కేడీలు కుట్రలు పన్నుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వారిద్దరూ చీకట్లో మాట్లాడుకుంటున్నారన్నారు. మోదీ వచ్చినా, ఆయన తాత దిగి వచ్చినా తమ ప్రభుత్వాన్ని ఏమీ చేయలేరని చెప్పారు. వంద రోజుల్లోనే ఐదు గ్యారెంటీలు అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. శనివారం మెదక్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి.. మెదక్‌లో జరిగిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'కాంగ్రెస్ పార్టీని ఖాళీ చేస్తానని, 20 మంది టచ్‌లో ఉన్నారని కేసీఆర్

మిగతా..2లో

### గుజరాతోళ్లే గొప్పోళ్లా?

- 26 సీట్లు ఇచ్చిన గుజరాత్‌కు 7 మంత్రి పదవులు
- 27 సీట్లు గెలిపించిన కర్ణాటకకు ఒక్కటేనా?
- 70 మంది తెలుగు, కన్నడ ఎంపీలకు ఇద్దరేనా?
- వాళ్లే మొనగాళ్లా.. మనం ప్రభుత్వాలు నడపలేమా?
- బెంగళూరు ప్రచారంలో కన్నడ ప్రజలను ప్రశ్నించిన సీఎం రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్‌ను 20 సీట్లలో గెలిపించాలని విజ్ఞప్తి
- గుజరాతోళ్లే.. గొప్పోళ్లా!?
- 26 సీట్లు గెలిపించిన గుజరాత్‌కు 7 మంత్రి పదవులు..
- 27 సీట్లు ఇచ్చిన కర్ణాటకకు ఒక్కటేనా? : రేవంత్

బెంగళూరు, ఏప్రిల్ 20 వెలుతురు:
గుజరాత్ ప్రజలు 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని 26 సీట్లలో గెలిపించారని, అనంతరం ఆ రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రివర్గంలో ఏడుగురికి కీలక పదవులు దక్కాయని, అవే ఎన్నికల్లో కర్ణాటక ప్రజలు 27 మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే దక్కిన కేంద్ర మంత్రి పదవి ఒక్కటంటే ఒక్కటేనని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇది కన్నడ ప్రజలను అవమానించినట్లు కాదా అని నిలదీశారు. 'యూపీకి కూడా 12 అత్యంత కీలకమైన మంత్రి పదవులు లభించాయి. గుజరాత్, యూపీల్లోనే సమర్థులైన నాయకులు ఉన్నరా? కర్ణాటక, తెలంగాణల్లో లేరా? మన రెండు రాష్ట్రాలకు కేంద్ర మంత్రి పదవులు ఒక్కొక్కటి మాత్రమేనా? తెలుగు, కన్నడ మాట్లాడే ఎంపీలు కలిసి 70 మంది ఉంటే.. కేంద్రంలో దక్కేది రెండే మంత్రి పదవులా? గుజరాత్‌కు మాత్రం ఏడు ఇస్తరా? ఏం! వాళ్లే పెద్ద మొనగాళ్లా?

మిగతా..2లో

### బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే..

# పార్టీ మారరని చెప్పగలరా?

- ఎమ్మెల్యేలను కాపాడుకోలేని కేసీఆర్ ఏ మొహం పెట్టుకుని ఓట్లడుగుతారు
- గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం..
- ఆ పార్టీకి ప్రజలు ఓట్లేయొద్దు: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 20 వెలుతురు:
"ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన వాళ్లు పార్టీ మారరని చెప్పగలరా..? అసలు నామినేషన్ల ఉప సంహరణ వరకైనా వారు పార్టీలో ఉంటారా..? పోలింగ్ వరకైనా కొనసాగుతారా..? ఎమ్మెల్యేలను కాపాడుకోలేని స్థితిలో ఉన్న మీరు.. ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు..?" అని కేసీఆర్‌ను కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాదు.. డిపాజిట్ల కోసం ప్రయత్నించాలని సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచినా.. ఆ పార్టీలో ఉంటారన్న నమ్మకం లేదని చెప్పారు. వరంగల్ అభ్యర్థిని కేసీఆర్ ప్రకటిస్తే.. ఆమె కాంగ్రెస్ తరపున పోటీచేస్తున్నారని పేర్కొన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఓటమిని కేసీఆర్, కేటీఆర్ ఇంకా జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. పార్టీ నుంచి వలసలు, ఫోన్ ట్యాపింగ్, కవిత అరెస్టుతో సతమతమవుతూ.. బీజేపీని విమర్శిస్తున్నారని చెప్పారు. జై శ్రీరామ్ అనండి.. బీజేపీని తొక్కండని కేటీఆర్ మాట్లాడారని.. ఆయన తండ్రిని కామారెడ్డి ప్రజలు బీజేపీ జెండా పట్టుకుని తొక్కారన్న విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఆరు గ్యారెంటీల అమలుపై రాష్ట్ర ప్రజలకు సోనియమ్మ రాసిన ఉత్తరం ఏమైందని సీఎం రేవంత్‌ను కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ దగా చేసిందని.. హామీలు అమలు చేసే వరకు ఆ పార్టీకి ఓటు వేయొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఓట్లు దండుకున్నారని.. ఇప్పుడు ఆగస్టు నుంచి అంటూ మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఇప్పించేందుకు బీజేపీ 5 సీట్లలో సుపారీ తీసుకుందంటూ రేవంత్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. బీజేపీ బెయిల్ ఇవ్వడన్న సంగతి తెలుసుకోవాలని చెప్పారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసులో మీరు బెయిల్ ఇప్పిస్తారా..?' అని రేవంత్‌ను నిలదీశారు. కాగా, ఎన్నికల ప్రచారంలో భాగంగా కిషన్‌రెడ్డి..

మిగతా..2లో

### ట్యాక్స్ సిటీని ట్యాంకర్ సిటీగా మార్చిన కాంగ్రెస్

- అవినీతిపైనే కాంగ్రెస్ దృష్టి సారిస్తోంది
- చిక్కబల్లాపూర్ ప్రచారంలో ప్రధాని మోదీ

బెంగళూరు,ఏప్రిల్20వెలుతురు:
ట్యాక్స్ సిటీని కాంగ్రెస్ ట్యాంకర్ సిటీగా మార్చిందని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. వ్యవసాయం నుంచి పట్టణ మౌలిక సదుపాయాల వరకు బడ్జెట్‌లో కోత పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ దృష్టి కేవలం అవినీతిపైనే ఉందన్న మోదీ, బెంగళూరు సమస్యలపై కాదన్నారు. అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు.లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్నాటకలోని చిక్కబల్లాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని

మిగతా..2లో

### తెలంగాణలో కొనసాగుతున్న

# నామినేషన్ల పర్వం..

- దాఖలుకు సిద్ధమైన కీలక నేతలు

హైదరాబాద్,ఏప్రిల్20వెలుతురు:
తెలంగాణలో మూడో రోజు నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. ఈ రోజు మరికొంతమంది కీలక నేతలు నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. అయితే రెండోరోజు నామినేషన్లు పోటెత్తాయి. పార్టీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం భారీగా నామినేషన్లు వేశారు. ఇప్పటికే తెలంగాణలో నామినేషన్లు సంఖ్య సెంచరీ దాటింది. చాలా మంది ప్రముఖ నేతల నామినేషన్లు వేశారు. తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాలకు రెండో రోజు పెద్ద ఎత్తున నామినేషన్లు వేశారు. నిన్న ఒక్క రోజే 57 మంది అభ్యర్థులు 69 నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తంగా రెండు రోజుల్లో 117 నామినేషన్లు దాఖలు కాగా, 98 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు.

మిగతా..2లో

## గుజరాతోళ్లే గొప్పోళ్లా?

**మొదటిపేజీ తరువాయి..**

మనం రాజ్యాలు ఏలలేమా? ప్రభుత్వాలను నడపలేమా?' అంటూ బెంగళూరులోని కన్నడ, తెలుగు ప్రజలను రేవంత్ ప్రశ్నించారు. బెంగళూరు సెంట్రల్ అభ్యర్థి మన్సూర్‌ఖాన్ తరఫున మహదేవపురలో శనివారం రాత్రి బహిరంగ సభలో రేవంత్ ప్రసంగించారు. కొద్దిసేపు కన్నడలో మాట్లాడి ఆకట్టుకున్నారు. మహదేవపురతో పాటు పలు ప్రాంతాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. కర్ణాటక నుంచి 20 మంది కాంగ్రెస్ ఎంపీలను గెలిపించాలని, తెలంగాణ నుంచి 14 మందిని గెలిపిస్తామన్నారు. తద్వారా కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఎలా ఏర్పాటు కాదో చూద్దామన్నారు. బెంగళూరు ఐటీ రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలు అభివృద్ధి చేయడంతో లక్షలమంది తెలుగు వాళ్లు వచ్చి స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు.

### బీజేపీకి ఎందుకు ఓటేయాలి?

ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలని చెప్పి పదేళ్లలో 7.21 లక్షల ఉద్యోగులు ఇచ్చినందుకు, నిరుద్యోగం 62 శాతానికి చేరినందుకు, రైతులపై కాల్పులు జరిపినందుకు మోదీ నేతృత్వంలోని బీజేపీకి ఓటేయాలా అని రేవంత్ ప్రశ్నించారు. యెడియూరప్ప బీజేపీ ఎలక్షన్ కమిషన్ సభ్యుడైతే, ఆయన కుమారుడు విజయేంద్ర బీజేపీ కర్ణాటక శాఖ అధ్యక్షుడని, మరో కుమారుడు రాఘవేంద్ర ఇప్పుడు ఎంపీగా పోటీ చేస్తున్నారని గుర్తు చేశారు. అలాంటి బీజేపీ వాళ్లా కుటుంబ రాజకీయాల గురించి మాట్లాడేది అని ప్రశ్నించారు. రాజీవ్‌గాంధీ అనంతర కాలంలో ప్రధాని పదవి అవకాశం వచ్చినా కూడా సోనియా, రాహుల్ తీసుకోలేదని గుర్తు చేశారు.

రానున్న ఎన్నికలు రెండు పరివార్‌ల మధ్య జరుగుతున్నాయని.. ఈవీఎం, ఈడీ, ఐటీ, సీబీఐ, అదానీ, అంబానీలు మోదీ పరివార్ అయితే.. సోనియా, రాహుల్, ఖర్గే, సిద్దరామయ్య, శివకుమార్ తదితరులు తమ పరివారమన్నారు.

అవినీతి గురించి బీజేపీ నేతలు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. 'దేవెగౌడ, కుమారస్వామి దేశంలోనే అత్యంత అవినీతిపరులంటూ ఏడాది కిందట మాట్లాడిన మోదీ వారితో పొత్తు ఎట్లా పెట్టుకున్నడు?' అంటూ ప్రశ్నించారు.

# కేడీని దించేశాం.. ఇక మోదీనే!

అంటున్నడు.. నువ్వు ఖాళీ చేయడానికి అదేమైన రెండు లీటర్ల ఫుల్‌బాటిల్ అనుకుంటున్నవ.. 20 పెగ్గులేస్తే ఖాళీ అవడానికి అది ఫుల్‌బాటిల్ కాదు. ఇక్కడ కాపలా ఉన్నదెవడు? బిడ్డా.. టచ్‌చేసి చూడు. మాడి మసైపోతావు. మర్యాదగా ఉండడానికి నేనేమైనా జైపాల్‌రెడ్డి, జానారెడ్డి అనుకున్నవా? మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో బట్టలూడదీసి రోడ్లమీద ఉరికిచ్చి కొట్టిస్తా. ప్రజలెన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొడతావా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబరులో కేడీని గద్దె దించామని ఇప్పుడు మోదీని బొందపెడతామని చెప్పారు.

### పేదలు, మహిళలు ఆనందంగా ఉండొద్దా..

125 రోజుల్లో 35 కోట్ల మంది ఆడబిడ్డలు ఉచితంగా బస్సు ప్రయాణం చేశారని, తమ అమ్మగారింటికి, అత్తగారింటికి, జాతర్లకు తృప్తిగా పోయివస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మహిళల ఆనందాన్ని చూడలేక వాళ్ల కళ్లల్లో జీడి పోసుకుంటున్నారని మండిపడ్డారు. పేదలకు వైద్యం అందించకుండా అడ్డుపడటానికి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్‌ను మోదీ, కేసీఆర్‌లు రూ.1200 చేశారని చెప్పారు. తాము ఆడబిడ్డలను ఆదుకునేందుకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. పేదవాళ్లకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు ఇవ్వడాన్ని కూడా ఓర్చుకుంటలేరని.. మోదీ, కేసీఆర్ కడుపులు మండు తున్నాయని దుయ్యబట్టారు. గతంలో వైఎస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లను డబ్బా ఇళ్లని విమర్శించిన కేసీఆర్ అనే దద్దమ్మ, సన్నాసి మెదక్ జిల్లాలో ఎన్ని ఇళ్లు ఇచ్చాడో చెప్పాలని ప్రశ్నించారు. కమీషన్లు ఇచ్చిన వాళ్లకే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ద్వారా రూ.22,500 కోట్లతో 4 లక్షల ఇళ్లను అందజేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

### మెదక్ చర్చి, ఏడుపాయల దుర్గమ్మ సాక్షిగా..

మెదక్ చర్చి, ఏడుపాయల వనదుర్గమ్మ సాక్షిగా వచ్చే పంద్రాగస్టు లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేసే బాధ్యత తానే తీసుకుంటానని రైతులకు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. వచ్చే వానాకాలంలో పండించే వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి, కొనుగోలు చేస్తామని చెప్పారు. మామ, అల్లుళ్లు కలిసి మెదక్‌లో ఏం చేశారని ప్రశ్నించారు. అయ్య పేరు, మామ పేరు చెప్పి అధికారంలోకి రాలేదని, నీలాంటి వాళ్లను తొక్కుకుంటూ వచ్చామని రేవంత్ అన్నారు. మోదీ ప్రభుత్వాన్ని బండ కేసి కొట్టాలని, రైతులను చంపిన బీజేపీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ మెదక్ ప్రాంతానికి చేసిందేమీ లేదని రేవంత్ అన్నారు. ఆయన పనైపోయిందని, లేవలేకుంటా పడ్డారని దుయ్యబట్టారు. కారేమో కారా?నాకు పోయిందని, తుక్కు కింద తూకం పెట్టి అమ్మాల్సిందేనని ఎద్దేవా చేశారు.

### వాళ్లిద్దరికీ ఓటేస్తే మురిగిపోయినట్లే..

మెదక్ లోకసభ స్థానం నుంచి ముదిరాజ్ బిడ్డ నీలం మధుకు టికెట్ ఇచ్చామని, గెలిపించాలని రేవంత్ కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి ఒక ఖాసీం రజ్వీ అని, మల్లన్నసాగర్‌లో 14 గ్రామాలను ముంచిన దుర్మార్గుడని ఆరోపించారు. కలెక్టర్‌గా ఉండి 50 వేల ఎకరాలు గుంజుకొని వందలాది మంది రైతుల కుటుంబాల మీద కేసులు పెట్టించాడన్నారు. నిజాం రాజుకు ఖాసీం రజ్వీ ఎలాగో.. కేసీఆర్‌కు వెంకట్రా

మారెడ్డి అలాగే గులాంగిరి చేసి ప్రజలను ఇబ్బంది పెట్టాడని గుర్తుచేశారు. కేసీఆర్‌కు బువ్వ లేనప్పుడు బుక్కెడు బువ్వ పెట్టిన మదన్‌రెడ్డిని కాదని కోట్లు కొల్లగొట్టిన వ్యక్తికి టికెట్ ఇచ్చారని ఆరోపించారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు దుబ్బాక ఉప ఎన్నికలో ఎన్నో హామీలు ఇచ్చి ఎగ్గొట్టినందుకు ఓడగొట్టారని వివరించారు. తనను గెలిపిస్తే కేంద్రం నుంచి వేల కోట్లు తెస్తానని చెప్పిన రఘునందన్ ఎన్ని వేల కోట్లు తెచ్చాడో చెప్పాలని సవాల్ విసిరారు.

వీరిద్దరికీ ఓట్లేస్తే మురిగిపోయిన ట్లేనన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని కోరారు. 1980లో మెదక్ ఎంపీగా గెలిచిన ఇందిరాగాంధీ.. ప్రధానమంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇక్కడ అనేక పరిశ్రమలు ఏర్పాటు చేసి, లక్షలాది మందికి ఉపాధి కల్పించారని తెలిపారు. ఆమె మెదక్ ఎంపీగా ఉన్నప్పుడే తుదిశ్వాస విడిచారని విచారం వ్యక్తం చేశారు. మెదక్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన ఇందిరమ్మ రుణం తీర్చుకోవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. గత 25 ఏళ్లుగా బీజేపీ, బీఆర్ఎసలను ఇక్కడ గెలిపిస్తే ఒక్క పరిశ్రమను కూడా తేలేదని ఆరోపించారు.

కాగా, ప్రచారంలో భాగంగా భువనగిరిలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం పర్యటించనున్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

### అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి

### నామినేషన్ దాఖలు చేయని నీలం మధు

మెదక్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు శనివారం తన నామినేషన్ సమర్పించడానికి అట్టహాసంగా ఏర్పాట్లు చేసుకు న్నారు. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు సైతం హాజర య్యారు. అయితే ప్రణాళికాలోపం కారణంగా మధు నామినేషన్ దాఖలు చేయలేకపోయారు. ఉదయం 11 నుంచి 3 గంటల వరకు నామినేషన్ పత్రాలను స్వీకరిస్తారు. సీఎం రోడ్ షో తర్వాత నామినేషన్ దాఖలు చేయాలని భావించారు. కానీ, ఆయన ఆలస్యంగా రావడంతో రోడ్‌షో పూర్తయ్యేసరికి సమయం మించిపోయింది. ఇప్పటికే ఈ నెల 18న నీలం మధు తరఫున మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ నామినేషన్ దాఖలు చేశారు.

# తెలంగాణలో కొనసాగుతున్న నామినేషన్ల పర్వం..

మొదటిపేజీ తరువాయి..

నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక పసుపు రైతులతో కలిసివచ్చి ఆయన నామినేషన్ వేశారు. అర్వింద్ నామినేషన్ డిపాజిట్ డబ్బులు సైతం పసుపు రైతులే అందించారు. ఇక కరీంనగర్ పార్లమెంటు స్థానానికి బండిసంజయ్ తరపున కుటుంబ సభ్యులు నామినేషన్ వేశారు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. మక్కా మసీదులో ప్రత్యేక ప్రార్ధనల తర్వాత, హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా అసదుద్దీన్ ఒవైసీ నామినేషన్ వేశారు. నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. సికింద్రాబాద్ ఎంపీ సీటు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పద్మారావు గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. పద్మారావు వెంట ఎమ్మెల్యే తలసాని, మాగంటి గోపీనాథ్ వెళ్లారు. ఇక మహబూబాబాద్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బలరాం నాయక్ నామినేషన్ వేశారు. ఇప్పటివరకూ అత్యధికంగా సికింద్రాబాద్ పరిధిలో 10 నామినేషన్లు దాఖలు కాగా.. ఆ తర్వాత నిజామాబాద్‌లో 7, మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్‌లో 6, పెద్దపల్లి, భువనగిరి, మహబూబాబాద్‌లో 5 చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 25 వరకు గడువు ఉండటంతో 17 సెగ్మెంట్లలో ఇంకా పెద్ద మొత్తంలో నామినేషన్లు వేసే అవకాశం ఉందని ఈసీ అంచనా వేస్తోంది.

# ప్రలోభాలకు లొంగకుండా ఓటేయండి...

**మొదటిపేజీ తరువాయి..**

ఫొటో ఎగ్జిబిషన్‌ను తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ శనివారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు. మూడు రోజుల పాటు ఈ ఫొటో ఎగ్జిబిషన్ కొనసాగనున్నది. ఈ సందర్భంగా సీఈఓ వికాస్ రాజ్ మాట్లాడుతూ... ఓటర్లు ఆన్‌లైన్ మాధ్యమాల ద్వారా తమ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోవాలని చెప్పారు. పోలింగ్ సెంటర్ చెక్ చేసుకున్న తర్వాత ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల ద్వారా ఏదో ఒకటి ఎన్నికల నిర్వాహకులకు చూయించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని సూచించారు. ఓటు హక్కు మన బాధ్యత అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మనల్ని ఎవరు పాలించాలో మనమే ఎన్నుకోవా లని అన్నారు. మీ ప్రాంతాన్ని ఎవరు అద్భుతంగా అభివృద్ధి చేస్తారో వారికి ఓటు వేయాలని.. తప్పకుండా ఓటు మాత్రం వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు రద్దీ ఉన్న ప్రదేశాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని సీఈఓ వికాస్‌రాజ్ తెలిపారు. ప్రజలకు ఓటర్ అవగాహన పెంచేందుకు సీఈఓ వికాస్‌రాజ్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఎంజీబీఎస్‌లో ఈ ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రోజు ఎంజీబీఎస్ బస్టాండ్ నుంచి లక్ష మంది ప్రయాణికులు ప్రయాణిస్తారని వివరించారు. ఓటింగ్ శాతం పెరిగేలా అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. యువత ముందుకు రావాలి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎండీ సజ్జనార్ పిలుపునిచ్చారు.

# జోరువానతో చల్లబడిన నగరం

### ఉరుములు, మెరుపులతో వర్షం

**హైదరాబాద్,ఏప్రిల్20వెలుతురు:**

కొన్ని రోజులుగా ఉక్కపోతతో అల్లాడిపోతున్న తెలంగాణ చల్లబడింది. శుక్రవారం సాయంత్రం నుంచి హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. శనివారం ఉదయం హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఓ మోసతరు వర్షం కురిసింది. దాదాపు అరగంటపాటు అక్కడక్కడా పెద్ద జల్లులు పడ్డాయి. వారం రోజుల నుంచి చెబుతున్నట్టుగానే తెలంగాణలో ఉరుమురు మెరుపులతో కూడిన వర్షం కురుస్తూనే ఉంది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని చోట్ల వడగళ్ల వాన కూడా పడుతోంది. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న హైదరాబాద్ నగర వాసులకు కాస్త ఊరట లభించించింది. నగరంలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్నది. రాజేంద్రనగర్, తుర్కయంజాల్, కొత్తపేట, సరూర్‌నగర్, నాగోల్, చైతన్యపురి, చంపాపేట, సైదాబాద్, శంషాబాద్, ఆదిబట్ల, చార్మినార్, నాంపల్లి, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, కాచిగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్‌నగర్, బాగ్లింగంపల్లి, రాంనగర్, అడిక్‌మెట్, ఖైరతాబాద్, లక్టీకపూల్, తార్నాక, ఓయూ క్యాంపస్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, ఉప్పల్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, లిబర్టీ, బషీర్‌బాగ్, లంగర్‌హౌస్, కార్వాన్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, మాదాపూర్, బడంగ్‌పేట, జల్‌పల్లిలో వర్షం కురుస్తున్నది. దీంతో నగరమంతా ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఆకాశం మేఘావృతమై ఉన్నది. శనివారం ఉదయం నుంచి చల్లని గాలులు వీస్తుండటంతో పొద్దున 7 గంటల నుంచే సూర్యుని సెగలతోపాటు వడగాల్పులతో సతమతమవుతున్న నగర ప్రజలు ఊపిరిపీల్చుకుంటున్నారు. కాగా, భానుడి భగభగలతో రాష్ట్రమంతా నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగాయి. వడగాలులు, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. శుక్రవారం రాష్ట్రంలోనే అత్యధికంగా మంచిర్యాలలో 45.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో మధ్యాహ్నం వేళ రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూ వాతావరణం కనిపించింది. రాష్ట్రంలో శు



క్రవారం ఒక్కరోజే వడదెబ్బ సోకి ఐదుగురు వ్యక్తులు మృత్యువాత పడ్డారు. రాబోయే రోజుల్లో గరిష్ఠంగా 2 నుంచి 3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 22, 23 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అకడకడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. ఎండల నేపథ్యంలో మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయటకు వెళ్లొద్దని వైద్య, ఆరోగ్య శాఖ సూచించింది. తప్పక వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, గర్భిణులు చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

## ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటువేసే అవకాశం కోల్పోవద్దు..

**మొదటిపేజీ తరువాయి..**

ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కమిషన్ 'మై ఓట్ మై వాయిస్' విషన్ కు ఆయన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం మన దేశం అని.. మన రాజ్యాంగం దేశంలోని పౌరలందరికీ అనేక హక్కులను కల్పించిందన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ తనకు అప్పగించిన ఓటు అనే కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు. దేశ పౌరలకు రాజ్యాంగం కల్పించిన విధుల్లో ముఖ్యమైనది ఓటు వేయడమని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. దేశ పౌరులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఓటు వేసే అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులకోవద్దని అభ్యర్థించారు. ప్రతి ఒక్కరు ప్రతి ఐదు సంవత్సరాలకు ఐదు నిమిషాలు కేటాయించి.. గర్వంగా ఓటు వేయాలని సీజేఐ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఐదు నిమిషాలు లైన్ లో నిల్చుని ఓటు వేయాలని కోరారు. ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో పౌరులదే అతి పెద్ద పాత్ర అని.. అందుకే మన రాజ్యాంగంలో భారత ప్రభుత్వం ప్రజలచే.. ప్రజల కొరకు అని రాసి ఉందన్నారు. ఈ తరుణంలో తాను సారిగా ఓటు వేసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. పోలింగ్ బూత్ వద్ద క్యూలో నిలబడి ఉన్నప్పుడు ఎంతో ఉత్సాహంగా అనిపించిందని వెల్లడించారు. న్యాయవాదిగా విధులు నిర్వర్తిస్తున్నా సరే.. ఓటు వేసే కర్తవ్యాన్ని ఎప్పుడూ మరిచిపోలేదన్నారు.

### 7 వాగ్ధానాలతో కూటమి

## మేనిఫెస్టో త్వరలోనే విడుదల!

**మొదటిపేజీ తరువాయి..**

అవి.. దేశంలోని పేద కుటుంబాలకు ఏడాదికి ఆరు ఉచిత సిలిండర్లు, ఇంటి వద్దకే రేషన్ బియ్యం సరఫరా, అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఉన్నత విద్య కోసం బాలికలకు రూ. 50 వేలు వంటి హామీలు చేర్చినట్లు సమాచారం. అదేవిధంగా రాష్ట్రాల వారీగా ఓపీఎస్ పథకం అమలు, 30 లక్షల పోస్టుల భర్తీ, ఎంఎస్పీ హామీ, విద్యార్థుల రుణమాఫీ, కుల గణన, రిజర్వేషన్ పెంపు.. ఇలా పలు కీలక హామీలు కూడా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ ఉమ్మడి మేనిఫెస్టోను త్వరలో భారత కూటమి విడుదల చేయనున్నట్లు సమాచారం. అయితే, ఈ హామీలను కూటమిలోని అన్ని పార్టీలు అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే, టీఎంసీ మాత్రం కొన్ని హామీల విషయంలో నిరాకరిస్తున్నదని, ఈ క్రమంలోనే ఆ మేనిఫెస్టో విడుదలకు ఆలస్యం అవుతుందని సమాచారం. కూటమిలోని హామీలు చాలావరకు పేదల అభివృద్ధికి తోడ్పాటునిచ్చేవిలా ఉంటాయని నేతలు చర్చిస్తున్నారు.మరోవైపు కాంగ్రెస్, సమాజ్ వాదీ, ఆర్జేడీ పార్టీలు కూడా ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈసారి కాంగ్రెస్ పార్టీ ఓటర్ల పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరిచింది. రైతు న్యాయం, యువత న్యాయం, మహిళా న్యాయం, కార్మిక న్యాయం వంటి హామీలు ఉన్నాయి. అదేవిధంగా పలు హామీలు సమాజ్ వాదీ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలోని పలు అంశాలను పోలి ఉన్నాయి. ఇటు ఆర్జేడీ కూడా పరివర్తన్ పాత్ర పేరుతో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇందులో పలు కీలకమైన వాగ్ధానాలు చేసిన విషయం తెలిసిందే.

## బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతా..!

**మొదటిపేజీ తరువాయి..**

నిన్న సాయంత్రం, ఈరోజు ఉదయం తన కేడర్ తో సమావేశమయ్యారు ప్రకాష్ గౌడ్.. అయితే, ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ కు సూచించారు పలువురు నేతలు.. దీంతో, తాత్కాలికంగా కాంగ్రెస్ పార్టీలో చేరే విషయాన్ని విరమించుకొని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెనుకడుగు వేశారు.. కార్యకర్తల సూచన మేరకు బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు.. అయితే, శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.. నియోజకవర్గానికి సంబంధించి పలు సమస్యల గురించి చర్చించినట్లు తెలిపారు.. తనను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించినట్టు వెల్లడించారు.. నియోజకవర్గ ప్రజలను, కార్యకర్తలను, నాయకులతో సమావేశమై వారు సూచన మేరకు నిర్ణయం తీసుకుంటానని చెప్పారట.. అయితే శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ముఖ్య బీఆర్ఎస్ నాయకులతో సమావేశం చర్చలు జరిపారు.. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లోకి వెళ్తే అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని.. ఉద్యమం నుండి పార్టీలో పనిచేసిన తమకు చెడ్డ పేరు వస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం కేడర్ ఆయన చెప్పారట.. దీంతో, ప్రస్తుతం పార్టీని వీడడం తన కేడర్‌కు ఇష్టం లేదని.. వారికి ఇష్టంలేని పని తాను ఎప్పటికీ చేయనని.. అందుకే బీఆర్ఎస్ పార్టీని వీడేది లేదని.. పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు.. బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేస్తానని.. పార్టీ మారే ఉద్దేశం తనకు లేదని తేల్చేశారు.. నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందవద్దని మీ వెంట నేనున్నానని.. ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలని అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా ప్రకటించారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. అయితే, ప్రకాష్ గౌడ్ యూ టర్న్ తీసుకుని బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేయడంతో.. కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలినట్టు అయ్యింది.

### బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే..

## పార్టీ మారరని చెప్పగలరా?

**మొదటిపేజీ తరువాయి..**

రాంనగర్, విద్యానగర్, ఆజామాబాద్, బాగ్ లింగంపల్లి, అంబర్‌పేట్‌లో పర్యటించారు. బర్కత్‌పుర లోని బీజేపీ నగర కార్యాలయంలో బీసీ కుల సంఘాలతో సమావేశమయ్యారు.

### రేవంత్‌కు ఆగస్టు సంక్షోభం: ఏలేటి

సీఎం రేవంత్ రెడ్డికి ఆగస్టు సంక్షోభం ఉందని.. జూన్‌లో ఓటుకు నోటు కేసు విచారణ జరుగుతుందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గతంలో టీడీపీకి ఆగస్టు సంక్షోభం ఉండేదని.. రేవంత్ కూడా ఎల్లో కాలేజీకి చెందిన వ్యక్తే అని పేర్కొన్నారు. రేవంత్ కరెంటు తీగ కాదని.. తమను ముట్టుకుంటే తాము ఏ వైర్లమో తెలుస్తుందన్నారు. రాష్ట్రంలో ఆగస్టులో రాజకీయ సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ అన్నారు. ఎన్నికల తర్వాత రాజకీయ సమీకరణాలు మారబోతున్నాయని చెప్పారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం స్వీయ విధ్వంసం దిశగా పయనిస్తోందని తెలిపారు.

### రేవంత్ భాష సీఎం హోదాకు తగదు: డీకే అరుణ

తనను ఎన్నికల్లో ఎలాగైనా ఓడించాలని సీఎం రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్ నేతలంతా ముప్పేట దాడి చేస్తున్నారని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. మహిళ అన్న ఇంగిత జ్ఞానం లేకుండా నోటికొచ్చినట్లు మాట్లాడుతూ, తనను అవమానానికి గురిచేసేలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. శనివారం మహబూబ్‌నగర్‌లోని తన నివాసంలో డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. పాలమూరులో ఓడిపోతామన్న భయంతో సీఎం ఇప్పటికే ఐదుసార్లు జిల్లాలో బహిరంగ సభలు నిర్వహించారని, అభ్యర్థి నామినేషన్‌కు కూడా హాజరయ్యారని పేర్కొన్నారు. వచ్చిన ప్రతీసారి తనను తిట్టిపోస్తున్నారని, అనరాని మాటలంటున్నారని తెలిపారు. సీఎం వాడే భాష ఇదేనా..? ఆయన ఇంట్లో ఆడవాళ్లు లేరా..? అని ప్రశ్నించారు.

## ట్యాక్స్ సిటీని ట్యాంకర్ సిటీగా మార్చిన కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి..**

నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, భారత్ కూటమి పాలనలో కర్ణాటకలో బాంబులు పేలుతున్నాయన్నారు. భజన, కీర్తనలు చేస్తున్న వారిపై దాడులు జరుగుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్న ప్రధాని.. మోదీ లక్ష్యం దేశాభివృద్ధే అన్ని స్పష్టం చేశారు. కాంగ్రెస్ దాడులు చేస్తున్నారు, అభివృద్ధి పనుల్లో బీజేపీ బిజీగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థ అధ్వాన్నంగా ఉందని, భారతీయ బ్యాంకులు సంక్షోభంలో ఉన్నాయని, మోసాలు విదేశీ పెట్టుబడిదారులను ఇబ్బందులకు గురిచేశాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. కానీ నేటి



పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు భారత్‌తో అనుసంధానం కావాలని, భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరుకుంటున్నాయన్నారు. భారతదేశం రికార్డు స్థాయిలో ఎగుమతులు చేస్తోంది. గతంలో భారతదేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేది, కానీ ఇప్పుడు భారతదేశం మొదటి ఐదు ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉందన్నారు. 2014కు ముందు చాలా పరోక్ష పన్నులు ఉండేవని ప్రధాని మోదీ అన్నారు. అయితే జీఎస్టీ అమల్లోకి వచ్చాక పరోక్ష పన్నులు తగ్గాయి. ఇది వేల రూపాయలు ఆదా చేయడంలో సహాయపడింది. గతంలో దాదాపు రూ.400 ఉండే ఎల్ఈడీ బల్బు ఇప్పుడు రూ.40 మాత్రమే పలుకుతుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు శరవేగంగా సాగుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. 2014లో మెట్రో నెట్‌వర్క్ 17 కిలోమీటర్లు మాత్రమే ఉండగా ఇప్పుడు అది 70 కిలోమీటర్లకు పైగా పెరిగింది. 2014, 2019లో రికార్డు ఓట్లతో విజయం సాధించామని, దాని ఫలితమే బలమైన ప్రభుత్వమని అన్నారు. ఇప్పుడు 2024లో బలమైన ప్రభుత్వం ఏర్పడితే దేశ ప్రగతికి కీలక నిర్ణయాలు తీసుకోవచ్చని మోదీ అన్నారు.

## మోత్కుపల్లిని పరామర్శించిన ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 20:**

దళితుల ఆత్మగౌరవనికి ప్రతీక మోత్కుపల్లి నర్సింహులు గారు కాంగ్రెస్ పార్టీ మాదిగలకు స్థానం లేకపోవడం, బీసీ లకు లేకపోవడం చాలా భాధాకరం మోత్కుపల్లి గారు త్వరగా కోలుకోవాలి అని పార్థిస్తున్న.. మోత్కుపల్లి నర్సింహులను పరామర్శించిన వారిలో ఆలిండియా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ బోర సుభాష్ ,హైకోర్టు అడ్వకేట్ ప్రసాద్ సగరపు ,ముకుంద రెడ్డి, కేవీఎల్ రావు, సుధాకర్ రెడ్డి, రామిల్ల రాధిక తదితరులు పాల్గొన్నారు

## మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్‌కు భారీ ర్యాలీగా కదిలిన 'కాట శ్రీనన్న' దండు..

### జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

**గుమ్మడిదల వెలుతురు ఏప్రిల్ 20:**

శనివారం రోజున మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు గారు నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా గుమ్మడిదల టోల్ గేట్ వద్ద పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ లో కాట శ్రీనన్నతో కలిసి వేలాది కాంగ్రెస్ పార్టీ సైనికులు, కె ఎస్ జీ యువసేన సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ & అటవీ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ గారు పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. పటాన్ చెరు అసెంబ్లీ కోఆర్డినేటర్ శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కె ఎస్ జీ యువసేన సభ్యులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా మిర్యాల రవి

**చౌటుప్పల్ వెలుతురు ఏప్రిల్ 20:**

యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షులు పాశం భాస్కర్ గారు చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన మిర్యాల రవి గారిని జిల్లా కార్యవర్గ సభ్యులు గా నియమించి నియామక పత్రం అందచేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్

గౌడ్ గారు.జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్.. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలే చంద్రశేఖర్ గారు.చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు చినుకని మల్లేష్ గారు. రత్న పురం బలరాం.పంతంగి ఎంపీటీసీ బోయ ఇందిర సంజీవ గారు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ ఎంపీ స్థానానికి మూడవ రోజూ

# 5 నామినేషన్లు దాఖలు

### ఇప్పటి వరకు దాఖలైన నామినేషన్లు 9

**జహీరాబాద్, 20 ఏప్రిల్, వెలుతురు :**

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా జహీరాబాద్ లోక్ సభ నియోజకవర్గానికి సంబంధించి మూడవ రోజైన శనివారం అయిదు (5 ) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.

బి ఆర్ ఎస్ అభ్యర్థిగా గాలి అనిల్ కుమార్ (1) సెట్ ఆయన తరపున జహీరాబాద్ శాసనసభ్యులు కొనేంటి మాణిక్ రావు (1), స్వతంత్ర అభ్యర్థిగా ప్రవీణ్ టీ పి ఎస్ పార్టీ

అభ్యర్థి తరపున కొత్త బలిజ బస్వారాజ్, స్వతంత్ర అభ్యర్థిగా రామారావు పాటిల్ లు ఒక్కొక్క సెట్ చొప్పున, స్వతంత్ర అభ్యర్థిగా బి. మారుతీ రావు రెండు సెట్లచొప్పున నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరుకు అందజేశారు.

మొదటి, రెండు, మూడవరోజు కలుపుకొని ఇప్పటి వరకు 9 మంది నామినేషన్లు దాఖలుచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# దేశాన్ని రక్షించేటోడు మోడీ
# పిలిస్తే పలికే పోరాట వీరుడు.. బండి

### బీజేపీకి ఓటేద్దాం భవిష్యత్తుకు బాటలేద్దాం..
### బండి సంజయ్ ను గెలుపు కోసం రిటైర్డ్ ఉద్యోగుల ప్రచారం
### రిటైర్డ్ ఉద్యోగులు రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన బండి
### రిటైర్డ్ ఉద్యోగులకు బిజెపి అండగా ఉంటుంది..
### సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా...
### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్...

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 20:**

"దేశాన్ని రక్షించేటోడు మోడీ. పిలిస్తే పలికేటోడు బండి బీజేపీని గెలిపిద్దాం భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం" అంటూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రిటైర్డ్ ఉద్యోగులు వినూత్న రీతిలో ప్రచారం ప్రారంభించారు. దేశానికి నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి, దేశ ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బండి సంజయ్ చేసిన అభివృద్ధితోపాటు ప్రజల పక్షాన చేసిన పోరాటాలతో రిటైర్డు ఉద్యోగులు కరపత్రం రూపొందించారు. ఈరోజు ఉదయం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరింపజేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు బిజెపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సమస్యలు, డిమాండ్ల పరిష్కారం కోసం తగిన కృషి చేస్తానని బండి సంజయ్ అన్నారు .ఈ కార్యక్రమంలో రిటైర్డు ఉద్యోగులు ఎడమ సత్యనారాయణ రెడ్డి, రాగి సత్యనారాయణ రిటైర్డ్ ఎస్ఐ లాల మురళి తదితరులు పాల్గొన్నారు..

"వచ్చేనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మీరు ఇవ్వబోయే తీర్పుపైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉంది. ఎందుకంటే.. భారతదేశాన్ని ప్రపంచంలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు క్రుషి చేస్తున్న నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ఒకవైపు కుటుంబ పాలన, అవినీతి, వారసత్వ రాజకీయాలతో దేశాన్ని తిరోగమనంవైపు నడిపించే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ కూటమి ఒకవైపు నిలబడ్డాయి దేశ రక్షణ, ధర్మరక్షణ, అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోరుకునే కరీంనగర్ ప్రజలు ఎటువైపు నిలబడాలో నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చింది.

2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన మరుక్షణమే పేదలకు అంకితం కావాలని సంకల్పం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీగారు "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్" స్ఫూర్తితో ప్రజల జీవితాల్లో మార్పు కోసం నిరంతరం కష్టపడుతున్నారు. మోదీగారి పాలనలో 25 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారు. దశాబ్దాల ప్రమేయం లేకుండా దాదాపు 30 లక్షల కోట్ల రూపాయలను నేరుగా పేదలు, రైతులు, మహిళలు, యువ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు. ప్రతి గ్రామానికి కరెంటు, ఇంటింటికీ నల్లా నీరు చేరుతోంది. ఆయుష్మాన్ యోజన, జన్ ఔషధి కేంద్రం కోట్లాది మందికి వరంలా మారాయి. 4 కోట్ల మంది పేదలకు ఇండ్లు కట్టించారు. 30 లక్షలకుపైగా మరుగుదొడ్లు నిర్మించారు.

అట్లాగే 100 శాతం పల్లెలకు రోడ్లు, బ్యాంకు అకౌంట్లు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందించాలనే సంకల్పం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రతో పరిపూర్ణమైంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలతో పాటు మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ పేమెంట్స్, ఆత్మనిర్భర్ భారత్ వంటి అభివృద్ధి పథకాలు 140 కోట్ల మంది ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకొచ్చింది. కాంగ్రెస్ కుటుంబ పాలనలో దేశం కుంభకోణాల్లో ఇరుక్కుని, ఆర్థికంగా చితికిపోయిన దశలో మోదీ గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక విప్లవాత్మక నిర్ణయాలతో మోదీ ప్రభుత్వానికి విశ్వసనీయత పెరిగింది.

అయోధ్యలో రామ మందిర నిర్మాణం 5 వందల ఏళ్ల హిందువుల చిరకాల వాంఛను నెరవేర్చిన మహానుభావుడు నరేంద్రమోదీ గారు. 370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్ ప్రజలకు స్వాతంత్ర్యం అందించిన నాయకుడు. ట్రిపుల్ తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళల సంకెళ్లను తెంచి స్వేచ్ఛను అందించిన నేత. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లను కల్పించే దిశగా బిల్లును ఆమోదించిన మహనీయుడు. చంద్రయాన్-3 ద్వారా చందమామపై భారత త్రివర్ణ పతాకాన్ని గగన వీధుల్లో ఎగురవేసిన యోధుడు, G-20 సమావేశాలకు అధ్యక్షత వహించి విజయవంతంగా ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిన లీడర్.

ఇక కరీంనగర్ పార్లమెంట్ విషయానికొస్తే బండి సంజయ్ కుమార్ ను ఎంపీగా ఎన్నుకున్న నాటి నుంచి నేటి వరకు కేంద్ర ప్రభుత్వం నుండి 12 వేల కోట్ల రూపాయలకుపైగా నిధులు తీసుకొచ్చారు. శాతవాహన యూనివర్శిటీకి 12 బి, ఎస్సారార్ కళాశాలకు అటానమస్ హోదా తీసుకొచ్చిన ఘనత కూడా బండి సంజయ్ దే.. కోవిడ్ మహమ్మారి సమయంలో బయటకు అడుగు పెట్టడానికి కూడా లీడర్లు భయపడితే ఆసుపత్రులకు వెళ్లి కరోనా రోగులను పరామర్శించి వైద్యులకు, సిబ్బందికి భరోసా ఇచ్చిన ధైర్యవంతుడు బండి సంజయ్. మన ఓటుతో ఎంపీగా ఎన్నుకుంటే ఆ ఓటుకే విలువ తెచ్చిన నాయకుడు బండి సంజయ్. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రాష్ట్రమంతా తిరిగి ప్రజల పక్షాన అలుపెరగని పోరాటం చేసిన ధీరుడు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో ఎండనక, వాననక, చలి అనక రాష్ట్రమంతా 150 రోజులపాటు 16 వందల కిలోమీటర్లకుపైగా పాదయాత్ర చేసి ప్రజల కష్టాల్లో పాలు పంచుకుని అండగా నిలిచిన నాయకుడు బండి సంజయ్ గారు రైతుల కోసం రాళ్ల దెబ్బలు తిన్నారు.. విద్యార్థుల కోసం లాఠీ దెబ్బలు తిన్నారు.. మహిళా సమస్యలపై తిరుగుబావుటా ఎగరేశారు.. నిరుద్యోగులు, ఉద్యోగుల పక్షాన జైలుకు వెళ్లిన నాయకుడు.. ఒకటి కాదు, రెండు కాదు ప్రజల పక్షాన పోరాడుతున్నందుకు ఏకంగా 100కుపైగా కేసులు పెట్టినా, దాడులు చేసినా భయపడకుండా కేసీఆర్ గడీల పాలనపై గళమెత్తిన ధీరుడు బండి సంజయ్ గారు మన కరీంనగర్ గడ్డపై పుట్టిన బిడ్డ కావడం మనందరికీ గర్వ కారణం.

అంతేగాకుండా దేశం కోసం, ధర్మం కోసం కుటుంబానికి దూరమై రాత్రింబవళ్లు కష్టపడుతున్న బండి సంజయ్ గారిపై కొందరు కావాలనే కరీంనగర్ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులేమీ తేలేదని పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారు. అబద్ధాలతో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు.

దేశంలో మోదీ గారిపైన, కరీంనగర్ లో బండి సంజయ్ గారిపై జరుగుతున్న అబద్ధాల ప్రచారాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. దేశ హితం కోసం, కరీంనగర్ ప్రజలకోసం కేంద్రంలో మూడవసారి మోదీ ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా, మోదీ సైనికుడుగా రాబోయే పార్లమెంటు ఎన్నికలలో శ్రీ బండి సంజయ్ కుమార్ గారిని ఎంపీగా బంపర్ మెజారిటీతో గెలిపించుకుందాం.

పిలిస్తే పలికేటోడు ఆపదొస్తే ఆదుకునేటోడు.. కష్ట మొస్తే అండగా ఉండేటోడుపోరాటమే ఊపిరిగా బతుకుతున్నోడు.. హిందూ ధర్మరక్షణ కోసం ముందుండి పోరాటం చేసేటోడు బండి సంజయ్. దేశాన్ని రక్షించేటోడు. భరత మాతను విశ్వగురు స్థానంలో నిలబెట్టేటోడు మోడీ. బీజేపీకి ఓటే వేయడం ద్వారా ముచ్చటగా మూడోసారి ప్రధానిగా ఎన్నుకునే మహత్తర అవకాశాన్ని ఉపయోగించుకుందాం.

# ప్రలోభ రహితంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలని ఓటర్లకు విజ్ఞప్తి

### ఓటర్లకు అవగాహనపై 'సిబిసి' ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను ప్రారంభించిన ఎన్నికల సంఘం తెలంగాణ ప్రధానాధికారి వికాస్ రాజ్

**వెలుతురు పిఐబీ హైదరాబాద్ 20 ఏప్రిల్ 2024:**

రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంపు దిశగా ఓటర్లకు అవగాహన కల్పనపై సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోగల 'సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్' (సిబిసి) ఇవాళ ఒక ఫొటో ప్రదర్శనను ఏర్పాటు చేసింది. 'ఓటర్లకు ప్రణాళికబద్ధ అవగాహన కల్పన-ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం' (స్వీప్) కార్యక్రమంలో భాగంగా ఈ ప్రదర్శన ప్రారంభించబడింది. ఇందులో 'సిబిసి' రూపొందించి, నిర్వహించిన 32 సమాచార ప్యానెళ్ల శ్రేణి చిత్రాలు ప్రదర్శించబడతాయి. ఇది 1951 నుంచి ప్రారంభమైన భారత ఎన్నికల చరిత్రను వీక్షకుల కళ్లకు కడుతుంది. అలాగే పోలింగ్ ప్రక్రియలో భాగమైన భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) అనువర్తనాల నుంచి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వరకూ అన్ని అంశాలనూ ఈ ప్రదర్శన సమగ్రంగా వివరిస్తుంది.

ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధానాధికారి శ్రీ వికాస్ రాజ్, ఐఎఎస్ గారు ఈ ప్రదర్శనను ప్రారంభించారు. ప్రజాస్వామ్య మహోత్సవం వంటి ప్రస్తుత ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించడంలో ఓటర్లు తమవంతు పాత్ర పోషించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు "పోలింగ్ ప్రక్రియను మనం స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన అవసరం ఎంతయినా ఉంది. అంతేగాక ప్రలోభ రహితంగా నిర్వహణకూ సహకరించే బాధ్యత ఓటర్లదే"నని సూచించారు.

ఈ కర్తవ్యంలో భాగంగా ఓటర్లు మొట్టమొదట తమ పోలింగ్ కేంద్రం ఎక్కడున్నదీ కచ్చితంగా తెలుసుకోవాలని శ్రీ వికాస్ రాజ్ కోరారు. పోలింగ్ కేంద్రం వివరాలు తెలుసుకునేందుకు 'ఇసిఐ' పోర్టల్ సహా మొబైల్ అనువర్తనాల వంటి పలు మార్గాలున్నాయని చెప్పారు. ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం ఎన్నికల సంఘం జారీచేసిన గుర్తింపు (ఎపిక్) కార్డు లేదా 'ఇసిఐ' అనుమతించిన 12 రకాల గుర్తింపు కార్డులలో దేనితోనైనా పోలింగ్ కేంద్రానికి వెళ్లవచ్చునని ఆయన చెప్పారు. ప్రస్తుత వేసవిలో రాష్ట్రవ్యాప్తంగా వడగాలుల ప్రభావం ఉన్నప్పటికీ ఎన్నికల సంఘం తగు ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. కాబట్టి వేసవి ఉష్ణోగ్రతల కారణంతో ఓటు వేయకుండా ఉండవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గడచిన ఏడెనిమిది నెలలుగా 'ఇసిఐ' అవగాహన కల్పన కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఇందులో భాగంగా 'స్వీప్' కృషిని మరింత బలోపేతం చేసేందుకు 'ఎంజిబిఎస్' ప్రాంగణంలో 'సిబిసి' ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేయడాన్ని శ్రీ వికాస్ రాజ్ అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఐలాపూర్ మాజీ సర్పంచ్ రవి నాయక్, మహేందర్ యాదవ్

### కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన : వేణుగోపాల్, మైనంపల్లి హనుమంతరావు, కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు

**అమీన్ పూర్ వెలుతురు ఏప్రిల్ 20:**

అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీమ్ గారి ఆధ్వర్యంలో ఐలాపూర్ మాజీ సర్పంచ్ రవి నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మహేందర్ యాదవ్ గార్లు వారి బృందాలతో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాల్, మాజీ శాసనసభ్యుడు మైనంపల్లి హనుమంతరావు, డిసిసి ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, ఎంపీ అభ్యర్థి నీలం మధు గార్ల సమక్షంలో పార్టీ లో చేరారు.



# సంపాదకీయం..

## బిఆర్ఎస్ లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిల రాజకీయం!

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించడం అవసరం. ఇప్పుడున్న అంచనాల మేరకు ఒక్కసీటు కూడా రాదని అంటున్నారు. అయితే కనీసం ఓ నాలుగైదు ఎంపి సీట్లు గెలిస్తే తప్ప పార్టీ మనుగడ కష్టం. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటున్నారు. ఎంపిలుగా నిలబెడదామను కున్న వారు వెళ్లిపోయారు. చివరికి కష్టపడి అభ్యర్థులను వెతుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా ఉంది. ఆ పార్టీ నుంచి టిక్కెట్ కోసం డిమాండ్ ఏర్పడింది. అధికార వైసిపికి కూడా టిక్కెట్ల డిమాండ్ ఉంది. అక్కడ వైసిపికి కూటమికి మధ్యన పోటాపోటీ ఉంది. కానీ తెలంగాణలో అలా లేదు. పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు 15 సీట్లు లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో పోటీ చేసేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్ అత్యధిక ఎంపి సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పేందుకు జిల్లా యాత్రలు చేపట్టారు. రైతులను పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం కానరావడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టమని విమర్శలు చేస్తోంది. మాతో 20మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని బీరాలు పలుకుతుంది. అందుకే కెసిఆర్ తనముందున్న అన్ని అస్త్రాలను ఉపయోగించాలని చూస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. అయిఆన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలతో పోటీగా బీఆర్ఎస్ గెలుపు కోసం తమ అస్త్రశస్త్రాల సిద్ధం చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 10-12 స్థానాలు గెలుచుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. మరో జాతీయ పార్టీ బీజేపీకి మళ్లీ మోదీ క్రేజే గెలుపు గుర్రమని భావిస్తోంది. గులాబీ పార్టీ గెలుపునకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగారు. ఈ మూడు పార్టీలు తమ తమ బలాబలాలను సమీకరించుకుని 17 ఎంపీ స్థానాల్లో మెజార్టీ స్థానాలు గెలవడానికి కృషి చేస్తున్నాయి. దీని కోసం అన్ని పార్టీలు మైండ్ గేమ్ స్టార్ట్ చేశాయి. గెలుపు తమదేనంటూనే... ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఈ ఎన్నికల తర్వాత ప్రభుత్వం కూలుతుందని ఓ పార్టీ అంటే, మరో పార్టీ ఈ ఎన్నికల తర్వాత కొన్ని పార్టీలు ఉనికి కోల్పోతాయని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్ధానికి తెర లేపాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాలు గెల్చుకోగా, మిత్రపక్షం సీపీఐ ఒక స్థానంలో గెలిచింది. గ్రేటర్ హైదరాబాద్ మినహా ఉత్తర, దక్షిణ తెలంగాణలో మెజార్టీ అసెంబ్లీ సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంది. ఈ లెక్కన దాదాపు 12 సీట్ల వరకు తాము గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన, ఆరు గ్యారంటీల అమలు, రాహుల్ గాంధీ పాదయాత్ర, బీజేపీ వ్యతిరేక గాలి తమకు కలిసి వస్తుందన్నది హస్తం పార్టీ అంచనా. దీనికితోడు సిఎం రేవంత్‌రెడ్డి తీరుపై సానుకూల దృక్పథం రోజురోజుకూ బలపడుతోంది. అన్నింటికి మించి దొరల పానలకు దూరంగా ఉంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చెక్ పెట్టిన బీఆర్ఎస్ మళ్లీ కోలుకోకుండా ఉండేందుకు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కింది స్థాయి బీఆర్ఎస్ క్యాడర్ లక్ష్యంగా ఈ ఆపరేషన్ సాగుతోంది. తెలంగాణలో తమ ప్రధాన ప్రత్యర్థి బీజేపీనే తప్ప బీఆర్ఎస్ కాదని నేతలు చెబుతున్నారు. బిజెపి కూడా కాంగ్రెస్ తమ ప్రధాన ప్రత్యర్థిగా చెబుతోంది. అందుకే ఈ రెండు పార్టీలు బిఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలకు పదను పెట్టాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని ప్రచారవ సాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 4 స్థానాల్లో మాత్రమే కమలం పార్టీ విజయం సాధించింది. రామాలయ నిర్మాణం, మోడీ హవాతో ఈ దఫా దశ తిరిగి పది స్థానాలకుపైగా తెలంగాణలో దక్కించు కుంటామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే మాత్రమే బీజేపీ నుంచి గెలిచారు. కాని 4 ఎంపీ స్థానాల్లో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, సికింద్రాబాద్‌లలో గెలిచి బీజేపీ సంచలనం సృష్టించింది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పనిసరిగా 10 స్థానాల వరకు గెలుస్తామని కమలం నేతలు చెబుతున్నారు. ఇప్పటికే ఆ పార్టీ కూడా ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ చేసి బీఆర్ఎస్, కాంగ్రెస్ అసంతృప్త నేతలను తమ పార్టీలో చేర్చుకుంది. బొటా బోటి మెజార్టీతో ఉన్న కాంగ్రెస్, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్న స్థానాల్లో గెలవకపోతే ప్రభుత్వ మనుగడ కష్టమేనని కమలం నేతలు చెబుతున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఊడుతుందా అంటూ...పొలిటికల్ మైండ్ గేమ్‌తో అధికార కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లోకి నెట్టేందుకు కమలం నేతలు కామెంట్స్ చేస్తున్నారు.

## ఎంపి అభ్యర్థులు అంతా కోటీశ్వరులే..

ఎన్నికల అఫిడవిట్లలో అభ్యర్థుల ఆస్తులు, అప్పుల లెక్కలు చూపాల్సి ఉంటుంది. దీంతో ప్రతి ఒక్కరూ అఫిడవిట్లను దాఖలు చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ఇప్పటిదాకా నామినేషన్లు దాఖలు చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో దాదాపు అందరూ కోటీశ్వరులే ఉన్నారు.

నామినేషన్లతో పాటు వారు సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. రూ.కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులు కలిగిన అభ్యర్థులు కొందరు తమకు సొంతిళ్లు, వాహనాలు లేవని పేర్కొనడం గమనార్హం.

ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి ఆయన సతీమణి రూ.1.20 కోట్లు బాకీ ఉన్నారు. రూ.18.89 కోట్ల విలువైన స్థిరచరాస్తులు కలిగిన ఒవైసీ లోక్‌సభ ఇచ్చే వేతనంతోనే జీవనం సాగిస్తున్నారు. ఎంఐఎం తరఫున హైదరాబాద్ ఎంపీగా నామినేషన్ దాఖలు చేసిన అసదుద్దీన్ తన ఆస్తులు, అప్పులు, క్రిమినల్ కేసుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్నారు. దాని ప్రకారం.. ప్రస్తుతం శాస్త్రిపురం మైలార్‌దేవ్‌పల్లిలోని తమ నివాసం మొత్తం విస్తీర్ణం 1,30,680 ఎస్ఎఫ్‌టి ఉండగా, ఇందులో 36,250 భవన నిర్మాణం ఉందని తెలిపారు. ఇందులో తనకు 3/4, భార్యకు నాలుగోవంతు వాటా ఉందన్నారు. 36,250 ఎస్ఎఫ్‌టీలో చేపట్టిన భవన నిర్మాణ ఖర్చులో తన భార్య వాటా కింద తనకు రూ.1.20 కోట్లు బాకీ ఉందన్నారు. హైదరాబాద్‌లోని మిస్రీగంజ్‌లో 3843 ఎస్ఎ?ఫటి స్థలంలో మరో నివాసం ఉందన్నారు. ఈ భవనాన్ని రూ.2.04 కోట్లకు కొనుగోలు చేయగా ప్రస్తుత విలువ దాదాపు రూ.19.65 కోట్లు ఉందని తెలిపారు. మొత్తం రూ. 2.88 కోట్ల విలువైన చరాస్తులు, రూ.16.01 కోట్ల స్థిరాస్తులు కలిపి మొత్తం రూ.18.89 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని తెలిపారు. తన పేరున రూ.4.30 కోట్లు, భార్య పేరుతో రూ. 2.75 కోట్ల చొప్పున మొత్తం రూ.7.05 కోట్ల అప్పులున్నాయన్నారు. లోక్‌సభ ఇచ్చే వేతనమే తన జీవనాధారమని పేర్కొన్నారు. తన వద్ద రూ.2లక్షలు, తన భార్య వద్ద రూ. 50వేలు నగదు ఉండగా.. మూడు బ్యాంకుల్లో కలిపి రూ.1.56 కోట్లు, తన భార్య పేరున ఒక బ్యాంకులో రూ.1.30 లక్షలున్నాయని ప్రకటించారు. తనతోపాటు కుటుంబసభ్యుల పేరిట ఎలాంటి వాహనాలు లేవని తెలిపారు. భార్య పేరిట రూ. 14.41 లక్షల విలువైన 20 తులాల బంగారం ఉందని వెల్లడించారు. ఇక, ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, హైదరాబాద్‌లో తనపై మొత్తం 5 క్రిమినల్ కేసులు నమోదయ్యాయని ప్రకటించారు., ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు దంపతుల వద్ద సుమారు ఏడు కిలోల బంగారం ఉంది. వినోదరావు దాఖలు చేసిన అఫిడవిట్ ప్రకారం.. ఆ దంపతులకు రూ.16.23 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఇందులో వినోదరావు పేరిట రూ.11.65 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఇందులోని రూ.7.04 కోట్ల చరాస్తుల్లో రూ.1.90 కోట్లు విలువ చేసే మూడున్నర కిలోల బంగారం, రూ.1.82 లక్షల విలువైన 32.700 గ్రాముల వెండి ఉన్నాయి. వినోదరావు సతీమణి పేరిట రూ.1.92 కోట్లు విలువ చేసే 3.261 కిలోల బంగారం, రూ.19.66 లక్షల విలువైన 29.800 గ్రాముల వెండి ఉన్నాయి. వినోదరావు పేరిట రూ.3.42లక్షల అప్పులు ఉన్నాయి. నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తన కుటుంబానికి రూ.1.41 కోట్లు ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే తన మీద 3 ఎఫ్ఐఆర్‌లు ఉన్నట్లు తెలిపారు. రూ.16500 నగదు మాత్రమే ఉన్నట్లు చెప్పారు. తనతోపాటు తన కుటుంబంలో ఎవరికీ సొంత వాహనాలు లేవని పేర్కొన్నారు.మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి సొంతిల్లు లేదు. తన కుటుంబానికి రూ.3,31,71,049 ఆస్తులు ఉన్నాయని ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన పేరిట రూ.71,28,903 లక్షల చరాస్తులు, రూ.35 లక్షల స్థిరాస్తులు ఉన్నట్లు పేర్కొనగా, తన భార్య ఆశ్లేషారెడ్డి పేరిట రూ.1,90,42,146 చరాస్థులు, రూ.35ల క్షల విలువ చేసే స్థిరాస్థులు ఉన్నట్లు తెలిపారు. వంశీకి సంబంధించి రూ.15.92 లక్షలు విలువ చేసే 240 గ్రాముల బంగారు, తన భార్యపై రూ.99.54 లక్షలు విలువ చేసే 1500గ్రాముల నగలు, రూ.75 లక్షలు విలువ చేసే వజ్రాల నగలు ఉన్నట్లు పేర్కొన్నారు. తన

స్వగ్రామం అప్పారెడ్డిపల్లిలో 5 ఎకరాలు, తన భార్య పేరిట మరో 5 ఎకరాల భూమి ఉన్నదని వెల్లడించారు. తనకు ఒక ఫార్చునర్ కారు, రూ. 20.76 లక్షల కారు లోను ఉందని వెల్లడించారు. భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ తన కుటుంబానికి రూ.46,99,78,409 ఆస్తులు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్‌లో ఆయన పేర్కొన్నారు. ఆయన పేరున స్థిర, చరాస్థులు మొత్తం రూ.35,03,18,818, ఆయన భార్య అనిత పేరు మీద రూ.11,96,59,593 ఉన్నాయని తెలిపారు. తనకు రూ.1,28,17,844 అప్పు ఉండగా, భార్యకు రూ.1,93,83,212 అప్పులున్నాయని చెప్పారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ తరఫున నామినేషన్ వేసిన గడ్డం వంశీకృష్ణ కోటీశ్వరుడే కానీ ఆయనకు సొంత కారు లేదు. వంశీకృష్ణ సమర్పించిన అఫిడవిట్ ప్రకారం ఆయనకు

రూ.21,59.73,094 స్థిర, చరాస్తులు ఉన్నాయి. స్థిర ఆస్తుల విలువ రూ.4,17,05,497 కాగా, ఆయన భార్య పేరిట రూ.52,03,178 విలువైన ఆస్తులు ఉన్నాయి. అలాగే రూ.6.83 కోట్ల విలువైన రుణాలు ఉన్నాయి. వంశీకృష్ణ పేరిట రూ.17,42,67,687 విలువైన చరాస్తులు ఉన్నాయి. ఆయనపై ఎలాంటి కేసులు లేవు. పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తనకు రూ.1,30,34,911 విలువైన స్థిర, చరాస్తులు ఉన్నాయని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన పేరిట రూ.40 లక్షలు, భార్య పేరిట కోటి 23 లక్షల స్థిర ఆస్తులు ఉన్నాయని తెలిపారు. ఆయన పేరిట రూ.90,34,911, భార్య పేరిట రూ.2,69,25,849 విలువైన చరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. తన వద్ద రూ.20 వేలు, భార్య వద్ద రూ.15 వేలు నగదు ఉందన్నారు. తనకు రెండు ఇన్నోవా వాహనాలు, భార్యకు ఒక బొలేరో వాహనం ఉన్నాయని, తనపై ఎలాంటి కేసుల్లేవని పేర్కొన్నారు. తనకు రూ.28,75,465, భార్య పేరిట రూ.1,74,81,512 అప్పులు ఉన్నాయని ఈశ్వర్ వెల్లడించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఆ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి కిషన్‌రెడ్డి తమ దంపతులకు రూ.4,53,55,087 విలువైన ఆస్తులు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన వద్ద రూ.70 వేలు, భార్య వద్ద రూ.25 వేలు నగదు ఉన్నదని తెలిపారు. అలాగే తమ కుమార్తె వద్ద రూ.15 వేలు, కొడుకు వద్ద రూ.10 వేలు ఉన్నట్లు చూపించారు. తన పేరిట వేర్వేరు బ్యాంకు ఖాతాల్లో కలిపి రూ.18.71 లక్షలు ఉన్నాయని, భార్య కావ్య పేరిట రూ.2.38 లక్షలు ఉన్నట్లు చూపించారు. భార్య పేరు మీద 1.63 కోట్ల అప్పు ఉన్నట్లు తెలిపారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని అఫిడవిట్‌లో వివరించారు. నిజామాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు రూ.3,85,90,017 విలువైన స్థిర, చరాస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు. చీమన్‌పల్లిలో 25 ఎకరాల భూమి, భార్య పేరు మీద 6 ఎకరాల 21 గుంట భూమి ఉన్నట్లు పేర్కొన్నారు.

నిజామాబాద్‌లో ఒక ఇల్లు, రాజేంద్రనగర్‌లో 500 గజాలు, కొండాపూర్‌లో 100 గజాలు, జక్రాన్‌పల్లిలో 6 ఎకరాల 20 గుంటల భూమి, బీబీపూర్‌లో 3 ఎకరాల భూమి ఉన్నట్లు పేర్కొన్నారు. సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు రూ.2.69 కోట్లు, భార్య స్వరూప పేరిట రూ.92.90 లక్షల విలువైన చరాస్తులున్నాయి. తనకు 600 గ్రాములు, సతీమణికి 750 గ్రాముల బంగారం, 17 కిలోల వెండి ఉన్నట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే, తన పేరిట స్థిరాస్తులు లేవని చూపిన ఆయన భార్య పేరిట వివిధ ప్రాంతాల్లో రూ.93.96 లక్షల విలువైన భవనాలు ఉన్నట్టు పేర్కొన్నారు. రూ.97 లక్షల విలువైన వోల్వో కారు, రూ.21.03 లక్షల స్కార్పియో, భార్య పేరిట రూ.20.16 లక్షల హ్యూండయ్ వెర్నా కారు, రూ.50 లక్షల వాహన రుణం ఉన్నట్టు చూపారు.

నిజామాబాద్ ఎంపీ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ తమకు రూ.97,53,52,312 విలువైన స్థిర,చరాస్తులు ఉన్నట్టు అఫిడవిట్‌లో ప్రకటించారు. చరాస్తుల విలువ రూ.47,71,90,312, స్థిరాస్తుల విలువ రూ.49,51,62,200గా చూపించారు. భార్య పేరిట రూ.12,11,70,114 విలువైన చరాస్తులు ఉన్నట్లు

పేర్కొన్నారు. డిపెండెంట్ పేరు మీద రూ.24,97,647 ఉన్నట్లు తెలిపారు. తనకు రూ.19,17,38,918లు, భార్య పేరిట రూ.11,43,63,000 అప్పులు ఉన్నట్టు పేర్కొన్నారు. తన పేరిట ఓ ఫార్చ్యునర్ కారు, భార్యపేరు మీద ఇన్నోవా కారు ఉన్నట్లు తెలిపారు. 850 గ్రాముల బంగారం, రూ.92,89,000 విలువైన షేర్లు ఉన్నాయని వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లోని కమర్షియల్ బిల్డింగ్‌లో 39,200 స్క్వేర్ ఫీట్ల ఎలాట్, నందిహిల్స్‌లో ఒక ఎలాట్ ఉన్నట్లు పేర్కొన్నారు. తనపై 22 కేసులు ఉన్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు.

మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు తనకు రూ.21.07 కోట్లు విలువైన స్థిర, చరాస్తులు ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇందులో స్థిరాస్తులు రూ.12.94 కోట్లు, చరాస్తులు రూ.9.13 కోట్లుగా చూపించారు. అలాగే, రూ.12.11 కోట్ల రుణాలున్నట్లు తెలిపారు. తన వద్ద రూ.2.5 లక్షలు నగదు ఉందని, బ్యాంకు ఖాతాల్లో రూ.5.2 కోట్లు ఉన్నాయని వెల్లడించారు. తమ కుటుంబానికి 46.25 ఎకరాల వ్యవసాయ, వ్యవసాయేతర భూములున్నాయని పేర్కొన్నారు. తన భార్య మంజులకు 14 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని వివరించారు.

మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ తనపై చెన్నైలో కిడ్నాప్ కేసు నమోదైందనిఅఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే, తన మీద చెక్ బౌన్స్ సహా ఆరు కేసులు ఉన్నట్లు తెలిపారు.

మజీద్‌పూర్‌లో 2కోట్ల విలువ చేసే సాగుభూమి ఉందని, 2.45కోట్ల అప్పు ఉన్నట్లు పేర్కొన్నారు. బంజారా హిల్స్‌లో 50లక్షల విలువైన భవనం ఉందని తన భార్య పేరిట రూ.94,00,392 ఆస్తులున్నట్టు పేర్కొన్నారు.

## సుప్రీం తీర్పునే అపహాస్యం చేస్తారా

కేంద్రంలో భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే.. ఎన్నికల బాండ్ల పథకాన్ని పునరుద్ధరిస్తామంటూ కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ అన్నారు. దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. 'సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధం అంటూ తీర్పు ఇచ్చిన ఎన్నికల బాండ్ల పథకాన్ని తాము తిరిగి అధికారంలోకి వస్తే.. మళ్లీ తీసుకువస్తామని కేంద్రమంత్రి సీతారామన్ ప్రకటించారు. 'పే పీఎం స్కామ్' కింద భాజపా రూ.4 లక్షల కోట్లు దోచుకున్న విషయం మనకు తెలిసిందే. మళ్లీ ఇప్పుడు ఆ దోపిడీని కొనసాగించాలనుకుంటున్నారు. ఈసారి ఎంత దోచుకుంటారో..? అందుకే ఈ ఎన్నికలు అత్యంత ముఖ్యమైనవి. అదృష్టవశాత్తూ ఈ అవినీతి దళం బయటకు వెళ్లిపోతుందని క్షేత్రస్థాయి నివేదికలు వెల్లడిస్తున్నాయి' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు.

రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై సుప్రీంకోర్టు ఫిబ్రవరిలో సంచలన తీర్పు వెలువరించింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల జారీని బ్యాంకులు తక్షణమే నిలిపివేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈమేరకు సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవ తీర్పునిచ్చింది. ఎటువంటి వివరాలు తెలియని ఎన్నికల బాండ్లను స్వీకరించడం అంటే సమాచార హక్కును ఉల్లంఘించడమేనని పేర్కొంది. విరాళాలు ఇచ్చినవారి పేర్లు రహస్యంగా ఉంచడం తగదని, ఇది ఆదాయపు పన్ను చట్టాన్ని కూడా ఉల్లంఘించినట్లు అవుతుందని తెలిపింది.

## తనకోపమే తన శత్రువు! (ఆధ్యాత్మిక చింతన)

కోపాన్ని మనసు నుంచి తొలగించుకొనేందుకు మనిషికి నిరంతర సాధన అవసరం. వసిష్ఠుడి మీద కోపంతో విశ్వామిత్రుడు ఘోర తపస్సు చేశాడు. పరమశివుడు ప్రత్యక్షం కాగా ధనుర్వేద రహస్యాలను బోధించమని కోరతాడు. శివుడు అంగీకరించి అన్ని అస్త్ర విద్యలను సిద్ధింప జేస్తాడు. ఆ అస్త్రాలను వసిష్ఠుడిపై ప్రయోగించగా ఆయన తన తపశ్శక్తితో వాటిని నిలువరిస్తాడు. క్షత్రియుడిగా ఉండి బ్రహ్మర్షిని జయించడం కష్టమని విశ్వామిత్రుడు తెలుసుకుంటాడు. బ్రహ్మర్షిగా మారడానికి దీర్ఘకాలం తపోదీక్ష వహిస్తాడు. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వాన్ని పొందావని చెప్పినా అతడిలో పూర్తిగా సంతోషం కలగదు. వసిష్ఠుడితో 'బ్రహ్మర్షీ!' అని పిలిపించుకోవాలని ఉందన్న కోరికను తెలియజేస్తాడు. వసిష్ఠుడు అలాగేనని పలుకుతాడు. అయితే ఆయన పూర్తిగా క్రోధాన్ని విడిచిపెట్టాడో లేదో తెలుసుకోవాలనే ఉద్దేశంతో విశ్వామిత్రుడు తనవద్దకు వస్తేనే బ్రహ్మర్షీ అని పిలుస్తానని చెబుతాడు. విశ్వామిత్రుడు వసిష్ఠుడి వద్దకు వెళ్లగా ఎందుకు వచ్చావంటూ ప్రశ్నించి దూరంగా పొమ్మంటాడు. ఆయన వెళ్లబోతుండగా మరలా రమ్మంటాడు. ఇలా పదేపదే చేసినా విశ్వామిత్రుడి ముఖంలో ప్రశాంతత చెదరకపోయేసరికి నిజంగానే బ్రహ్మర్షివయ్యావంటూ అభినందిస్తాడు. పతన హేతువైన క్రోధాన్ని గెలిచి చూడు, నువ్వే విశ్వామిత్రుడివవుతావు. అందుకే మనలో ఉన్న క్రోధాన్ని జయిస్తే..ప్రపంచాన్ని జయించడమే కాదు..భగవంతుడినీ జయించవచ్చు.

## మునుపటి ఛరిష్మా మళ్లీ వచ్చేనా

పార్లమెంట్ ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆర్ఎస్ నిలుస్తుంది. లేకుంటే ఇప్పుడున్న పరిస్థితి కన్నా దారుణంగా ఉంటుంది. పార్టీలో ఉండేవారు ఉండరు. ప్రధాన నేతలు జారుకుంటారు. అందుకే కెసిఆర్ మారోమారు రంగంఒలకి దిగారు. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఎన్నికల తరవాత గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు. 39 అసెంబ్లీ స్థానాలు గెలవడంతో ఈ దఫా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 1 లేదా రెండు స్థానాల్లోనే గెలుస్తుందని సర్వేలు చెప్పడంతో కారు క్యాడర్‌లో నిరుత్సాహం ఆవహించింది. దాన్ని పోగొట్టే ప్రయత్నంలో కేసీఆర్ ఉన్నారు. ఈ క్రమంలోనే ఆయన పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందర గోళ రాజకీయాలు ఉంటాయని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని కేసీఆర్ సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి

పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడంతో పాటు ఈ ఎన్నికల్లో గరిష్ట ఎంపీ స్థానాలు గెల్చుకునే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది.

ఎన్నికల్లో గెలవడానికి ఎలాంటి అస్త్రలనైనా ఉపయోగించేందుకు రాజకీయ పార్టీలు వెనుకాడవు. అయితే కాంగ్రెస్ పార్టీ కూలుతుందని బీజేపీ-బీఆర్ఎస్ నేతలు చెప్పడం రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీల మైత్రికి ఇదేమైనా నాందియా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. బీజేపీకి ప్రధాన శత్రువు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ జాతీయ పార్టీ అయినా దాని ప్రభావం జాతీయ రాజకీయాల్లో ఏ మాత్రం లేదు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలు ఉంటేనే బీజేపీకి లాభం. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు- మిత్రులు ఉండరన్న నానుడి బీజేపీ- బీఆర్ఎస్ కు వర్తిస్తుంది. అదే రీతిలో శత్రువు-శత్రువు మిత్రువు అన్న నానుడి కూడా ఈ రెండు పార్టీలకు వర్తిస్తుంది. ఎందుకంటే.. జాతీయ స్థాయిలో బీజేపీకి శత్రువు కాంగ్రెస్, రాష్ట్ర స్థాయిలో బీఆర్ఎస్ కు శత్రువు కాంగ్రెస్. ఈ సూత్రం ప్రకారం... బీజేపీ- బీఆర్ఎస్ లు రానున్న రోజుల్లో అంటే పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ను గద్దె దింపే ప్రయత్నాలు చేసే అవకాశం లేకపోలేదు. ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీనే అటు బీఆర్ఎస్,బీజేపీ ఎమ్మెల్యేలను చేర్చుకుని కౌంటర్ ఎటాక్ చేస్తుందా... లేక కమలం, గులాబీ పార్టీలు కలిసి తెలంగాణలో కాంగ్రెస్ కు చెక్ పెడతాయా అన్నది మాత్రం వేచిచూడాల్సిందే. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఈనెల 22 నుంచి మే 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించ నున్నారు. కెసిఆర్ బస్సు యాత్రకు అనుమతి కోసం ఈసీకి దరఖాస్తు చేసుకున్నారు. బస్సుయాత్రలో పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్ధిని వివరించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది. ప్రజల్ని మళ్లీ ఉద్యమ స్థాయిలో సిద్ధం చేయాలని కేసీఆర్ పట్టుదలగా ఉన్నారు.

మళ్లీ ఉద్యమ కేసీఆర్ ను చూపిస్తానని కేసీఆర్ ప్రకటన కూడా చేశారు. కేసీఆర్ బస్సు యాత్ర ద్వారా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో మిగిలిన పార్టీల అధినేతలు పాల్గొన్నట్లే బహిరంగసభలు, రోడ్డుషోలు, ర్యాలీల్లో కేసీయార్ కూడా పాల్గొనటం సహజమే. ఎన్నికల ప్రచారం అని కాకుండా ఎండిన పంటలను చూసేందుకు పొలాల్లోకి వెళుతున్నారు. ఎక్కడ కనబడితే అక్కడ రైతులతో రోడ్లపైన, పొలాల్లోకి వెళ్ళి మరీ మాట్లాడుతున్నారు. నామినేషన్లు మొదలైన తర్వాత అంటే 22వ తేదీనుండి ఉదయం 11 గంటల వరకు పొలంబాటతో బిజీగా ఉండబోతున్నారు. మధ్యాహ్నం విశ్రాంతి తీసుకుని సాయంత్రం ఒక్కో పార్లమెంటు నియోజకవర్గంలో రెండు లేదా మూడు చోట్ల రోడ్డుషోలు, కార్నర్ మీటింగుల్లో పాల్గొనబోతున్నారు. ఖమ్మం, మహబూబ్ నగర్ వరంగల్లో నియోజకవర్గాల్లో భారీ బహిరంగసభల్లో పాల్గొనబోతున్నారు.ఇక ముఖ్యమంత్రిగా పదవి

చేపట్టిన తర్వాత ఆయనను కలవడం కష్టంగా ఉండేదని అప్పట్లో మంత్రులు, ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేసేవారు. మంత్రులు, ఎంఎల్ఏల పరిస్థితే ఇలాగుంటే ఇక మామూలు జనాలను పట్టించుకున్న పాపానపోలేదు. తాను జనాలను కలవదలుచుకున్నపుడు మాత్రమే కేసీయార్ పర్యటనలు చేసేవారు. అంతేకాని జనాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని పర్యటించింది చాలా తక్కువ. విపత్తుల సమయంలో కూడా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రులు కేటీయార్, హరీష్ రావులే పరామర్శించేవారు. వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పత్తిరైతులు

గిట్టబాటు ధరలకోసం ఆందోళనచేస్తే ఎవరూ పట్టించుకోలేదు. కామారెడ్డి మున్సిపల్ మాస్టర్ ప్లాన్ సహా అనేక అంశాల్లో ప్రజల ఆందోళనలను ఎప్పుడూ పట్టించుకోలేదు. అయితే ప్రతిపక్షంలోకి వెళ్లడంతో కేసీఆర్ ఇప్పుడు ప్రజల కోసం బయలుదేరుతున్నారు. బహింగసభల వల్ల ప్రయోజనం ఉండదని నేరుగా ప్రజల్ని కలవాలని అనుకుంటున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో గనుక ఆశించిన ఫలితాలు రాకపోతే పార్టీ పరిస్థితి ఎలాగుంటుందో ఎవరు చెప్పలేకపోతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తుంటే బీఆర్ఎస్ అభ్యర్థులను జనాలు పట్టించుకుంటున్నట్లు లేదు. పోటీ ప్రధానంగా కాంగ్రెస్-బీజేపీ మధ్యే అనే ప్రచారం పెరిగిపోతోంది. బీఆర్ఎస్ అభ్యర్థులు కూడా ప్రచారంకూడా అంతంతమాత్రంగానే సాగుతోంది. క్యాడర్ సహకారం లేకపోవడంతో అభ్యర్థులు నిమిత్త మాత్రులుగా మగిలిపోతున్నారు. ఇప్పుడు కేసీఆర్ మళ్లీ తన మాటలతో పార్టీని కాపాడుకునేందుకు రంగంలోకి దిగుతున్నా ఆదరణ వస్తుందా అన్నది అనుమానమే...

## చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని
# భారీ మెజారిటీతో గెలిపించాలి...

**డివిజన్‌లో పాదయాత్ర చేస్తూ ఓటర్లను కోరిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

శేర్లింగంపల్లి వెలుతురు:

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ప్రజలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ నుంచి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు సంజీవ రెడ్డి, మరియు బి.కృష్ణ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆయన కలిసి డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ లో శనివారం పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ మరియు బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సిబ్బందికి ఆర్థిక సహాయం అందించిన శ్రీరంగం ఫౌండేషన్...

కూకట్‌పల్లి, వెలుతురు:

కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి కాలనీలోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజకుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు మరియు పాఠశాలలోని తరగతి గదులు శుభ్రం చేసే వ్యక్తికి

వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగంని కోరగా శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం మార్చి నెల వేతనాన్ని శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా శనివారం పాఠశాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా..

**చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి**

శేర్లింగంపల్లి, వెలుతురు:

పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తనకు ఎంపీగా అవకాశం కల్పించాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ఓటర్లను కోరారు. శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని అమర్ సొసైటీలో పలు కాలనీ అసోసియేషన్ సభ్యులతో రంజిత్ రెడ్డి శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపించాలని

ప్రభుత్వం తరపున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు.సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయని కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

వెలుతురు న్యూస్, రామన్నపేట:

రామన్నపేటలో టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు, రామన్నపేట మండల తెలుగు యువత అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, బత్తుల సత్తయ్య గౌడ్, నీలం నవీన్, చిన్నపిల్లల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో TNSF రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి నకరికంటి గణేష్, తెలుగు యువత మండల నాయకులు పోచబోయిన మల్లేష్, కుర్మ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం..

**బిఆర్ఎస్ సంక్షేమ పథకాల్లో అంతా అవినీతి..**

**కష్టపడి పని చేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుంది..**

**కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి..**

**మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి**

కూకట్‌పల్లి, వెలుతురు:

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించిన 6 గ్యారంటీలు పాంచ్ న్యాయ పథకాలు పార్లమెంట్ ఎన్నికల అనంతరం 6 గ్యారంటీలు అమలు చేస్తామని మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి పట్నం సునీత రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కూకట్‌పల్లి నియోజక వర్గంలోని బాలనగర్, ఫతేనగర్ డివిజన్ల లో అసెంబ్లీ నియోజక వర్గం ఇంచార్జ్ బండి రమేష్, స్థానిక నాయకులు కార్యకర్తలతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలను గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన కేసులు పెట్టిన వెనకడుగు వేయకుండా పార్టీ విజయానికి కృషి చేశారని అలాంటి వారిని పార్టీ తప్పక గుర్తిస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళిత బంధు, రైతుబందు వంటి పథకాలలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని సునీత విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకువెళ్లి పార్టీ పట్ల సానుకూలత పెంచాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కోసం పనిచేసే వారు మాత్రమే ఉండాలని గ్రూపులతో తగాదాలతో పార్టీ పరువును దిగజార్చవద్దనీ హెచ్చరించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఘనమైన చరిత్ర ఉందని ఆ పార్టీ కార్యకర్తగా ఉండటం గొప్పగా భావిస్తాను అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 350 నుంచి 400 సీట్లు గెలిచి కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. అన్ని కులాలను అన్ని మతాలను కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుంటుందన్నారు. దేశ ప్రజలను బిజెపి అన్ని రకాలుగా మోసం చేసిందన్నారు.గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్యుడికి అందుబాటులో లేకుండా చేసిందన్నారు. పార్టీలో ఎన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరినీ కలుపుకొని పోతామన్నారు. అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ రావాలని అందుకే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కార్యకర్తలను ప్రజలను గట్టిగా కోరారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, ఏ. బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూముచేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై మూడోసారి హ్యాట్రిక్‌గా
# బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం....

**- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**

శేరిలింగంపల్లి వెలుతురు:

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాంమని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లోని ఆయన నివాసంలో జరిగిన సమావేశంలో చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, కార్పొరేటర్లు హమీద్ పటేల్, రాగం నాగేందర్ యాదవ్, జూపల్లి సత్యనారాయణ, నార్నే శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ సాయి బాబా, ఆయా డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, అధ్యక్షులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్లు, ముక్తకంఠంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు.

రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రచార సరళి విధివిధానాల పై చర్చించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని, ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుక గా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు నేడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని, ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొం టుందని, కేసీఆర్ ను ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దామని, అందరిని

సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని, ప్రతి గడప గడపకు వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడుగుదామని ఎమ్మెల్యే తెలిపారు. కాసాని జ్ఞానేశ్వర్ కి టికెట్ కేటాయించి కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారని తెలిపారు.

అందరూ కలిసి కట్టుగా పనిచేసి, సమిష్టి కృషితో పని చేసి అఖండ మెజారిటీతో గెలిపిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, మాజీ కార్పొరేటర్ రవీందర్ ముదిరాజు, గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ల అధ్యక్షులు సంజీవ రెడ్డి, రఘునాథ్ రెడ్డి , మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రాజు నాయక్, లక్ష్మీనారాయణ, భాస్కర్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాల హరీష్ రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, భిక్షపతి ముదిరాజు, మోహన్ ముదిరాజు, మంత్రిప్రగడ సత్యనారాయణ, చిన్న మధుసూదన్ రెడ్డి, సంతోష్ రావు, జోగిపేట్ భాస్కర్, పోతుల రాజేందర్, జోగిపేట్ బాలరాజు, కాశినాథ్ యాదవ్, నిమ్మల రామ కృష్ణ గౌడ్, చిన్నోళ్ల శ్రీనివాస్, కిషన్, ఎల్లం నాయుడు, జమీర్, సబీర్, కాసాని శంకర్,రాజయ్య, గోపాల్ యాదవ్, చంద్రిక ప్రసాద్ గౌడ్,మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# మథర్ థెరిస్సా ఆశ్రమంలో జన్మదిన వేడుకలు జరుపుకున్న చల్లా ప్రతిభా రెడ్డి

ఖమ్మం టౌన్ వెలుతురు న్యూస్ ఏప్రిల్ 20:

ఖమ్మం టౌన్ లోని స్థానిక బల్లేపల్లి దగ్గర ఉన్న మథర్ థెరిస్సా ఆశ్రమం లో ఖమ్మం మహిళా కాంగ్రెస్ నాయకురాలు చల్లా ప్రతిభా రెడ్డి తన జన్మదినాన్ని మానసిక మరియు దివ్యంగుల మధ్య జరుపుకున్నారు. ఆశ్రమంలో ఉన్న అందరికీ దుప్పట్లు పంపిణీ చేశారు అలాగే ప్రతి ఒక్కరికీ పండ్ల రసాలు బిస్కెట్ ప్యాకెట్స్ ఇచ్చి వారితో కొద్దిసేపు సమయం గడిపారు. వారు మాట్లాడుతూ

నేను ప్రతి సంవత్సరం నా పుట్టినరోజు ఏదోక అనాథ ఆశ్రమం కానీ వృద్ధాశ్రమం లో కానీ జరుపుకోవడం ఆనవయితీగా చేసుకుంటున్నాను. నాకంటూ చెప్పుకోడానికి చాలామంది ఉన్నారు ఆస్తి ఉంది ఐశ్వర్యం వుంది కానీ అవన్నీ నేను ఎక్కడికి తీసుకుపోలేను. కానీ ఇక్కడ వున్న వారు వారి కుటుంబానికి దూరం గా ఉండి అమ్మని నాన్నా ని కోల్పోయి , కొంతమంది పిల్లలకు వారి తల్లితండ్రులు భారాం అని భావించి ఇలాంటి హోమ్స్ లో ఎంత ఖర్చు ఐనా కానీ జాయిన్ చేపించి వెళ్లిపోతున్నారు. మన పిల్లలకి జ్వరం వస్తేనే విలవిల లాడుతున్న మనం ఇక్కడ మానసిక వికలాంగులు శారీరక వికలాంగులను చూసినప్పుడు న గుండె ఎంతో బరువెక్కుతుంది భగవంతుడు వీళ్ళని ఇలా ఎందుకు పుట్టించాడో అని ఆయన్ని తిట్టడం మాని వారికి మనం తోచినంత సహాయం చేసి వారికి బయట ప్రపంచం ఎలా ఉంటుందో చూపించాలి. వారికి కోరికలు ఉంటాయి వారికి కూడా మనుసు ఉంటుంది . ఎప్పుడు మనిషి జీవితం అంతమవుతుంది అని ఎవరు

చెప్పలేం బతికి ఉన్నప్పుడే కొన్ని కొన్ని మంచి పనులు చేసి ఇలాంటి వారికి సహాయాలు చేసి వీరిలో మనోధైర్యాన్ని నింపాలి. వీళ్ళకి సేవలు చేస్తున్న సిబ్బందికి నిజం గా పాదాభివందనం చేసుకోవాలి. ఎవరండీ ఈరోజుల్లో ఇంత ఓపికగా చేసేది. కాబట్టి నా పుట్టినరోజు అని కాదు నాకు వీలున్న ప్రతి సారి ఏదోక అనాథ ఆశ్రమం కానీ వృద్ధాశ్రమం కానీ ఆసుపత్రి గానీ వెళ్లి అక్కడ ఉన్న వారితో సమయాన్ని గడిపి వారితో కాసేపు కాలక్షేపం చేయడం నా అలవాటు అని తెలిపారు ఈ కార్యక్రమం లో 18వ డివిజన్ ముఖ్య నాయకులు చిలుకూరి ఉపేందర్ తుపాకుల శ్రీను కూరపాటి ఉదయ్ బనోత్ శ్రీను దంపతులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం..

**హఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్..**

శేర్లింగంపల్లి వెలుతురు:

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో శేర్లింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని హఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ ఆశా భావం వ్యక్తం చేశారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని హఫీజ్ పెట్ డివిజన్ జనప్రియ అపార్ట్మెంట్ లో నందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డికి సంపూర్ణ మద్దతుగా నిలవాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

### పెద్ద మనసుతో ఆశీర్వదించండి'

# సేవకుడిలా పనిచేస్తా

**ఎంపీ ఇండిపెండెంట్ అభ్యర్థి గుర్రం మచ్చందర్**

**వెలుతురు, నారాయణఖేడ్ ఏప్రిల్ 20:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం మార్డి గ్రామానికి చెందిన ఎన్నారై గుర్రపు మచ్చేందర్ జహీరాబాద్ ఎంపీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున శనివారం తిమ్మానగర్ గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని ప్రజలతో అభ్యర్థించారు. ఎన్నికల్లో ఎంపీగా గెలిపిస్తే సేవకుడిగా నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరిన బిఆర్ఎస్ నాయకులు

**వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 20:**

మెదక్ జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ మండల బి ఆర్ ఎస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ సలీమ్ శంకరంపేట్ టౌన్ మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ యాదుల్,వారి అనుచరులతో కలిసి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాలిక సంఘం సభ్యులు నగేశ్

షేట్కర్ మరియు పీసీసీ సభ్యులు కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. వారితో రషీద్, ముల్తానీ,సయ్యద్, ముజాహిద్,జమాల్, షఫీ,జవీద్, యాదుల్,జైనుద్దీన్.హుస్సేన్ ఖురేషి,ముక్తార్,ముక్రమ్,తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మండల అధ్యక్షుడు తాహెర్, రషీద్, సుల్తాన్ సెట్, శంకరంపేట్ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను గౌడ్, జహంగీర్,మినహజ్,,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం

**వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 20 :**

మెదక్ జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్.. ఇస్రానాయక్ తాండ.. మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలో శనివారం మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. ఈ

సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు.. బిజెపితోనే సుస్థిర దేశాభివృద్ధి సాధ్యమవుతుందని... కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు... ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్... రాజు కిషన్ ఎర్ర శ్రీహరి బొగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### రఘునందన్ రావు ఖబర్దార్...

# నోరు అదుపులో పెట్టుకో

**నంగూనూర్ అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత లేదు**

**-మాజీ ఎంపీ జాప శ్రీకాంత్ రెడ్డి**

**నంగునూరు మండలం వెలుతురు ఏప్రిల్20:**

నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు హరీష్ రావు పై అంబాండాలు మోపినాడు ఆయనే ఎమ్మెల్యేగా దుబ్బాకకు ఏం చేసినవు అడ్డగొలు హామీలు ఇచ్చి ఎన్నో పథకాలు చేస్తానన్నాడు కానీ ఒక్కటి కూడా నెరవేర్చలేదు అందుకే మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో 50 వేల ఓట్లతోటి దుబ్బాక ప్రజలు ఓడగొట్టినారు

నువ్వు దుబ్బాకలనే చెళ్ళలేదు రఘునందన్ రావు మల్ల మెదక్ లో ఎలా చెల్లుతావు సిద్దిపేటలో

నువ్వు కోమటి చేరుపై వాకింగ్ చేసినవూ అది అభివృద్ధి కాదా నంగునూరు మండలంలో కోనపల్లి టెంపుల్ కి వచ్చి పూజలు చేశావు అది అభివృద్ధి కాదా చెప్పకుంటే పోతే ఎన్నో ఉన్నాయి కాబట్టి ఖబర్దార్ నోరు అదుపులో పెట్టుకో ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర సోమిరెడ్డి రాగుల సారయ్య పిఏసిఎస్ కోల రమేష్ గౌడ్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అనగోని లింగం గౌడు ఎంపీటీసీలు బాబు బెదురు తిరుపతి మాజీ సర్పంచ్ కమలాకర్ రెడ్డి సిద్దన్నపేట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు బండి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మోడీపైనే ప్రజలందరికీ విశ్వాసం

**- కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**రాజేంద్రనగర్ (వెలుతురు):**

ప్రధాని నరేంద్ర మోడీపైనే దేశ ప్రజలందరికీ విశ్వాసం ఉందన్నారు బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోని కోకా పేటలో నిర్వహించిన రాజ పుష్ప అట్రియా గేటేడ్ కమ్యూనిటీస్ మీటింగ్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ, అభివృద్ధి విషయంలో దేశ ప్రజలందరికీ ప్రధాని నరేంద్ర మోడీపై అనంతమైన విశ్వాసం, నమ్మకం ఉన్నాయన్నారు. ఆ నమ్మకం విశ్వాసమే ఆయనను మూడోసారి ప్రధానమంత్రి చేస్తుందని భీమా వ్యక్తం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరు గౌరవంతో జీవించడానికి నరేంద్ర మోడీ అనేక కార్యక్రమాలు చేపట్టారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో దేశంలోని వేలాది గ్రామాల్లో మరుగు దొడ్ల నిర్మాణం జరిగిందని ప్రజలంతా గౌరవంగా జీవిస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు బ్యాంకులో ఏకీకరణ, జన్ ధన్ యోజన వంటి పథకాల ద్వారా సామాన్య ప్రజలను ఆర్థిక అభివృద్ధిలో భాగం చేశారన్నారు. మోడీ అనుసరించిన ఆర్థిక విధానాలతో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఒకప్పుడు పీకల్లోతు నష్టాల్లో మునిగిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ఇవాళ వేలాది కోట్ల రూపాయల లాభంతో నడుస్తున్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. సామాన్యులు కూడా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెట్టడానికి మోడీ ముందు చూపు మార్గ దర్శకత కారణమన్నారు. ఇవాళ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవడానికి మోడీ చేసిన కృషి అనంతమన్నారు.

### క్లారిటీ లేని కాంగ్రెస్..

కాంగ్రెస్ పార్టీలో సిద్ధాంతాల వైరుధ్యాలు ఉన్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కామన్ సివిల్ కోడ్, అయోధ్య రామ మందిరం నిర్మాణం, ట్రిపుల్ తలాక్, కాశ్మీర్ విషయంలో ఆ పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. చివరికి లిక్కర్ స్కాం కేసులోనూ కాంగ్రెస్ అధిష్టానం ఒకలా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మరోలా ప్రకటనలు చేస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కానీ భారతీయ జనతా పార్టీపై తప్పుడు ప్రచారం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని ఆయన ఆరోపించారు. దేశంలోని మతాలను కులాలను ప్రజలను ఒకే భావంతో చూస్తున్నా ఏకైక పార్టీ బిజెపి మాత్రమేనని ఆయన చెప్పారు.

### సమాజ సేవకే రాజకీయాల్లోకి..

సమాజంలోని అంతరాలను చూసే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. సక్సెస్ఫుల్ బిజినెస్ మాన్ గా పేరు తెచ్చుకున్న తాను రాజకీయాల్లోనూ సక్సెస్ అయ్యాను అన్నారు. తాను తొలిసారిగా లోక్ సభకు ఎన్నికైన సమయంలో సుమారు వందకు పైగా లోక్ సభలో ఉపన్యాసాలు ఇచ్చాన న్నారు. 200 సార్లకు పైగా పార్లమెంట్ లోని వివిధ కమిటీల ముందు తన అభిప్రాయాలను విస్పష్టంగా ప్రకటించినట్లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో తన మరోసారి చేవెళ్ల ప్రజలంతా ఆశీర్వదించి లోక్ సభకు పంపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, కార్పొరేటర్ ఆదిత్య, పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రదీప్, గేటెడ్ కమ్యూనిటీ ప్రెసిడెంట్ సురేష్, మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం గేట్ వనంపల్లి కడిచర్ల మాదారం గ్రామంలో

# జోరుగా కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**నవాబు పేట్ (వెలుతురు న్యూస్):**

నవబుపేట్ మండల్ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకి అండగా ఉండే ప్రభుత్వం అన్నారు. ఈ ప్రభుత్వం ద్వారా మన గ్రామాలు బాగు చేసుకోవడానికి మనమంతా అభివృద్ధిలో జీవించడానికి ఎల్లప్పుడూ తోడుగా ఉండేదే కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. మీ అందరి ఆశీర్వాదముతో దైవాశీసులతో రంజిత్ రెడ్డిని పార్లమెంటుకు పంపి తెలంగాణ రాష్ట్రంలో ఎన్నిక ఒక నిదర్శనంగా ఉండే విధంగా మీ అందరి దీవెనలు కావాలన్నారు.

అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నవాబుపేటమండలం లోని కొజ్జవన%శీ%పల్లి, కడ్చెర్ల,మాదారం గ్రామాలలో గడప గడపకు తిరిగి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తు లో కేంద్రం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధికారం చేపడితే ప్రజలు, దేశం అభివృద్ధి చెందుతారని కోరారు.

ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు ప్రభావతిఆనందం,వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి,కొండల్ యాదవ్,ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,సంజీవ్ రెడ్డి, శివ ప్రసాద్,కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి,ఎంపీటీసీ ఏగ్బాల్,మాజీ సర్పంచులు బొబ్బిలిగామ శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ సంగారెడ్డి,గోపాలకృష్ణ,ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ,కడిచర్ల, గేట్ వనంపల్లి గ్రామ అధ్యక్షులు మల్కయ్య,ప్రసాద్,సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, వేమారెడ్డి,ఆనందం,వెంకటయ్య, మణేయ్య, రవీందర్ రెడ్డి, నర్సింహా రెడ్డి,గోపాల్, నరేందర్, మల్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి, గోవర్ధన్, శ్రీనివాస్, నాగభూషణం, ఎల్లయ్య, పర్మయ్య, మహిళా నాయకులు బాలమణి, నాగమణి,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రంజిత్ రెడ్డిని గెలిపించాలని గడపగడపకి ప్రచారం

**ప్రజల నుంచి భారీ స్పందన.**

**బిఆర్ఎస్ బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలి.**

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 20 (వెలుతురు):**

శంకర్‌పల్లి మండల పరిధిలోని అలంఖాన్ గూడ గ్రామం, చిన్న రెడ్డి గూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని శనివారం రోజు సాయంత్రం గడపగడపకి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు ఇంటింటికి మిషన్ భగీరథ వాటర్ ఇచ్చామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే ప్రతి ఒక్క ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ప్రభుత్వ పాఠశాలలకు సున్నాలు వేసి మేమే కట్టించామని గొప్పలు చెప్పుకుంటున్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు రోడ్లు అన్నారు. ఎక్కడ చూసిన గుంతల మయంగా మారి ఎన్నో ప్రాణాలు పోయిన రోజులు ఉన్నాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న బాగోతాలన్నీ ప్రజలు గమనించి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఇప్పుడు జరగబోయే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి, బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. మన చేవెళ్ల గడ్డ అంటేనే కాంగ్రెస్‌కి అడ్డా. మన చేవెళ్ల గడ్డమీద ఎంపీ రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. డోర్ టు డోర్ ప్రచారంలో ప్రజల నుండి భారీ స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, మహిళా అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# మరింత అభివృద్ధికై కాంగ్రెస్‌కు ఓటు వేయండి

**శేర్లింగంపల్లి కాంగ్రెస్ నాయకులు...**

**శేర్లింగంపల్లి, వెలుతురు:**

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ లో శేరిలింగంపల్లి అబజర్వర్,టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, నియోజకవర్గ నాయకులు టి.కృష్ణ, రఘునాథ్ యాదవ్‌తో కలిసి ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి తనయుడు ఆర్యన్ రెడ్డి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు, అధ్యక్షులు, యువకులు, మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలకు కోరారు.



## రోజులు గడస్తున్న పట్టించుకొని పంచాయతీ అధికారులు...

## సమస్య పరిష్కారించడంలో అధికారులు విఫలం...

## ప్రజాధనం వృధా చేయడంపై గ్రామస్తులు ఆగ్రహం....

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్ ):**
గ్రామ పంచాయతీ,విద్యుత్ అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ వారి

### నవాబ్ పేట్ మండలం గేట్ వనంపల్లి గ్రామంలో

# పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు..

# పట్టించుకోని అధికారులు..

నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు గ్రామ ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి. వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం గేట్ వనంపల్లి గ్రామంలో ఉన్న మొత్తం 70 స్తంభాలకు గాను 52 స్తంభాలకు సుమారు నెల రోజుల నుండి వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతుండడంతో వందలాది యూనిట్లు విద్యుత్ వృథా అవుతున్నది. ప్రజాధనం వృధా అవుతుంటే సంబంధిత శాఖ అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి వీధి దీపాల సమస్యను విద్యుత్ సిబ్బంది పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు చేస్తున్నారు గ్రామస్తులు. ప్రత్యేక లైన్ లు ఆన్ఆఫ్ స్విచ్లను ఏర్పాటు చేస్తేనే ఈ సమస్యకు పరిష్కారం అవుతుందని తెలిసిన కూడా ఆన్ ఆఫ్ స్విచ్ ఏర్పాటు చేయడంలో పంచాయతీ కార్యదర్శి అలసత్వం వహిస్తున్నారనేది గేట్ వనంపల్లి గ్రామంలో పగలే వెలుగుతున్న విద్యుత్ స్తంభాలను చూస్తేనే అర్థమవుతుంది.ప్రభుత్వం నిరంతరం విద్యుత్ను అందించడానికి వేల కోట్ల వెచ్చిస్తున్నా విద్యుత్ను ఆదాచేయాల్సిన సంబంధిత అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.పంచాయతీ ఆదాయం, జనాభా మేరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగా రాత్రి పూట ఆన్ చేసి ఉదయం పూట ఆఫ్ చేయాలి.కానీ అలా జరగడం లేదు.దీంతో గ్రామ పంచాయతీకి వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి.అధికారులు స్పందించి గ్రామాలలో వీధిలైట్లకు ప్రత్యేక లైన్ ఏర్పా టు చేసి ఆన్ఆఫ్ స్విచ్లను పెట్టాలని గేట్ వనంపల్లి గ్రామప్రజలు కోరుతున్నారు.

### బిజెపి అభ్యర్థి బుర నర్సయ్య గౌడ్

# గెలుపుకై ఇంటింటి ప్రచారం

**వెలుతురు న్యూస్, రామన్నపేట:**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొమ్మాయిగూడెం గ్రామంలో 41వ బూతులో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకై ప్రచారం నిర్వహించడం జరిగింది. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బండ మధుకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు గోపగోని అశోక్ గౌడ్, శక్తి కేంద్రా ఇంచార్జ్ వీరమల్ల వీరేష్ గౌడ్, బిజెపి నాయకులు బెల్లి లింగస్వామి, సింగు శంకర్ రెడ్డి, పోల్కంపల్లి శివ, రేపాక లింగస్వామి, ఐలాపురం అశోక్ , గురుజాల మహేందర్ రెడ్డి, మచ్చ మహేశ్,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

**వెలుతురు న్యూస్, రామన్నపేట:**
మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వేడుకలు పురస్కరించుకొని వెల్లంకి గ్రామంలోని శివాలయం వద్ద చంద్రబాబు నాయుడు పేరుమీద అర్చన చేపించడం జరిగింది. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్లో జరుగుతున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇంకా చాలారోజులు అతని రాజకీయ జ్ఞానాన్ని పంచాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వుండాలని శివాలయంలో అర్చన చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు సంఘం నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పోచబోయిన నరసింహ, TNSF రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి నకరికంటి గణేష్, కర్రె మల్లేష్, తెలుగు యువత మండల నాయకులు పోచబోయిన మల్లేష్, కాంగ్రెస్ నాయకులు గంజి భాస్కర్, కందల రాజేష్ , తాటిపాముల రాజు, కుర్మ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్

## కార్యక్రమానికి వందలాది కార్యకర్తలతో టీపీసీసీ కార్యదర్శి గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి

**సిద్దిపేట టౌన్, వెలుతురు ఏప్రిల్20:**
మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి సిద్ధిపేట పట్టణం నుండి టీపీసీసీ సెక్రెటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మందలాది కార్యకర్తలతో కలిసి బయలుదేరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి ఇందిరా గాంధీ ఎంపీగా గెలిచి చరిత్ర సృష్టించరాని మళ్ళీ అదే చరిత్ర పునరావృతం అవుతుంది అని ధీమా వ్యక్తం చేసారు టీపీసీసీ అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
సారథ్యంలో తెలంగాణలో 15 ఎంపీ స్థానాలు గెలుస్తామని ఆశభావం వ్యక్తం చేసారు మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ కైవాసం చేసుకుంటమాని ధీమా వ్యక్తం చేశారు మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుంది అని మెదక్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గల్లో భారీ మెజార్టీ ఇవ్వాలని దానికోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని నాయకుల అందరు సమన్వయంతో కలిసి పనిచేసి తెలంగాణ తల్లి సోనియా గాంధీ గారికి బహుమతిగా ఇస్తామని ఆయన అన్నారు 10 సంవత్సరాల మోదీ పరిపాలనలో దేశంలో ఏలాంటి సంక్షేమం జరగలేదు అని కాంగ్రెస్ స్థాపించిన సంస్థలని మోదీ అమ్మేసి ప్రభుత్వ సంస్థలను ప్రయివేటికరణ చేసి వ్యాపారులకు దోచిపెట్టారని 10 సంవత్సరాలనుండి బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసింది అని విభజన హామీలను నెరవేర్చడంలో విఫలం అయ్యింది అని బిఆర్ఎస్

బిజెపి రెండు వేరువేరు కాదని పార్టీలు వేరు అయినా వాటి ఆత్మ ఒక్కటేనాని ఆయన అన్నారు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ రిజర్వేయార్ నిర్మాణ సమయంలో రైతులకు రావాల్సిన పరిహారం చెల్లింపు విషయంలో రైతులకు తీవ్ర అన్యాయం చేసాడని ఏ అర్హత ఉంది అని బిఆర్ఎస్ ఎంపీ టికెట్ కేటాయించారో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలని ఆయన డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రెడ్డి చందు దిలీప్ కుమార్ వెంకటరెడ్డి వీరారెడ్డి అఖిల్ గౌడ్ ప్రకాష్ రాజు విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీర హనుమాన్ విజయా యాత్ర

**వెలుతురు న్యూస్ రామన్నపేట:**
వీర హనుమాన్ విజయ యాత్రను ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించాలని హిందూ బంధువులలో ఐక్యతను పెంపొందించే విధంగా శక్తి ప్రదర్శనను గావించుటకు, రామన్నపేట పట్టణంలోని చెన్నకేశవాలయం నందు సన్నాగ సమావేశం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా నూతనంగా కార్యవర్గంలోకి, రామన్నపేట ప్రఖండా సహాయ కార్యదర్శిగా కైరం కొండ సంతోష్ కుమార్ VHP యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి శ్రీ గరిశెట్టి శేఖర్ , రామన్నపేట ప్రాఖండ అధ్యక్షులు శ్రీనివాస్ నోముల , టౌన్ అధ్యక్షులు పాండు సమక్షంలో బాధ్యతలు స్వీకరించాడు. ఈ సమావేశానికి వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మహేశ్వర చారి ఎన్నారం,సురేష్, కార్యదర్శులు మధు, బిజెపి అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, రాజ్ కుమార్, బీజేవైఎం అధ్యక్షులు జంగిలి కోటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఇంత నిర్లక్ష్యం

## తడిసిన ప్రతి ధాన్యాన్ని కటింగ్ లేకుండా కొనుగోలు చెయ్యాలనీ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మచ్చ వెణుగోపాల్ రెడ్డి డిమాండ్

**సిద్దిపేట టౌన్, వెలుతురు ఏప్రిల్20:**
మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు సిద్దిపేట పట్టణంలోని పత్తి మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి
సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో అలాగే మార్కెట్ ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడి వెంటనే రైతులకు న్యాయం జరపాలని కోరగా
అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సంచిలో నింపిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తడిసిన ధాన్యాన్ని ఆరాక కొనుగోలు చేస్తామని తెలిపారు
అనంతరం మీడియాతో మాట్లాడుతూ వారం రోజుల కిందట సెలెక్ట్ అయినా ధాన్యాన్ని కూడా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తిన పాపాన పోలేదని గత పదేండ్లలో బిఆర్ఎస్ పార్టీ రైతు ప్రభుత్వం తడిసిన ప్రతి గింజనీ కొన్నదనీ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ గారు రైతులను కంటికి రెప్పలా కపడుకున్నాడని ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే తడిసిన ప్రతి ధాన్యాన్ని కటింగ్ లేకుండా కొనుగోలు చెయ్యాలనీ బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందనీ ఆయన తెలిపారు నాలుగు రోజుల క్రితమే వాతావరణ శాఖ వర్షాలు ఉన్నాయని తెలిపింది అయిన కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందనీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం యెట్లా అయితే తడిసిన ప్రతి గింజని కొన్నదో అలాగే ఇప్పుడున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కోణాలని బిఆర్ఏస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ధరిపల్లి శ్రీనివాస్ పోశంగారి సత్యం రెడ్డి పార్టీ నాయకులు బత్తుల ఆకాష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు

**వెలుతురు న్యూస్ రామన్నపేట:**
మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి

పోషబోయిన మల్లేశం ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, గోరిగే నరసింహ, దోమల సతీష్, ఎండి అమీర్, నాయకులు కన్నెబోయిన బలరాం, బండెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, సాల్వేర్ అశోక్, పున్న వెంకటేశం, ఎస్.కె చాంద్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి, జడ సంతోష్, ఎండి ఇనాయత్, బొడ్డు అల్లయ్య, మిర్యాల మల్లేశం, బాలగోని శివ, లవణం రాము, రామిని లక్ష్మణ్, ఎండి కాదిర్, కోళ్ల స్వామి, బండెల యాదయ్య, సల్ల సత్య, ప్రకాష్ కోనూరు, శ్రీనివాస్, బొడ్డుపల్లి రాజు, బండ శ్రీనివాసరెడ్డి, పైళ్ల ప్రతాపరెడ్డి, గర్దాస్ విక్రమ్, బుర్ర శ్రీశైలం, బాసని రాజు, కల్లూరి నరేష్, నల్ల సైదులు, గట్టు శేఖర్, మోటి రవీందర్, వర్కల మొగులయ్య, గాదె రాము, గంగుల రాఘవరెడ్డి, కర్రి శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ సీతారాముల ఆశీస్సులతో గ్రామం సుబిక్షంగా వుండాలి

**-అనగోని పర్షరాములు గౌడ్**

**నంగునూర్ మండలం, వెలుతురు ఎప్రిల్20:**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది భక్తుల శ్రీరామ నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది రామాలయ నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీరాముడు సీతమ్మల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది మంగళవాయిద్యాలు వేద మంత్రోచ్ఛరణలు భక్తుల జయజయ ధ్వనాల మధ్య అభిజిత్ లగ్నంలో జానకీ మాత శిరస్సున శ్రీరామచంద్రమూర్తి జీలకర్ర బెల్లం ఉంచారు.

అనంతరం అమ్మవారి మెడలో స్వామివారు మాంగల్య ధారణ చేశారు. రామయ్య పెళ్లిని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చారు భక్తులు సీతారాముల పాదాలపై తలంబ్రాలు వేసి ఆశీర్వాదాలు పొందారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని విధాలుగా అరేంజ్మెంట్స్ చేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు తదితరులున్నారు

# జూన్ 1 వరకు ఎగ్జిట్ పోల్స్ నిషేధం

**జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**జహీరాబాద్, 20 ఏప్రిల్, వెలుతురు :**
ఈనెల 19 నుండి జూన్ 1 సాయంత్రం ఆరున్నర గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ ను జాతీయ ఎన్నికల సంఘం నిషేధించినట్లు జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన పత్రికల్లో ప్రచురించిన టీవీ , ఇతర ప్రసార మాధ్యమాలలో ప్రసారం చేసిన సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. నిబంధనలకు లోబడి జూన్ 1 సాయంత్రం 6:30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ ఎవరు నిర్వహించవద్దని తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన వారిపై ప్రజాప్రాతినిధ్య చట్టం 1951, సెక్షన్ 126 (A) ప్రకారం శిక్షార్హులని తెలిపారు.

## హనుమాన్ శోభాయాత్ర కరపత్రం ఆవిష్కరణ..

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మహావీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర కరపత్రాలను శ్రీ శంకరానంద స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం వద్ద ఆవిష్కరించడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 23న ఉదయం 4గంటలకు గ్రామంలో హనుమాన్ దేవాలయాలలో అభిషేకాలు పూజా కార్యక్రమాల

అనంతరం అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం నుండి 7 గంటలకు హనుమాన్ విగ్రహ రథోత్సవ ర్యాలీ నారాయణపురం పురవీధుల గుండా ఉంటుందని తెలిపారు.హిందువుల ఐక్యత కోసం నిర్వహించే ఈ శోభాయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు,వీర హనుమాన్ భక్త బృందం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఫలితాల్లో సత్తా చాటిన ఫలక్నామ కాలనీ విద్యార్థులు

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన టీజీ సెట్ గురుకులం 2024 ఫలితాల్లో నారాయణపురం మండల కేంద్రంలోని ఫలక్నామ కాలనీకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఎస్.కె ఆఫియా చౌటుప్పల్ గురుకులం, చిలువేరు సిరివెన్నెల తూప్రాన్ పేట గురుకులం, చెలివేరు వరుణ్ , బోల్ల సాయి రక్షిత్, చిలువేరు నిహాల్ సర్వేలు గురుకులం, చిలువేరు

యాదర్శి సింహ మునుగోడు గురుకులం లో సీట్లు సాధించారు. ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థిని విద్యార్థులకు కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే పాషా, చిలువేరు శంకర్, సింగం కృష్ణ, బాకారం శీను, చిలివేలు రమేష్, చిలువేరు నరేందర్, చిలువేరు శివ, షేక్ హర్షద్ పాల్గొన్నారు.

### బీజేవైఎం మునుగోడు నియోజకవర్గ
## అసెంబ్లీ కన్వీనర్‌గా రాపర్తి ప్రదీప్ గౌడ్

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**

భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ గా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రాపర్తి ప్రదీప్ గౌడ్ ని నియమిస్తూ నియామక పత్రం అందచేసిన నల్గొండ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు వంగూరి రాఖీ ఈ సందర్భంగా రాపర్తి ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ నాకు ఈ బాధ్యత రావడానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి , మునుగోడు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడెల బిక్షం గౌడ్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కరి రాజు , బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ ,నల్గొండ,యాదాద్రి భువనగిరి బీజేవైఎం అధ్యక్షులు వంగూరి రాఖీ , పట్నం కపిల్ , సంస్థాన్ నారాయణపూర్ మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ , యాదాద్రి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ నామీద నమ్మకం తో నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహిస్తానని, నరేంద్ర మోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి చేరవేసి కేంద్రంలో మళ్లీ బిజెపి సర్కార్ ఏర్పడే విధంగా నా వంతు కృషి చేస్తాను అని అన్నారు.

### బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన
## కొత్తపల్లి నాయకులు, కార్యకర్తలు

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన : కాట శ్రీనివాస్ గౌడ్**

**గుమ్మడిదల వెలుతురు ఏప్రిల్ 20:**
గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సూరారం మహేష్ గారు వారి

బృందం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారి సమక్షంలో పార్టీ లో చేరారు.

**పటాన్ చెరు వెలుతురు ఏప్రిల్ 20:**

**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మెదక్ జిల్లా కు విచ్చేసిన సందర్భంగా వారికి స్వాగతం పలుకుతూ సన్మానించిన పటాన్ చెరు నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్**

### దివ్యాంగులకు దివ్యాంగ స్వచ్ఛంద సంస్థ
## స్వయం ఉపాధి కొరకు చేయూత

**ఘట్‌కేసర్, మండలం వెలుతురు ఏప్రిల్ 20:**
ఉభయ తెలుగు రాష్ట్రాలలో నిస్సహాయ స్థితిలో ఉన్న వికలాంగులకు స్వయం ఉపాధి కల్పించి ,చేయూత ఇవ్వాలనే ఏకైక లక్ష్యంగా ఏర్పడిన స్వచ్ఛంద సేవాసంస్థ "దివ్యాం గ సేవ ట్రస్టు" సంస్థ. శనివారం రోజున ప్రవాస భారతీయులైన సుజి నారాయణ,నాని గారి కుటుంబ సభ్యులు లక్షా యాభై వేల రూపాయల వ్యయంతో మేడ్చల్ జిల్లా, ఘటకేశర్ మండలం, ఘటకేశర్ టౌన్ లో దివ్యాంగుడైన క్రాంతి కుమార్ కి స్వయం ఉపాధి లో భాగంగా కిరాణా షాపు ని పెట్టించడం జరిగింది. ఈ షాపు ని సంస్థ ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త డా.రఘు ఆరికపూడి చేతుల మీదగా ఈ రోజున ప్రారంభించడం జరిగింది. హోటల్ లో వంట మనిషి గా పనిచేస్తున్న సమయంలో షుగర్ వ్యాది కి లోనై కాలు సెప్టిక్ అవడంతో కుడి కాలు ని తీసివేయడం జరిగింది.
ఆ నేపధ్యంలో ఉద్యోగం కోల్పోయి దుర్భర మైన జీవితం గడుపుతూ ఇద్దరు అమ్మాయిలను చదివించుకుంటూ వున్న క్రాంతి కుమార్ గారి దీన గాధ ను తెలుసుకుని వారి కి స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఈ రోజు నా దివ్యాంగ సేవ ట్రస్టు నుండి కిరాణా షాపు ని పెట్టించడం జరిగింది. దివ్యాంగులుగా వుండి ఉపాధి లేక బతుకులు వెళ్లదీస్తున్న వారికి దివ్యంగ సేవ ట్రస్టు ఎందరో చీకటి జీవితాలకు వెలుగులు అందిస్తున్నదని , దివ్యాంగుల కుటుంబాలకు ఉపాది కల్పించడం ద్వారా వారు స్వయం కృషి తో ఎదగడానికి అవకాశం కలగడం తో పాటు, కుటుంబానికి కూడ వారు అండగా వుంటారని భావించి, సాయం అందించడం జరిగిందని సంస్థ సమన్వయకర్త డా.రఘు ఆరికపూడి తెలియజేశారు. సంస్థ ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహం కోట గారి ఆలోచనని , రెండు తెలుగు రాష్ట్రాలలో కార్యరూపంలో వుంచడానికి మా వంతు గా కృషి చేస్తున్నామని తెలియజేశారు రఘు ఆరికపూడి . ఈ కార్యక్రమంలో సంస్థ

ప్రతినిధి దయ్యాల మహేష్ , మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ వెలుతురు న్యూస్:**
టిడిపి పార్లమెంట్ కార్యాలయం మహబూబాబాద్‌లో కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు మహబూబా బాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు "74వ జన్మదిన వేడుకల"ను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి బాబుకి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం పట్టణంలోని శ్రీ రామాలయంలో చంద్ర బాబు నాయుడు నిండు నూరేళ్ళ సుకసంతోషాలతో ఉండాలని ,రాబోయే ఎన్నికల్లో జయబెరి మెగించి తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రార్థించారు. తరువాత స్థానిక ప్రభుత్వ హస్పటల్ లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణి చేసారు.
ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు దేశం గర్వించదగ్గ విజన్ గల నాయకుడని వారు ముఖ్యమంత్రి అహయంలోనే హైదరాబాద్ లో హైటెక్ సిటీ ఎర్పాటు చెసి ఎంతోమంది యువకులకు

ఉపాదిఅవకాశాలు కల్పించారని, గ్రామాల్లో మహిళలకు డ్రాక్రా గ్రూప్ లు, జన్మభూమి, ప్రజల వద్దకు పాలన,సి.సి రోడ్డు లు,పాఠశాలల నిర్మాణాల లాంటి కారిక్రమాలతో ప్రజల గుండెల్లో నిలిచి పోయారు.
ఈ కార్యక్రమంలో పిట్టల రాము పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు ,ప్రెమ్ చంద్ వ్యాస్ పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి,రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి, MPTC కోండపల్లి రామచంద్రమ్మ, హరికిషన్ మండల పార్టీ అధ్యక్షులు మహ.బాద్, కోటేశ్వర్ రావు మండల పార్టీ అధ్యక్షులు బయ్యారం,రాంరెడ్డి పార్లమెంట్ రైతు కార్యదర్శి,ఎల్లయ్య SC cell పార్లమెంట్ అధ్యక్షులు,రాజేశ్ పార్లమెంట్ IT అధ్యక్షుడు, బాలు పట్టణ ST cell అధ్యక్షుడు,బాబు గారి అభిమాని కట్ల వెంకన్న, ఇమరాన్ మైనారిటి నాయకుడు,బద్రు, T.మల్సూర్ ,బుల్లితదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జెండా పట్టుకుని ప్రచారం చేస్తున్న సగరపు దుర్గయ్య

**సూర్యాపేట, వెలుతురు ఏప్రిల్ 20:**
కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు సగరపు దుర్గయ్య జెండా పట్టుకుని ప్రచారం నిర్వహించారు.నల్గొండ ఎంపి అభ్యర్థి రఘువీర రెడ్డి దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారు.
గత ఎన్నో దశాబ్దాల నుండి సూర్యాపేట ప్రాంత ప్రజలకు అత్యంత సన్నిహితంగా, మాజి ఎంపి, సుదీర్ఘ అనుబంధం కలిగి వుండడం తన అద్రష్టమని అన్నారు. నల్గొండ పార్ల మెంట్ అభివృద్ధి, రహదారులు అభివృద్ధి చేశానని చెప్పారు. పార్లమెంటు లో మీ ప్రతినిధిగా పేరు తెచ్చుకున్న విషయం మీకు తెలుసని అన్నారు నల్గొండ ఎంపి అభ్యర్థిగా రఘువూర్ రెడ్డిని భారీ మెజారిటీతో ఎంపిగా గెలిపించాలని అన్నారు.
రాష్ట్రంలో, దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నా రని చెప్పారు మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ డిప్రెసన్ లో మాట్లాడుతున్నారని, బిఆర్ ఎస్ పార్టీ కి ఒక్క సీటు కూడా రాదని, పార్టీ మనుగడ కూడ కష్టమే అన్నారు. కెసిఆర్ మాటలను ఖండిస్తున్నామని, బిఆర్ఎస్ నుండి 20 మంది ఎమ్మెల్యే లు కాంగ్రెస్ లో చేరబోతున్నారని చెప్పారు. బిఆర్ ఎస్ పార్టి పనయిపోయిందని, ఈ ఎన్నికల బిజెపి, కాంగ్రెస్ ల మద్య జరగబోతుందని తెలిపారు. బిజెపి నాయకులు తెలంగాణ లో ఎంట్రీ కావడానికి రకరకాలుగా ప్రయత్నం చేస్తున్నారని, బిజెపి పార్టీ దేశాన్ని మతపరంగా విభజన చేస్తుందని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పారు కాని 2023 వరకు కూడ జరగలేదని చెప్పారు ఎంఎస్ పి కి

చట్టబద్దత ఇస్తామని చెప్పారు కాని ఇవ్వలేదని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రాలేదు, బయ్యారం ఉక్కు కర్మాగారం రాలేదని చెప్పారు. పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమి మెజారిటీ సీట్లలో గెలిచి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని మంత్రి చెప్పారు. నల్గొండ ఎంపి అభ్యర్థి రఘువీరా రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని, ప్రతి బూత్ లో మెజారిటీ తీసుకుని రావడానికి కష్టపడి పనిచేయాలని, స్వల్ప మెజారిటీతో సూర్యాపేట అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోవడం జరిగిందని, కాని ఎంపి ఎన్నికలలో భారి మెజారిటీతో గెలిపిద్దామని చెప్పారు.
. బిఆర్ ఎస్, బిజెపి లను చిత్తు చిత్తుగా ఓడించాలని మనవి చేశారు. గ్రామాలలో, మున్సిపల్ వార్డులలో అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా పనిచేయాలని అన్నారు

### 40 వేల మెజారిటీ తీసుకుని రావాలి

ఈ ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకమైన ఎన్నికలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర రెడ్డి కి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్నారు. రఘు వీరారెడ్డి ఎంపి కావడం ఖాయమని చెప్పారు. త్వరలోనే గ్రామ పంచాయతీ , ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు రాబోతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను అమలు చేస్తుందని, ప్రతి నియోజకవర్గం లో 3500 ఇండ్లు కట్టించి ఇస్తామని అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు వేసి,వారి ద్వారా ప్రభుత్వ పధకాల అమలు చేస్తామని అన్నారు. యువకుడు, ఉత్సాహవంతుడు అయిన రఘువీర రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.

వీరికి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ గారు పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారు.

## జనం జనం జనం కాంగ్రెస్‌కై జనం

**కాంగ్రెస్‌కు జై .. బిఆర్ఎస్‌కు బాయ్ బాయ్**
**బీఆర్ఎస్ పార్టీని వీడిన తాటికోలు గ్రామస్తులు**
**బాలునాయక్ నాయకత్వాన్ని బలపరుస్తామంటూ**
**నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గారిని గెలుపు కోసం తమ వంతు పని చేస్తామంటూ**
**ముందుకు వచ్చిన గ్రామ కార్యకర్తలు నాయకులు క్యాడర్**

**దేవరకొండ వెలుతురు ఏప్రిల్ 20:**
కాంగ్రెస్ కు జై అంటూ బీఆర్ఎస్ కు బై బై అంటూ దేవరకొండ మండలంలోని తాటికోలు గ్రామ పంచాయితీ పరిధిలోని 200 కుటుంబాలు సుమారు 500 మంది ముక్తకంఠంతో కాంగ్రెస్ కే పనిచేస్తామంటూ మాజీ సర్పంచ్ శ్రీమతి జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ ,రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మహిళా అధ్యక్షురాలు, టిపిసిసి క్యాంపెనింగ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ,భారత్ జోడోయాత్రి ,యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ, జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ గారు ఆధ్వర్యంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ గారి ఆదేశాల మేరకు శనివారం 200 కుటుంబాలు 500 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

## ఏప్రిల్ 22న తెలంగాణ ఇంటర్ ఫలితాలు

**హైదరాబాద్,ఏప్రిల్20వెలుతురు:** ఏపీ, తెలంగాణల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు ఒకట్రెండు రోజుల తేడాతో జరిగాయి. ఏపీలో

ఫలితాలు వెలువడి పదిరోజులు కావస్తున్నా.. తెలంగాణలో మాత్రం ఇంటర్ ఫలితాలు ఇంకా వెల్లడి కాలేదు. ఫలితాలను విడుదల చేసేందుకు ఎన్నికల కోడ్ అడ్డం వస్తుందని భావించిన విద్యాశాఖ అధికారులు.. ఈసీ అనుమతితోనే ఫలితాలను ప్రకటించనున్నారు. ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ ఇప్పటికే పూర్తవ్వగా.. టెక్నికల్ గా ఇంకేవైనా లొసుగులున్నాయా అని పరిశీలిస్తున్నారు. ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలతో పాటు.. ఇంటర్ ఒకేషనల్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలను కూడా త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 9 లక్షల 22 వేల 520 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరవ్వగా.. 4 లక్షల 78 వేల 527 మంది విద్యార్థులు ఫస్టియర్ పరీక్షలు రాశారు. మరో 4 లక్షల మందికిపైగా విద్యార్థులు సెకండియర్ పరీక్షలు రాశారు. ఏప్రిల్ 22వ తేదీన తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## హైదరాబాద్‌లో వాతావరణం
## ఒక్కసారిగా చల్లబడింది

**హైదరాబాద్,ఏప్రిల్20వెలుతురు:**

హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఒక్కసారి వాతావరణం మారిపోయి సల్లటి మేఘాలు కమ్ముకున్నాయి. ఉదయం 7 గంటల నుంచే చల్లని గాలులు వీస్తుండటంతో వడగాల్పులతో సతమతమవుతున్న నగర ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఏప్రిల్ 20 నుంచి 26 వరకు ఆరు రోజుల వరకు ఉరుములు, మెరుపులతో వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడన ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. విదర్భ నుంచి కర్ణాటక మీదుగా ద్రోణి కొనసాగుతుందనీ తెలంగాణపై ద్రోణి ప్రభావం బలంగా ఉందని అన్నారు. రాగల ఆరు రోజులు హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డిలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయి. ఇంకొన్ని ప్రాంతాల్లో వడగళ్లవాన పడే అవకాశం కూడా ఉందని సూచించింది ఐఎండీ.

## అన్ని స్థానాల్లో మహాగత్ బంధన్ విజయం సాధిస్తుంది
### సంచలన వ్యాఖ్యలు చేసిన తేజస్వీ యాదవ్

**బీహార్,ఏప్రిల్20, వెలుతురు:** లోక్ సభ ఎన్నికల మొదటి దశ ముగిసిన తరువాత రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) నాయకుడు తేజస్వీ యాదవ్ పలు వ్యాఖ్యలు చేశారు. బీజేపీ '400 పార్' సినిమా మొదటి రోజే ఫ్లాప్ అయ్యిందని ఆయన అన్నారు. ప్రముఖ జాతీయ మీడియా చానెల్ తో ఆయన మాట్లాడుతూ బీజేపీని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు అవి వైరల్ గా మారాయి. లోక్ సభ ఎన్నికల్లో బీహార్ ప్రజలు షాకింగ్ రిజల్ట్ ఇస్తారన్నారు. మొదటి దశలో నిర్వహించిన అన్ని స్థానాల్లో మహాగత్ బంధన్ విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ '400 పార్' సినిమా మొదటి రోజే ఫ్లాప్ అయ్యిందని యాదవ్ ఎద్దేవా చేశారు. బీహార్ ప్రజలు షాకింగ్ రిజల్ట్ ఇవ్వబోతున్నారని తాను చాలాసార్లు చెప్పానన్నారు. బీహార్ ప్రజల కోసం బీజేపీ ఏమీ చేయలేదన్నారు. 2014, 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మోడీ ప్రభుత్వం నెరవేర్చలేదని, అందుకే ప్రజలు బీజేపీ పట్ల విసిగిపోయారన్నారు. బీహార్ లో నిరుద్యోగం అనేది పెద్ద సమస్య అని, అదేవిధంగా ప్రజలకు పనులు దొరుకక ఇతర ప్రాంతాలకు వలసవెళ్తున్నారని.. వరదల వల్ల కూడా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తేజస్వీ యాదవ్ అన్నారు. అందుకే బీహార్ ప్రజలు బీజేపీకి ఓటు వేయరని, దీంతో బీజేపీ బాధపడుతుందని యాదవ్ జోస్యం చెప్పారు.

## భారత్-పాక్ సరిహద్దులో
## చైనా డ్రోన్ కలకలం

న్యూఢిల్లీ,ఏప్రిల్20వెలుతురు: పంజాబ్‌లోని భారత్-పాక్ సరిహద్దు వద్ద చైనా డ్రోన్ కనిపించి కలకలం రేపింది. అమృత్‌సర్ జిల్లాలో 500 గ్రాముల హెరాయిన్‌తో కనిపించిన ఈ డ్రోన్‌ను బీఎస్ఎఫ్ అధికారులు సీజ్ చేశారు. మాదక ద్రవ్యాల సరఫరాపై సమాచారం అందుకున్న బీఎస్ఎఫ్ అనుమానిత ప్రదేశాల్లో గాలించగా నిన్న సాయంత్రం 4.45 గంటల సమయంలో డ్రగ్ ప్యాకెట్‌తో ఉన్న ఈ డ్రోన్ కనిపించింది. డ్రోన్‌కు డ్రగ్ ప్యాకెట్, టార్చ్‌లైట్‌ను టేపుతో చుట్టారని అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న డ్రోన్ చైనా తయారీ 'డీజేఐ మావిక్ 3 క్లాసిక్' అనీ భారత్-పాక్ సరిహద్దులో డ్రోన్లతో డ్రగ్స్ రవాణా చేసే కుట్రకు పాకిస్తాన్ పాల్పడుతోందని తెలిపారు. సరిహద్దు వద్ద డ్రోన్ల ద్వారా పాకిస్థాన్ దొడ్డిదారిన డ్రగ్స్ అక్రమ రవాణాకు తెగబడుతోంది . గతంలో కూడా భారీ ఎత్తున డ్రగ్స్‌ను భారత సరిహద్దు భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఫిబ్రవరి 1వ తేదీన 2.6 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంది %దీఖీ% సిబ్బంది. సరిహద్దు ప్రాంతంలో డ్రోన్ నుంచి ఈ పార్సిల్‌ను కింద పడేసినట్లు అధికారులు తెలిపారు. చైనా డ్రోన్‌ను గుర్తించిన %దీఖీ% సిబ్బంది దాన్ని కాల్చివేశారు.

## పాక్‌కు షాక్ ఇచ్చిన అమెరికా..
### పాక్‌కు సాయం చేసిన కంపెనీలపై నిషేధం

**న్యూఢిల్లీ,ఏప్రిల్20వెలుతురు:**

పాకిస్తాన్‌కు బాలిస్టిక్ క్షిపణి విడిభాగాలను అందించినందుకుగాను చైనాకు చెందిన కంపెనీలపై అగ్రరాజ్యం అమెరికా గట్టిగానే బదులిచ్చింది. పాక్ కు సాయం చేసినందుకుగాను ఆయా కంపెనీలను బ్యాన్ చేస్తున్నట్లు నిర్ణయం తీసుకుంది. మూడు చైనా కంపెనీలను, ఓ బెలారస్ కంపనీపై అమిరికా నిషేధం విధించింది. పాకిస్తాన్ కు బాలిస్టిక్ క్షిపణి విడిభాగాలను ఆయా కంపెనీలు అదించినందుకు గాను బ్యాన్ చేస్తున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ వెల్లడించారు. చైనాకు చెందిన లాంగ్ డే టెక్నాలజీ డెవలప్ మెంట్ కీ, టియాంజిన్ క్రియేటివ్ సోర్స్ ఇంటర్నేషనల్ ట్రేడ్, గ్రాన్ పెక్ట్ కంపెనీ లిమిటెడ్ కంపెనీలను అమెరికా నిషేధించింది. వీటితో పాటుగా మిన్స్క్ వీల్ ట్రాక్టర్ ప్లాంట్ కంపెనీ ఆఫ్ బెలారస్ ను కూడా అగ్రరాజ్యం నిషేధించింది.

## బీఆర్ఎస్ ఆఫీస్ నుంచే అంతా జరిగింది..
### జైలు నుంచి సుఖేష్ చంద్రశేఖర్ మరో లేఖ

**హైదరాబాద్,ఏప్రిల్20వెలుతురు:** మండోలి జైలు నుంచి సుఖేష్ చంద్రశేఖర్ మరో లేఖ రాశాడు. గతంలో జరిగిన నెయ్యి డబ్బాల వ్యవహారంపై

లేఖలో పేర్కొన్నాడు. అరవింద్ కేజ్రీవాల్, కవిత, సత్యేంద్ర జైన్ ల గురించి కూడా అందులో ప్రస్తావిస్తూ కేంద్ర హోంమంత్రికి లేఖ ద్వారా ఫిర్యాదు చేశాడు. నెయ్యి కోడ్ లాంగ్వేజ్ ద్వారానే ముడుపులు చేతులు మారాయని లేఖలో ప్రస్తావించాడు. అయితే, నగదు సేకరణ మొత్తం హైదరాబాద్ లోని బీఆర్ఎస్ కార్యాలయం నుంచి జరిగిందని, కవిత సహకారంతోనే ఈ వ్యవహారమంతా జరిగిందని, ఇందుకు సంబంధించిన అతని వద్ద ఆధారాలు ఉన్నాయంటూ సుఖేష్ తెలిపాడు. కవిత, అరవింద్ కేజ్రీవాల్, సత్యేంద్ర జైన్, తన మధ్య జరిగిన వాట్సాప్ చాట్ కు సంబంధించి కొన్ని స్క్రీన్ షాట్లను మీకు జత చేసి పంపిస్తున్నానంటూ హోం శాఖకు రాసిన లేఖలో సుఖేష్ చంద్రశేఖర్ పేర్కొన్నాడు.

కవిత ప్రస్తుతం కస్టడీలో ఉన్న నేపథ్యంలో ఈ స్క్రీన్ షాట్లను జతపరుస్తున్నానన్న సుఖేష్ చంద్రశేఖర్.. అరవింద్ కేజ్రీవాల్, సత్యేంద్ర జైన్ నేతృత్వంలోని ఆప్ సిండికేట్‌కు సంబంధించి తన దగ్గర ఉన్న పూర్తి సాక్ష్యాలతో తన సహకారాన్ని అందిస్తానంటూ సుఖేష్ చంద్రశేఖర్ లేఖలో ప్రస్తావించాడు.

# డీకే అరుణమ్మని భారీ మెజార్టీతో గెలిపించాలి.

**ప్రతి బూతు అధ్యక్షులు ఇంటింటికి ప్రచారం నిర్వహించాలి.**

**కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి పథకాలు కరపత్రాల ద్వారా ఇంటింటికి చేయాలి.**

**బొక్క బాల్ రెడ్డి బిజెపి మక్తల్ అసెంబ్లీ ప్రబారి**

**మక్తల్ అసెంబ్లీ వెలుతురు ఏప్రిల్ 20:**

శనివారం రోజున మక్తల్ అసెంబ్లీ మహబూబ్ నగర్ పార్లమెంట్ లో మండల సమావేశాలు నర్వ మండల్, ఊట్కూర్ మండల్, మరియు మాగనూరు మండలం సమావేశాలు నిర్వహించడం జరిగింది, బొక్క బాల్ రెడ్డి మక్తల్ అసెంబ్లీ ప్రబారి గారు మాట్లాడుతూ పోలింగ్ బూత్ ప్రెసిడెంట్ ల సమావేశం డీకే అరుణమ్మని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి బూతు అధ్యక్షులు ఇంటింటికి ప్రచారం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి పథకాలు కరపత్రాల ద్వారా ఇంటింటికి చేరవేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈకార్యక్రమంలో కర్ణ స్వామి అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బలరామరెడ్డి ఎంపిటిసి సత్యం జిల్లా సెక్రెటరీ రవీందర్ రెడ్డి రమేష్, ఊటుకూరు మండల అధ్యక్షులు భరత్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నారాయణ మాగనూరు మండల అధ్యక్షులు విద్యాసాగర్ రావు కనకరాజు మరియు బిజెపి మూడు మండలాల పోలింగ్ బూత్ ప్రెసిడెంట్లు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ రోడ్ షో

**మెదక్ వెలుతురు ఏప్రిల్ 20:**

శనివారం రోజున మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు గారు నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా భారీ రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గారు, కొండ సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, డిసిసి ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్చెరు అసెంబ్లీ కోఆర్డినేటర్ శ్యామ్ గౌడ్, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గార్లు పాల్గొని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## కాలేజీ హాస్టల్‌లో కుప్పకూలి ఇంజనీరింగ్ విద్యార్థి మృతి..!

**హైదరాబాద్,ఏప్రిల్20 వెలుతురు:**

నేటి యువ భారతం గుండె దడతో అల్లాడుతోంది. ఒకప్పుడు గుండెపోటు 50 ఏళ్ల పైబడిన వారిలో వచ్చేది. కానీ.. ఇప్పుడు పాతికేళ్లలోపు వాళ్లను కూడా గుండెపోటు మృత్యు ఒడిలోకి చేరుస్తోంది. ఉరుకుల పరుగుల జీవితంలో తీరిక లేకుండా గడుపుతున్న జీవనశైలి యువ హృదయాల్లో చిచ్చుపెడుతోంది. యుక్త వయసులో గుండె సంబంధిత సమస్యలతో ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగిస్తోంది.

నిలబడ్డవాళ్లు సడెన్‌గా కుప్పకూలిపోతున్నారు. ఏమైందో ఆరాతీసే లోపే తుదిశ్వాస విడుస్తున్నారు. గుండెపోటు కారణంగా అకాల మరణాలు ఇటీవల అధికమయ్యాయి. 20 ఏళ్లకే ఓ ఇంజనీరింగ్ విద్యార్థి గుండె ఆగింది. గుండెలో నొప్పితో హాస్టల్లో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఆ యువకుడిని తోటి విద్యార్థులు గమనించి, ఆస్పత్రికి తరలిస్తుండగా దారిలోని కన్నుమూశాడు. ఈ విషాదకర ఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి శేరిగూడలోని శ్రీదత్త కాలేజీ హాస్టల్‌లో జరిగింది.నల్గొండ జిల్లా కొండ మల్లేపల్లి మండలం గుమ్మడవెల్లి దేవరోని తండాకు చెందిన ఇస్లావత్ సిద్దు (20) శేరిగూడలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటూ శ్రీదత్త ఇంజినీరింగ్ కాలేజీలో డిప్లమా EEE మూడవ సంవత్సరం చదువుతున్నాడు. అయితే, మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో స్నేహితులతో కలిసి ఉండగా సిద్దు గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. వెంటనే అప్రమత్తమైన తోటి విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది సిద్దును హుటాహుటిన సమీప ఆస్పత్రికి తరలించారు. కానీ ఆస్పత్రికి వెళ్లే దారిలోనే సిద్దు కన్నుమూశాడు. చేతికందిన కొడుకు కళ్ళ ముందు విగతజీవిగా కనిపించడంతో సిద్దు తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు.

## మే 10నుంచి చార్ ధామ్ యాత్ర మొదలు..

**కేదార్‌నాథ్,ఏప్రిల్20వెలుతురు:**

ఈ సంవత్సరం అంటే 2024 చార్ ధామ్ యాత్ర (గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్) మే 10 నుంచి ప్రారంభమవుతుంది. హిందూ మతంలో చార్‌ధామ్ యాత్ర విశ్వాసంతో అనుసంధానించబడి ఉంది. దీంతో చార్‌ధామ్‌ను సందర్శించడానికి భారీ సంఖ్యలో భక్తులు వస్తుంటారు. కొందరు వ్యక్తులు చార్‌ధామ్‌ను స్వయంగా సందర్శించాలని కోరుకుంటారు. చాలామంది తమ వృద్ధ తల్లిదండ్రులను చార్‌ధామ్ తీర్థయాత్రకు తీసుకుని వెళ్లాలని కోరుకుంటారు. ఈ సంవత్సరం చార్‌ధామ్ యాత్రను ప్లాన్ చేస్తుంటే, ప్రయాణం మొదటి రోజు నుంచి దర్శనం వరకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందుగానే కొన్ని సన్నాహాలు చేసుకోవడం ముఖ్యం. హిందూ మతంలో చార్‌ధామ్ యాత్ర చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. జీవితంలో ఒక్కసారైనా తప్పనిసరిగా చార్‌ధామ్ యాత్ర చేయాలని భావిస్తారు. రింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది భోపాల్ నుంచి ప్రారంభమవుతుంది. ఈ 12 రోజుల టూర్ ప్యాకేజీలో భక్తులు గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లను మాత్రమే కాకుండా బార్‌కోట్, జాంకిచట్టి, ఉత్తరకాశీ, గుప్తేశ్వర్, సోన్‌ప్రయాగ్, హరిద్వార్‌లను కూడా సందర్శించ వచ్చు. ఈ టూర్ ప్యాకేజీలో సందర్శనాతో పాటు, ఆహారం, వసతి ఏర్పాట్లు కూడా ఉన్నాయి. ఈ టూర్ ప్యాకేజీలో ఒక్కొక్కరికి రూ.95,150, ఇద్దరు వ్యక్తులుంటే రూ.62,950, ముగ్గురు ఉంటే రూ.56850 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. 5 నుంచి 11 ఏళ్లలోపు పిల్లలకు రూ.38,650. అదే వయస్సులో ఉన్న పిల్లలకు బెడ్ లేని వారి ఛార్జీ రూ.28900గా నిర్ణయించారు. ఎవరైనా ఈ టూర్ ప్యాకేజీలో బుక్ చేసుకోవాలనుకుంటే %Irctc టూరిజం' సైట్‌ని సందర్శించడం ద్వారా ఈ ప్యాకేజీని బుక్ చేసుకోవచ్చు. చార్‌ధామ్ యాత్ర చేయాలనుకునేవారు తప్పని సరిగా బయోమెట్రిక్ నమోదు చేసుకోవాలి. ఇలా చేయడం తప్పనిసరి. కనుక మీరు ముందుగానే నమోదు చేసుకోవాలి. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని డెహ్రాడూన్ స్మార్ట్ పోర్టల్ నుంచి పొందవచ్చు. రిజిస్ట్రేషన్లు వేగంగా జరుగుతున్నాయి. చార్‌ధామ్ యాత్ర కోసం సామాన్లు ప్యాకింగ్ చేసేటప్పుడు.. వెచ్చని బట్టలు, రెయిన్ కోట్ వంటి వస్తువులను ప్యాకింగ్ చేసేటప్పుడు, గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఎటువంటి పత్రాన్ని వదిలివేయకూడదు. ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ముఖ్యమైన కార్డులను మీ వద్ద ఉంచుకోండి. చార్‌ధామ్ యాత్రను ప్రారంభించడానికి మీ నగరం లేదా గ్రామం నుంచి రైలు, విమాన లేదా రోడ్డు మార్గంలో డెహ్రాడూన్, రిషికేశ్, హరిద్వార్‌లకు చేరుకోవచ్చు.

దీని తరువాత అక్కడ నుంచి టాక్సీలు, ప్రైవేట్ బస్సులు మొదలైనవి తీసుకోవచ్చు. అయితే సహస్రధార హెలిప్యాడ్ (డెహ్రాడూన్ నుంచి ఖర్సాలీ), గుప్తకాశీ హెలిప్యాడ్ (కేదార్నాథ్, బద్రీనాథ్). దీని కోసం మీరు IRCTC ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ కూడా చేసుకోవచ్చు. హెలీ సర్వీసుల ఛార్జీలు కూడా 5 శాతం పెరిగినట్లు సమాచారం.

## ఘనంగా వైభవంగా ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు..
### వటపత్ర సాయి అలంకారంలో రాములోరి ఊరేగింపు

**తిరుమల,ఏప్రిల్20వెలుతురు:**

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఒంటిమిట్ట కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఒంటిమిట్ట కోదండ రామాలయంలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో మూడవ రోజు శుక్రవారం ఉదయం వటపత్ర సాయి అలంకారంలో సీతా లక్ష్మణ సమేత శ్రీరాముడి ఊరేగింపు కనులపండువగా సాగింది. సీతారామలక్ష్మణ ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, పుష్పమాలలు, ఆభరణాలతో సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు అడుగడుగునా స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు. మంగళ వాయిద్యాల నడుమ స్వామి, అమ్మవార్ల ఊరేగింపు కోలాహలంగా సాగింది. భక్త జన బృందాలు, కళాకారుల చెక్క భజనలు, కోలాట నృత్య ప్రదర్శనలు, కేరళ వాయిద్యాలు నడుమ ఉత్సవం నేత్రపర్వంగా సాగింది. బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు.దక్షిణ భారతదేశంలో రెండవ అయోధ్యగా ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఆలయానికి పేరుంది. ఇక దేశంలోనే ఎక్కడా లేని రీతిలో ఇక్కడి రామాలయంలో హనుమంతుడు కనిపించడు. ఆంజనేయ స్వామి లేని రామాలయం కూడా ఇదొక్కటే కావడం విశేషం.



# కొత్తగా... పండగలా...

**సం**ప్రదాయ వేడుక లేదా పండగ అనగానే పట్టు లంగా ఓణీ తల పుకు వచ్చేస్తుంది. ఎప్పుడూ ఒకే టైప్ డ్రెస్ కోడ్ అనే నేటితరానికి మరికొంచెం కొత్తగా, మరింత ఆకర్షణీయంగా ఉండేలా ఇలాంటి డిజైన్ లెహంగా, దుపట్టాలను ఎంపిక చేయచ్చు. అయితే, కలర్ కాంబినేషన్స్, అలంకరణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్లెయిన్ కలర్స్ అయినా కట్, కుట్టుతో ఇలాంటి కాంబినేషన్ ఆకట్టుకుం టుంది. సంప్రదాయ రంగులు అయితే పెద్ద పెద్ద ఆభరణాలు ధరిం చినా అందంగా కనిపిస్తారు. అదే, స్పెషల్ అనిపించే గ్రే, లైట్ క్రీమ్, సియాన్.. వంటి రంగులకు ఆభరణాల అలంకరణ అంతగా నప్పవు. డిజైన్‌లో ఉన్న తేడాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఇతర అలంకరణపై దృష్టి పెట్టాలి.

ఆకాశం నుంచి నక్షత్రాలు తెచ్చి అల్లినట్టుగా...భూమ్మీద ముగ్గులు తెచ్చి అద్దినట్టుగా... తోకాడించే గాలిపటాల నుగగనానికి పంపినట్టుగా...అంతా పండగలా.. కానీ, కొంచెం కొత్తగా! తెలుగింటి విరిబోణి కట్టు లంగా ఓణీ.

లేత గులాబీని తలపించే బీజ్ టుల్ లెహంగా, దాని మీద ఆలోవర్ సీక్వెన్ వర్క్ అబ్బురుపరుస్తుంటుంది. దీనికి లేత నీలం రంగు కట్‌వర్క్ దుపట్టా, సీక్వెన్ బ్లౌజ్ ఆకర్షణీయంగా రూపుకట్టింది.

గ్లాస్ బీడ్స్, ముత్యాలు, జర్దోసీల కలయికతో ఎంబ్రాయిడరీ చేసిన రా సిల్క్ లెహెంగా, జాకెట్టు గ్రాండ్‌గా కనువిందు చేస్తుంది. దీనికి రెడ్ కలర్ కట్‌వర్క్ నెటెడ్ దుపట్టా జత చేయడంతో చూపులను కట్టడి చేస్తుంది.

సంప్రదాయ వేడుకలకు చిరునామాగా నిలుస్తాయి ఎరుపు, పసుపు రంగులు. ఎరుపు రంగు రా సిల్క్ మీద సీక్వెన్స్ వర్క్, జియోమెట్రికల్ ప్యాటర్న్ బ్లౌ, కట్‌వర్క్ దుపట్టా లుక్‌ని అందంగా మార్చింది. బెల్ట్ భాగం ప్రత్యేకతను నిలుపుతోంది.

ఫాయిల్‌ప్రింటెడ్ రా సిల్క్ ఫ్యాబ్రిక్‌తో డిజైన్ చేసిన లెహెంగా ఇది. దీనికిజర్దోసీ వర్క్ చేసిన బ్లౌజ్‌ని జత చేయడంతో యంగ్ లుక్‌ని మరింత ఆకర్షణీయంగా మార్చేసింది. ఇదే రంగు సీక్వెన్ కట్ వర్క్ దుపట్టాతో లుక్ మరింత ఆకర్షణీయంగా మారింది.

జర్దోసీ, గ్లాస్ బీడ్స్‌తో ఎంబ్రాయిడరీ చేసిన పసుపు లెహెంగా పండగ సమయంలో ధరిస్తే చూపు తిప్పుకోనివ్వదు. లెహెంగా అంచు రంగును పోలిన నీలాకాశపు కట్ వర్క్ దుపట్టా మింట్ రా సిల్క్ డిజైనర్ బ్లౌజ్ లెహంగాకి పర్‌ఫెక్ట్ మ్యాచ్.

ముదురు ఎరుపు లంగా, జాకెట్టు దానికి క్రీమ్ కలర్ దుపట్టా సరైన కాంబినేషన్. అయితే ఇందుకు ఫ్యాబ్రిక్ ఎంపికలో జాగ్రత్త తీసుకోవాలి. బీజ్ టుల్ లెహెంగా మీద ఆలోవర్ సిక్వెన్ వర్క్, జియోమెట్రికల్ ప్యాటర్న్ బ్లౌజ్, కట్‌వర్క్ నెటెడ్ దుపట్టా కళను రెట్టింపు చేస్తుంది.

# లక్ష్మీ కాసుల గలగలలు

**ప్రతీ ఏటా కాసు**

శ్రావణమాసం వ్రతానికి ప్రతియేటా లక్ష్మీ కాసును కొనడం ఆన వాయితీగా ఉంటుంది చాలామందికి. ఈ కాసులు కొన్ని పోగయ్యాక వాటితో సింపుల్ డిజైన్స్ చేయించుకోవచ్చు. ఇవి ప్లెయిన్ శారీస్, అనార్కలీ వంటి వాటి మీదకూ ధరించవచ్చు.

**మామిడి కాసులు**

మామిడి పిందెల రూపంలో ఉండే కాసులను కూడా ఇప్పుడు తయారు చేస్తున్నారు. వీటిని మ్యాంగోమాల అంటారు. మన సంప్రదాయ వేడుకల్లో మామిడితో ఉన్న అనుబంధం వర్ణించలేనిది. అందుకే

మామిడి పిందెల డిజైన్లు గల జరీ చీరలు, ఆభరణాలు ఎప్పుడూ గ్రాండ్‌గా ఉంటాయి. కనీసం 25 పైసలంత సైజ్‌లో ఉండే కాసులతో తయారయ్యే మాల 30 నుంచి 300గ్రాముల దాకా బరువు ఉంటున్నాయి.

**డైమండ్స్‌కు కాసుల జత**

కాసు హారానికి ఫ్లాట్ డైమండ్స్, సింగిల్ కట్ డైమండ్స్, కెంపులు, పచ్చలు, ముత్యాలతోనూ... ఇలా కంటెంపరరీగా డిజైన్ చేయించుకోవచ్చు. జూకాలు, గాజులు కూడా కాసులతో చేయించుకుంటే పట్టు చీరల మీదకు ఈ డిజైన్ ఆభరణాలు బాగా నప్పుతాయి. వివాహ వేడుకలకు పట్టు చీరల మీదకు కాంబినేషన్‌గా ఎంత హెవీగా ఆభరణాలు వేసుకున్నా అందంగానే ఉంటుంది. వాటిలో బామ్మల కాలం నాటి లక్ష్మీ కాసుల మాలలు/ హారాలు మాత్రం ఎప్పుడూ సవ్వడి చేస్తూనే ఉన్నాయి. అందుకే కాసుల పేరు అనేది ఆధునిక మహిళల మెడలోనూ గలగల మంటోంది.

## ఈ బ్యాగ్ ధరెంతో తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే!

హాంగ్‌కాంగ్‌లో క్రిస్టీస్ అనే సంస్థ నిర్వహించిన వేలంలో 2కోట్ల 57లక్షల రూపాయలు చెల్లించి మరీ బ్యాగును ఆమె సొంతం చేసుకున్నారు. అది ప్రఖ్యాత ఫ్రెంచ్ లగ్జరీ ఫ్యాషన్ హౌజ్ హెర్మ్స్‌కు చెందిన బిర్కిన్ బ్రాండ్ బ్యాగు. హ్యాండు బ్యాగుల తయారీ కోసం ప్రత్యేకంగా మొసళ్లను పెంచి మరీ వాటి చర్మంతో బ్యాగులు, పర్సులు తయారు చేసే హెర్మ్స్ కంపెనీ ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది అభిమానులు ఉన్నారు. విక్టోరియా బెక్‌హామ్ నుంచి అమెరికన్ టీవీ నటి కిమ్ కర్దాషియన్ వరకు ఎంతో మంది సెలబ్రిటీలు తమ చేతిలో ప్రఖ్యాత హెర్మ్స్ బ్రాండ్ బ్యాగు ఉండాలని పోటీ పడి వాటిని సొంతం చేసుకుంటారు. బిర్కిన్ బ్యాగు ప్రారంభ ధర 7 వేల డాలర్లకు తక్కువగా ఉండదు.

ప్రస్తుతం ఆసియన్ మహిళ సొంతం చేసుకున్న బ్యాగును హిమాలయన్ నీలో మొసలి చర్మంతో తయారుచేశారు. అరుదైన 245.. 18 క్యారట్ వైట్ గోల్డ్ డైమండ్స్‌తో పొదగబడిన లాక్‌తో రూపొందిన గ్రేడియన్ కలర్ బ్యాగును సొంతం చేసుకోవడానికి ఎంతో మంది స్ట్రాషన్ ప్రియులు పోటీ పడటంతో చరిత్రలో అత్యంత ఎక్కువ ధరకు అమ్ముడుపోయిన బ్యాగుగా రికార్డుకెక్కిందని క్రిస్టీస్ నిర్వాహకులు తెలిపారు.

# వాష్ కరో.. షైన్ కరో..

**బుర్ఖాల కోసం ప్రత్యేక లిక్విడ్ వాష్... సృష్టించిన అక్కాచెల్లెళ్లు దేశంలోనే తొలి ఉత్పత్తిగా వెల్లడి**

అన్ని వస్త్రాలూ ఒకలా ఉండవు. అలాగే అన్నింటికి ఒకే రకమైన వాషింగ్ ఉత్పత్తులూ పనికిరావు. ముఖ్యంగా ఖరీదైన ఫ్యాబ్రిక్స్ ఉపయోగించి రూపొందించే దుస్తుల కోసం మరింత జాగ్రత్తగా వాషింగ్ ఉత్పత్తులను ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని బుర్ఖాల కోసం నగరానికి చెందిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు ఓ వైవిధ్యభరితమైన వాషింగ్ లిక్విడ్‌ని రూపొందించారు.

'డార్క్ కలర్ బుర్ఖాలు, వెయిల్స్, స్టోల్స్... వంటివి కొంత కాలం తర్వాత రంగులను కోల్పోయి కళావిహీనంగా మారుతున్నట్టు మా కాలేజ్ డేస్‌లో స్వయంగానూ, స్నేహితుల అనుభవాల ద్వారా గుర్తించాం. అప్పుడే వాటికి సరైన క్లీనింగ్ డిటర్జెంట్ మార్కెట్లో లభించడం లేదని అర్థమైంది' అంటూ చెప్పారు మసరత్ ఖాటూన్, మెహనూర్ ఖాటూన్. నగరానికి చెందిన ఈ ఇద్దరు అక్కాచెల్లెళ్లు చదువు పూర్తయిన తర్వాత ఇదే అంశంపై చేసిన మార్కెట్ స్టడీ కూడా ఈ విషయాన్నే నిర్ధారించడంతో... వాషింగ్ ఉత్పత్తుల రంగంలోకి ప్రవేశించాలనుకున్నారు. ఒక సమస్యకు పరిష్కారంతో మార్కెట్లోకి ప్రవేశించాలనుకున్న వీరికి అప్పటికే కెమిస్ట్ అయిన

తండ్రి సహకారం కూడా తోడైంది.

'ఖరీదైన డిజైనర్ వేర్ గాఢమైన రసాయనాలతో తయారైన ఉత్పత్తుల వాడకం కారణంగా కాంతిహీనంగా మారుతున్నాయి. త్వరగా ఫేడ్ అవుతుండటంతో స్టోల్స్ తదితర వస్త్రాలను మహిళలు రెగ్యులర్‌గా వినియోగించలేకపోతున్నారు. బుర్ఖాకు వాడే క్లాత్ చాలా సాఫ్ట్‌గా ఉంటుంది. కెమికల్‌తో తయారైన లిక్విడ్ వినియోగిస్తే త్వరగా చిరిగిపోవడం, షేడ్ అవడం జరుగుతుంది. ఈ సమస్యకు పరిష్కారంగా ఈ వుర్ఖా వాష్ రూపొందించాం' అని చెప్పారు. బేగంపేటలోని మ్యారీగోల్డ్ హోటల్‌లో బుధవారం దీనిని విడుదల చేసిన సందర్భంగా వీరు మాట్లాడుతూ... ప్రస్తుతం లిక్విడ్ రూపంలో విడుదల చేస్తున్నామని, త్వరలోనే బాటిల్స్ రూపంలోనూ అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ ఉత్పత్తికి సంబంధించి రిసెర్చ్, ప్రయోగాలన్నీ చండీఘడ్‌లో చేశామని, నగరంలో తయారీ జరుగుతోందన్నారు. బుర్ఖాలకు సంబంధించి అందుబాటులోకి వచ్చిన తొలి వినూత్న వాషింగ్ ఉత్పత్తిగా వీరు పేర్కొన్నారు.

# మీ లుక్ ఇలా మార్చుకోండి

ఎత్తు తక్కువ ఉన్నవారు పొడవుగా కనిపించాలన్నా, సన్నగా ఉన్నవారు కొంచెం బొద్దుగా కనిపించాలన్నా ఈ చిన్న చిన్న కిటుకులు పాటించాలి. ఎత్తు తక్కువ ఉన్నవారు చిన్న అంచు(బార్డర్) లేదా అసలు అంచు లేని చీరలు కట్టుకుంటే పొడువుగా కనిపిస్తారు. చర్మరంగుకు దగ్గరగా ఉండే రంగు దుస్తులను ధరిస్తే మీ రూపం పొడువుగా కనిపిస్తుంది. సన్నగా ఉన్నవారు అలంకరణలు ఎక్కువ ఉన్న అంటే గ్రాండ్‌గా ఎంబ్రాయిడరీ చేసిన దుస్తులు, చీరలు కట్టుకుంటే ఆకర్షణీయంగా కనిపిస్తారు.నలుపు, ఎరుపు, నీలం.. వంటి బాగా ముదురు రంగు దుస్తుల మీదకు బంగారు ఆభరణాలు ధరిస్తే అందం రెట్టింపు ఆకర్షణీయంగా కనిపిస్తుంది. బొద్దుగా ఉన్నవారు చర్మం రంగు దుస్తులు ధరిస్తే మరింత లావుగా కనిపిస్తారు.బొద్దుగా, ఎత్తు తక్కువ ఉన్నవారు చారల దుస్తులు, చీరలు ధరించాలంటే.. నిలువు చారలున్నవి ఎంచుకోవాలి.

# నూరేళ్లూ హుషారుగా!

వార్ధక్యం సహజమూ, అనివార్యమే కావచ్చు. అయితే, వార్ధక్యాలన్నీ ఒక్కటి కావు. సహజ వార్ధక్యం, అకాల వార్ధక్యం అంటూ ఇది రెండు రకాలు. ఏ 80 ఏళ్ల తర్వాతో శరీర భాగాలు వశం తప్పుతున్నాయంటే అది సాధారణం, సహజం. కానీ, ఈ రోజుల్లో చాలా మంది శరీరాలు పెద్ద వయసు రాకముందే కుంటుపడుతున్నాయి. ఈ స్థితినే అకాల వృద్ధాప్యం అంటాం. సహజ కాలానికన్నా ముందే ఎందుకిలా అంటే? దానికి కారణాలు అనేకం...

మానవ శరీరంలో ప్రతి క్షణం అనేకానేక జీవకణాలు క్షీణిస్తూ కొత్త కణాలు పుడుతుంటాయి. అయితే ఈ జీవ కణాల ఆయుఃకాలం కొన్ని గంటల నుంచి కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. శరీరంలో అనుక్షణం ఉత్పత్తి అయ్యే జీవకణాల సంఖ్య కంటే మరణించే కణాల సంఖ్య ఎక్కువ కావడం, లేదంటే ఉత్పత్తి అయ్యే కణాల సంఖ్యే బాగా తగ్గిపోవడం ఇందుకు కారణం కావచ్చు. ఇలా ఆరోగ్యానికి హాని చేసే మృత కణాలు పెరిగిపోవడమో లేదా జీవక్రియల్లో భాగంగా ఆ మాలిన్యాల ఉత్పత్తి పెరగడమో ఇందుకు కారణమవుతుంది. మనిషి జీవించినంత కాలం ఆరోగ్యంగా ఉండడం అసలైన ఆయుర్దాయంగా పరిగణనలోకి వస్తుంది. సహజ క్రమంలో కాకుండా అకాల వృద్ధాప్యం అంటూ వస్తే దాన్ని ఒక వ్యాధిగానే పరిగణించాల్సి ఉంటుంది. ఈ అకాల వృద్ధాప్యం వెనుక, మనిషి, వృత్తి, ప్రవృత్తి వాతావరణంలో సంతులనం తప్పి పోవడం ఒక మౌలిక కారణం. ఈ సంతులనం తప్పినప్పుడు కలిగేదే అకాల వృద్ధాప్యం,




### ఫ్రీ ర్యాడికల్స్....

శరీరంలోని జీవ క ణాలు ఉత్పత్తికంటే ఎక్కువగా నశించినప్పుడు అనేక వ్యర్థపదార్థాలు (ఫ్రీ రాడికల్స్/ ఆక్సిడెంట్స్) తయారవుతాయి. అయితే వివిధ ప్రక్రియల ద్వారా ఈ వ్యర్థపదార్థాలను ఎప్పటికప్పుడు విసర్జించడం శరీరంలో నిరంతరం జరుగుతూ ఉంటుంది. కాకపోతే, సహజ పరిణామానికన్నా మించి, శరీరంలో మలినాలు తయారైనప్పుడు శరీరం వ్యధకు గురవుతుంది. వ్యాధుల పాలవుతుంది. అయితే శరీరంలో పేరుకుపోయిన ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించడానికి, ప్రకృతి సహజంగానే శరీరంలో కొన్ని యాంటీ ఆక్సిడెంట్లు (వ్యర్థ పదార్థాల నిరోధకాలు) ఉత్పన్నమవుతాయి. అయితే యాంటి ఆక్సిడెంట్ల వ్యాధి నిరోధక శక్తిని మించి, వ్యర్థ పదార్థాలు ఉత్పత్తి అవుతున్నప్పుడు వాటిని సమర్థంగా ఎదుర్కోవ డానికి, ఆహారం, ఔషధ రూపాల్లో అదనంగా మరికొన్ని యాంటీ ఆక్సిడెంట్లను ఇవ్వాల్సి ఉంటుంది.

### యౌవనంలోనే..

వార్ధక్యంలో ధాతుక్షయ వేగం పెరగడం వల్ల సహజంగానే, శరీరం త్వరితంగా శక్తిహీనమవుతూ ఉంటుంది. వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోయి శరీరం తరుచూ వ్యాధిగ్రస్థమవుతూ ఉంటుంది. అందుకే ప్రతి మనిషీ యవ్వనంలో ఉన్నప్పుడే సరియైన ఆహారం, అవసరమైనప్పుడు ఔషధాలు సేవిస్తే, ఓజస్సు (జీవ శక్తి) పెరిగి, వార్ధక్యంలో వచ్చే వ్యాధులు సమర్థంగా నిరోధించబడతాయి. ఇందుకోసం, ఆహారం విషయంలో వృద్ధులు విధిగా కొన్ని నియమాలు పాటించాలి. వాటిలో ముఖ్యంగా...

- మాంసాహారం బాగా తగ్గించాలి.
- మలబద్ధకం రాకుండా జాగ్రత్త పడాలి.
- ఆహారం మృదువుగా, సులభంగా నమిలే రీతిలో ఉండాలి.
- పాల వంటి క్యాల్షియం ధాతు ప్రధానమైన ఆహారం రోజూ తీసుకోవాలి. చేపలు లేదా వృక్ష సంబంధ ప్రొటీన్ తరుచూ తీసుకోవాలి.
- ఆకలిని పెంచే సూప్స్ భోజనానికి ముందు ప్రత్యేకంగా తీసుకోవాలి.
- అవసరమైన మేరకు మంచి నీళ్లు తాగడంతో పాటు వ్యర్థపదార్థాలను తొలగించే యాంటీ ఆక్సిడెంట్లు గల ఆహార పదార్థాల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి.

### విటమిన్లూ అంతే ముఖ్యం

- విటిమిన్ 'ఎ' కెరోటినాయిడ్స్ రూపంలో పసుపు, ఎరుపు, ఆకుపచ్చ రంగులో ఉండే పండ్లు, కూరగాయలు, ఆకుకూరల్లో ఉంటుంది. ముఖ్యంగా, క్యారట్, ముల్లంగి, టమాట, మునగ, బొప్పాయి, పచ్చిమిర్చి, మామిడి పండ్లు, చేమ ఆకులు, పాలకూర, మెంతి కూరలో ఉంటుంది. అందుకే వీటిని తరుచూ వాడుతూ ఉండాలి. నేరుగా విటమిన్ ఏ రూపంలో చేపలు, మాంసం, పాలు, వెన్న, నెయ్యి గుడ్లు, లివర్‌లో ఉంటుంది.
- విటమిన్ సి అధికంగా, సిట్రస్ జాతిపండ్లైన నిమ్మ, బత్తాయి, నారింజ, ఉసిరి, సీతాఫలం, జామ, టమాట, మిర్చి, ఆకుకూరల వంటి వాటిలో అధికంగా ఉంటుంది.
- విటమిన్ ఇ అధికంగా, నూనె గింజలు (ఆల్మండ్, ఎప్రికాట్స్) వెజిటబుల్ ఆయిల్స్ (సన్‌ఫ్లవర్, వేరుశెనగ, సోయా) కాడ్ చేపలు, మాంసం, మొలకెత్తిన గింజలలో (పెసర్లు, శనగలు, వేరు శనగ) ఉంటాయి.
- లవణాల్లో ముఖ్యంగా సెలీనియం, కాపర్, జింక్, మెగ్నీషియం వంటివి నువ్వులు, వేరు శనగ, సోయా, ఆల్మండ్స్, నూనెగింజలు, రాగులు, అలచందలు జొన్నలు, సజ్జల వంటి చిరుధాన్యాలు, వివిధరకాల పప్పుధాన్యాల్లో ఉంటుంది, ముదురాకు పచ్చని ఆకు కూరల్లో కూడా ఈ లవణాలు ఎక్కువగానే ఉంటాయి. వీటిని తరుచూ తీసుకోవడం ద్వారా అకాల వృద్ధాప్యాన్ని అరికట్టవచ్చు.

### రసాయనాలు కీలకం

వృద్ధాప్యాన్నీ, వృద్ధాప్య లక్షణాల్నీ, ఆ వయసులో వచ్చే పలు రకాల వ్యాధుల్నీ ముందుగానే నిరోధించే ఔషధాల విషయంలో శ్రద్ధ వహించాలి. అలాంటి ఔషధాల్నే రసాయనాలు అంటారు. ఈ రసాయనాల్లో త్రిఫల రసాయనం, భృంగరాజ రసాయనం, మేధ్య రసాయనం, అశ్వగంధ రసాయనం, ధాత్ర్యాధి రసాయనం ముఖ్యమైనవి. వీటితో పాటు శిలాజిత్ రసాయనం, హరీతకీ రసాయనం, పిప్పలీ రసాయనం, పలాశ రసాయనం, అమలకీ ర సాయనం, హరీతకీ రసాయనం కూడా ఎంతో ప్రభావవంతమైనవి.

# పిల్లల్లో పెరుగుదల లోపాలను గుర్తించేదెలా?

సాధారణంగా తల్లిదండ్రులు పిల్లలను బంధువులు, చుట్టుపక్కల పిల్లలతో పోల్చుకుని తమ పిల్లల్లో లోపం గ్రహించి వైద్యుల్ని కలుస్తూ ఉంటారు. కానీ అలా కలిసేలోపే వాళ్ల పిల్లలు మాగ్జిమం గ్రోత్‌కు చేరుకుని ఉంటారు. ఇక అప్పుడు చికిత్స చేయటానికి కుదరదు. పిల్లల గ్రోత్‌ను పెంచే చికిత్సలన్నీ ఎంత త్వరగా మొదలుపెడితే అంత మంచి ప్రభావాన్ని చూపిస్తాయి. కాబట్టి పిల్లలు వయసుకు తగిన ఎత్తు పెరుగుతున్నారో లేదో ఎప్పటికప్పుడు పీడియాట్రిషియన్ సహాయంతో గ్రోత్ చార్ట్ మెయిన్‌టెయిన్ చేస్తూ ఉండాలి. బరువు చెక్ చేసినట్టే ఎత్తును కూడా చెక్ చేస్తూ ఉండాలి. ఇందుకోసం ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ తయారుచేసిన గ్రోత్ చార్ట్‌ను ప్రామాణికంగా తీసుకుని వయసువారీగా, జెండర్‌పరంగా పిల్లల ఎత్తును కొలుస్తూ ఉండాలి. పెరుగుదల ఆగినట్టు అనిపిస్తే వెంటనే ఎండోక్రైనాలజిస్ట్‌ని కలవాలి.

## గోళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే?

చర్మం పట్ల చూపించిన శ్రద్ధ గోళ్ల పట్ల చూపించం. వాటిని డబ్బాల మూతలు తీయడానికి, కూరగాయల తొడిమలు తెంపడానికి వాడతాం, నేల మీద ఒలికిన కొవ్వొత్తి బొట్లను తొలగించడానికీ ఉపయోగిస్తాం. ఈ పనుల వల్ల గోళ్లు పగులుతాయి, చిట్లుతాయి. పొరలుగా విడిపోతాయి. విరిగిపోతాయి. ఈ నష్టంతో పాటు గోళ్ల చిగుళ్లు ఇన్‌ఫెక్షన్‌కు లోనై కొత్త సమస్యలూ వచ్చి పడతాయి. కాబట్టి గోళ్ల ఆరోగ్యం కాపాడుకోవడం కోసం వాటిని తరచుగా పరీక్షించుకుంటూ, శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు, 'మానిక్యూర్, పెడిక్యూర్' లాంటి గోటి చికిత్సలు తరచుగా తీసుకుంటూ ఉండాలి. మాయిశ్చరైజర్ పూసుకుంటూ, కాపాడుకుంటూ ఉండాలి. గోళ్ల పట్ల తీసుకోవలసిన మరిన్ని జాగ్రత్తలు ఏవంటే....

- చిగుళ్ల లోపలకి లేదా మరీ బయటకు కత్తిరించుకోకూడదు. చిగుళ్ల లోపలికి కత్తిరించుకుంటే సూక్ష్మక్రిములు తేలికగా లోపలికి ప్రవేశిస్తాయి. బయటకు కత్తిరించుకుంటే గోళ్ల అడుగున మట్టి చేరుకుంటుంది.
- గోళ్లు విరిగితే వాటిని అలాగే వదిలేయకూడదు. విరిగిన గోళ్ల లోకి నీరు చేరి ఫంగస్ పెరుగుతుంది.
- కత్తిరించేటప్పుడు, ఒక వైపు నుంచి మొదలు పెట్టి ముగించాలి. అంతేగానీ అడ్డదిడ్డంగా కత్తిరించుకోకూడదు.
- గోళ్లు కత్తిరించుకున్న తర్వాత కచ్చితంగా ఫైలర్‌తో గోళ్ల అంచులు నునుపు చేయాలి. లేదంటే ఎగుడుదిగుడు గోటి అంచుల గుండా నీరు లోపలికి చేరి గోళ్లను బలహీనపరుస్తుంది.
- స్నానం చేసిన తర్వాత గోర్లు మెత్తబడతాయి. కాబట్టి
- కత్తిరించడానికి అదే అనువైన సమయం.
- నెయిల్ కట్టర్ నాణ్యమైనదై ఉండాలి. దాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి.
- గోళ్ల రంగు తొలగించడానికి నాణ్యమైన అసిటోన్‌నే వాడాలి.
- ప్రతి రాత్రీ గోళ్లకు నెయిల్ మాయిశ్చరైజర్ పూసుకోవాలి.
- వారంలో కనీసం వరుసగా మూడు రోజుల పాటు అయినా రంగు వేసుకోకుండా గోళ్లకు గాలి, వెలుతురు సోకనివ్వాలి.
- నాణ్యమైన గోళ్ల రంగులనే ఎంచుకోవాలి.
- వేసుకున్న గోళ్ల రంగు రెండు రోజులకు మించి ఉంచుకోకూడదు.

## యూత్‌ను అట్రాక్ట్ చేస్తున్న డాన్స్ యోగా

**నగరానికి వచ్చిన నయా యోగా.. డ్యాన్స్ యోగా. డ్యాన్స్ ను ఓ ఫిట్‌నెస్ మార్గంగా భావించడం మొదలుపెట్టిన తరువాత ఏరోబిక్స్, జుంబా లాంటివి వచ్చినట్లే ఇప్పుడు యోగాతో డ్యాన్స్‌ను మిక్స్ చేసి డ్యాన్స్ యోగా అంటున్నారు**

యోగా.. ఫిట్‌నెస్ కోసం ఇటీవలి కాలంలో ఎక్కువ మంది అనుసరించడానికి వినియోగిస్తున్న మార్గం. అవే సూర్యనమస్కారాలు.. లేదంటే ఆసనాలు... బోర్ కొడుతుంది అనే యువత కోసం ఆక్రో యోగా, ఏరియల్ యోగా.. ఇలా భిన్న రీతులలో యోగా అందుబాటులోకి వచ్చి వారిలో యోగా పట్ల అభిరుచిని పెంచుతోంది. ఈ క్రమంలో ఆడపాదడపా ఆయా దేశాలతో పాటుగా ఇండియాలో కూడా జరిగిన డ్యాన్స్ యోగా ఇప్పుడు నగరానికి వచ్చింది. అనహిత యోగా జోన్ ఫౌండర్ ప్రతిభా అగర్వాల్ ఈ డ్యాన్స్ యోగా వర్క్‌షాప్‌ను ఇటీవల ఆలంకృత రిసార్ట్స్‌లో చేసి నగరంలో అధికారికంగా ఈ యోగా వచ్చిందనిపించారు.

### సెలబ్రేషన్ ఆఫ్ బాడీ

డ్యాన్స్, యోగా రెండూ ఒకదానితో ఒకటి అనుసంధానించబడినవి. ఈ రెండూ కలిస్తే శరీరానికి అవసరమైన జీవశక్తి వస్తుందన్నది మోడ్రన్ యోగా నిపుణుల భావన. అనాదిగా ఆరోగ్యం కొరకు అనుసరిస్తున్న వెల్‌నెస్ మార్గాలకు నృత్యం జోడించడంతో పాటుగా సూర్యనమస్కారాలు,ఆక్రోయోగా వంటి వాటిని అనుసంధానించడం ద్వారా డ్యాన్స్ యోగా రూపుదిద్దుకుందన్నది యోగా ఇన్‌స్ట్రక్టర్ల మాట. డ్యాన్స్‌తో యోగాను మిళితం చేయడం వల్ల శరీరంలో శక్తిని పూర్తిగా వినియోగించుకోవడం సాధ్యమవుతుందట. నృత్యం, యోగా రెండూ కూడా దాదాపు ఒకే రీతిలో ఉంటాయి కానీ రెండూ విభిన్నమైనవి. ఇదే విషయమై అనహిత యోగా జోన్ ఫౌండర్ ప్రతిభా అగర్వాల్ మాట్లాడుతూ ... డ్యాన్స్ యోగా పూర్తి సౌకర్యవంతమైనది. మన యోగా ఉపయోగపడుతుందంటూనే ఆరోగ్యకరమైన జీవనశైలికు కూడా తోడ్పడుతుందని చెబుతున్నారు ఇన్‌స్ట్రక్టర్లు.

### అలౌకిక ఆనందం..

నేటి యువతకు ఇన్‌స్టెంట్ ఫలితాలు కావాలి. తక్కువ సమయంలో ఎక్కువ ఫలితాలు కనిపించాలి. జిమ్,జుంబా లాంటి ఫిట్‌నెస్ యాక్టివిటీల పట్ల మొగ్గు చూపడానికి కారణం ఇదే. తమకు కావాల్సిన వినోదం అందిస్తూనే యాక్టివిటీ ఉండే ఈ తరహా వ్యాయామాలను ఇష్టపడే వారు సీరియస్‌గా ఆసనాలు చేయడాన్ని అంతగా ఇష్టపడరు. అది దృష్టిలో పెట్టుకునే ఈ డ్యాన్స్ యోగా వెలువడిందన్నది ఇప్పటికే ఈ డ్యాన్స్ యోగాను ప్రాక్టీస్ చేస్తున్న వారి మాట. ప్రతిభా అగర్వాల్ సైతం ఇదే చెబుతూ మోర్ అండ్ మోర్ యంగస్టర్స్ కోసం తీర్చిదిద్దిర యోగా ఇది. యోగా ను కూడా ఆసక్తికరంగా చేయాలని చేసిన యోగా ఇది. యువతకు టైమ్ అసలు ఉండటం లేదు. గంటలోనే కోరుకున్న హెల్త్ రిజల్ట్‌తో పాటుగా నెగ్రెస్‌నుంచి రిలీఫ్ కావాలని కోరుకుంటున్నారు. అందుకే హఠ యోగా, ఆక్రోయోగా, సూర్య నమస్కార్ వంటి పోశ్చర్స్‌ను డ్యాన్స్‌తో మిళితం చేసి ఈడ్యాన్స్‌కు రూపకల్పన చేశాం. 10 నిమిషాలలో 25 పోశ్చర్స్ ఉండేలా దీన్ని డిజైన్ చేశాం. ఈ ఆసనాలు అసాధారణ నెగ్రెంగ్త్,బ్యాలెన్స్ ఇవ్వడమే మాట.

డ్యాన్స్ యోగాను హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా ధన్‌తేరస్ రోజు చేశాం. రెస్పాన్స్ బాగా వచ్చింది. ముఖ్యంగా యువత నుంచి. ఈ డ్యాన్స్ యోగా ద్వారా సెన్స్ ఆఫ్ టుగెదర్‌నెస్ పెరుగుతుంది. ఈ యోగా ద్వారా ఫ్లెక్సిబిలిటీ బాగా ఇంప్రూవ్ అవుతుంది.

## చింత ఎంతో మేలు!

చింతపండు, ఆకు రెండూ ఆరోగ్యకరమే! వీటిలోని పోషకాలు కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. హెపటైటిస్ ఎ, బి, సిల నుంచి రక్షణ కల్పించడంతోపాటు, ఇతరత్రా ఇన్‌ఫెక్షన్‌లకు గురి కాకుండా కాలేయాన్ని కాపాడతాయి.

కాలేయం దాదాపు 500 జీవక్రియలను నిర్వహిస్తుంది. తనను తాను పునర్నిర్మించుకునే సామర్థ్యం కలిగిన ఏకైక అవయవం కాలేయం! అయితే అస్తవ్యస్త జీవనశైలి, ఆహారపుటలవాట్లు, వివిధ చికిత్సల్లో భాగంగా వాడే మందుల ప్రభావంతో కాలేయంలో క్రమంగా విషాలు పేరుకుంటూ ఉంటాయి. వీటిని ఎప్పటికప్పుడు విసర్జించేలా చేయాలంటే, ఓ చిట్కా పాటించాలి. గుప్పెడు లేత చింత ఆకులను శుభ్రంగా కడిగి, ఒక లీటరు నీళ్లలో కలిపి 15 నిమిషాలపాటు మరిగించాలి. దీన్లో రుచికి తేనె లేదా చక్కెర కలుపుకోవచ్చు. ఈ కషాయాన్ని ఉదయం, సాయంత్రం చెరొక కప్పు తాగితే కాలేయం ఆరోగ్యం భేషుగ్గా ఉంటుంది.

## పచ్చి ఉల్లిపాయను 7 రోజులు తింటే లక్షల రూపాయలు కాపాడుకోవచ్చు

కాదు.. బాడీ, మైండ్ కో ఆర్డినేషన్ కూడా చేస్తాయి. అందరితోనూ స్నేహంగా ఉండేలా తీర్చిదిద్దుతాయి.' అని అన్నారు. ఈ డ్యాన్స్ యోగా ద్వారా తమ ఫేసియల్ మూవ్‌మెంట్స్ మారడంతో పాటుగా సన్నబడటం కూడా జరిగే అవకాశాలున్నట్లు ఈ సెషన్స్‌కు హాజరైన వారు చెబుతున్న

## రాగిపాత్రలో నీరు... రోగాలను తగ్గిస్తుందా?

రాగి పాత్రలో ఉంచిన నీరు తాగడం మంచిదే. రాగి మన శరీరంలో రోగ నిరోధక శక్తి పెంపొందడానికి, ఆహారంలోని ఇనుమును శరీరం శోషించుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది. అయితే రాగి పాత్రల్లో ఆహారం వండడం లేదా తినడం అందరికీ మంచిది కాదు. కొన్ని రకాల ఆహార పదార్థాల్లోని ఆమ్లాలు, సాల్ట్ రాగితో కలిసి శరీరానికి హాని కలిగించే వ్యర్థ పదార్థాలను తయారు చేసే ప్రమాదం ఉంది.

కాలేయం, క్లోమం, మూత్రపిండాలు మొదలైన అవయవాలన్నీ ఆరోగ్యంగా ఉన్న వారు రాగి పాత్రలో ఆహారం తీసుకున్నా, వ్యర్థాలను శరీరం విసర్జించ గలుగుతుంది. కానీ ఆరోగ్య సమస్యలున్నవారు రాగి పాత్రల్లో ఆహారం తీసుకుంటే మాత్రం అది టాక్సినిటీకి దారి తీసి కాలేయం, మూత్రపిండాల సమస్యలు ఎదురు కావచ్చు. అందువల్ల రాగి పాత్రలను నీళ్లు తాగడానికి పరిమితంచేస్తే మంచిది.

# బీఆర్ఎస్ గెలవడానికి కాదు..

## డిపాజిట్లు తెచ్చుకోవడానికి పోరాటం చేయాలి

### రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్20వెలుతురు:**
రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓడిపోయి 5 నెలలు అయినా సరే ఓటమిని ఒప్పుకోలేక పోతుందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు బీఆర్ఎస్ ప్రవర్తిస్తోందని కిషన్ రెడ్డి విమర్శించారు. కామారెడ్డిలో కేసీఆర్ ను ఓడించింది బీజేపీనే.. ఈ విషయం కేటీఆర్ కు గుర్తులేదా? అంటూ ప్రశ్నించారు.

హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన గులాబీ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కుమార్తె లిక్కర్ మాఫియా కేసు, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో బీఆర్ఎస్ పార్టీ కూరుకుపోయిందని విమర్శించారు. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని బీఆర్ఎస్ ఓట్లు అడుగుతోంది అంటూ కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిల్లో బీఆర్ఎస్ గెలవడానికి కాదు.. డిపాజిట్లు తెచ్చుకోవడానికి పోరాటం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా ప్రస్తుతం అయోమయంలో ఉందన్నారు. గ్యారంటీల పేర్లతో గారడీలు చేసి రేవంత్ రెడ్డి ఓట్లు దండుకున్నారని ఆరోపించారు. ఇప్పుడేమో ఆగస్టు 15 కల్లా హామీలను అమలు చేస్తామంటున్నారు. ఇప్పటి వరకు చేయనిది.. ఆ వెంటనే గ్యారెంటీలని అమలు చేస్తారా..? అంటూ ప్రశ్నించారు. ఆగస్టు 15 తర్వాత ప్రజలకు మొండిచేయి చూపిస్తారన్నారు. ఎన్నికల కోడ్ అయిపోగానే రుణమాఫీ చేయొచ్చు కదా.. దానికి అంత సమయం ఎందుకని ప్రశ్నించారు.దేశంలోనూ, రాష్ట్రంలోనూ అన్నింటిలో కూడా బీఆర్ఎస్ పార్టీ ముందువరుసలో ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ ఇప్పటికే రాష్ట్రంలో నిర్వహించిన ఐదు సభల్లో పాల్గొన్నారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలోనూ, అభ్యర్థులను ప్రకటించడంలోనూ బీజేపీ అందరికంటే ముందు ఉందని కిషన్ రెడ్డి వెల్లడించారు.

# మణిపూర్ కాల్పుల ఘటన.. ముగ్గురు అరెస్ట్

**మొయిరాంగ్,ఏప్రిల్20వెలుతురు:** లోక్ సభ ఎన్నికలకు ఏప్రిల్ 19న మొదటి విడతగా 21 రాష్ట్రాలు, యూటీల్లోని 102 స్థానాలకు పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. కాగా, మణిపూర్ లో పలు చోట్ల హింసాత్మక ఘటనలు జరిగాయి. ఇంకొన్ని చోట్ల కాల్పులు, మరికొన్ని చోట్ల ఈవీఎంలను కాలబెట్టడం, పగులగొట్టడం వంటివి చేశారు. బిష్ణుపులోని మొయిరాంగ్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని థమ్నాపోక్పి పోలింగ్ కేంద్రం దగ్గర గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. ఇంపాల్ ఈస్ట్ జిల్లా మొయిరంగ్ కాంపూ సాజెబ్ లోని పోలింగ్ బూత్ వద్ద పలువురు దుండగులు జరిపిన కాల్పుల్లో ఓ వృద్ధుడు గాయపడ్డాడు. ఖోంగ్ మాన్ జోన్ 4 పోలింగ్ స్టేషన్ లో ఓటర్లు, సాయుధ దుండగులకు మధ్య జరిగిన ఘర్షణలో ఈవీఎంలు కాలిపోయాయి. ఇంకొన్ని ధ్వంసమయ్యాయి.అయితే, ఇంఫాల్ తూర్పు జిల్లాలోని పోలింగ్ స్టేషన్ సమీపంలో కాల్పుల ఘటనలో పాల్గొన్న ముగ్గురు వ్యక్తులను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఓ అధికారి తెలిపారు. వారు ఇంఫాల్ తూర్పు జిల్లాలోని మొయిరంగ్ కాంపూ సాజెబ్ వద్ద కాల్పుల ఘటనలో పాల్గొన్నారని తెలిపారు. వారి వద్ద నుంచి ఒక పిస్టల్, మందుగుండు సామాగ్రి, రూ. 15 లక్షల నగదును స్వాధీనం చెసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

# కృష్ణాజలాల వివాదంపై జగదీశ్వర్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఏప్రిల్20వెలుతురు:**
తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి జల వివాదం భగ్గుమంది. నాగార్జున సాగర్ టెయిల్ పాండ్‌లో నీటి నిల్వలు ఖాళీగా ఉండటం తీవ్ర కలకలం రేపింది. కృష్ణా జలాలు రగడ ఫీక్స్ చేరింది. ఏపీ, తెలంగాణ మధ్య మరోసారి కృష్ణా జలాల వివాదం చెలరేగింది. నాగార్జునసాగర్ టెయిల్ పాండ్‌లో నీటి నిల్వలు పూర్తిగా ఖాళీ అయ్యాయి. నీటి నిల్వలను ఏపీ పూర్తిగా వినియోగించుకోవడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు తాగునీటికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. రెండ్రోజుల క్రితం అడవిదేవులపల్లి దగ్గర టెయిల్ పాండ్‌ను సందర్శించారు నీటి పారుదల శాఖ కమిషనర్ సుల్తానియా. టెయిల్ పాండ్?లోని నీటిని ఏపీ గుట్టు చప్పుడు కాకుండా తరలించినట్లు వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. ఏపీ నీటి చౌర్యాన్ని ప్రభుత్వానికి తెలిపారు ఇరిగేషన్ అధికారులు. దీంతో ఆ నివేదిక ఆధారంగా ఏపీ తీరుపై కేఆర్ఎంబీకి లేఖరాసేందుకు సిద్ధమైంది తెలంగాణ సర్కార్. కొద్ది రోజులుగా టెయిల్ పాండ్ కుడివైపు నుంచి మొత్తం నీటిని ఖాళీ చేస్తుంది ఏపీ ప్రభుత్వం. మరోవైపు అత్యవసర సమయంలో టెయిల్ పాండ్ బ్యాక్ వాటర్ నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా తెలంగాణ జెన్కో విద్యుత్తి ఉత్పత్తి చేస్తుంది. దీనిపై మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. టేల్‌పాండ్ నీళ్లు చోరీకి గురికావడానికి ప్రధాన బాధ్యులు నల్గొండ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు జగదీశ్వర్‌రెడ్డి.

# తెలంగాణపై బీజేపీ నాయకత్వం ఫోకస్

## చివరి వారంలో రాష్ట్రానికి రానున్న ప్రధాని మోదీ

### వరసగా తెలంగాణకు అగ్ర నేతలు, మంత్రులు

**హైదరాబాద్,ఏప్రిల్20వెలుతురు:**
తెలంగాణపై భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఫోకస్ పెంచింది. డబుల్ డిజిట్ టార్గెట్‌గా రాష్ట్రానికి బీజేపీ జాతీయ నేతలు క్యూ కడుతున్నారు. ఇప్పటికే పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ హైకమాండ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతోంది. ఇందు కోసం ప్రత్యేక షెడ్యూల్ కూడా రెడీ రూపొందించింది. ఇప్పటికే బీజేపీ అగ్రనేతలు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులు తెలంగాణలో పర్యటించారు. పార్టీ శ్రేణులతో సమావేశమై ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేయనున్నారు. ఇక తాజాగా మరోసారి ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. కొద్దిరోజుల క్రితం తెలంగాణలోని పర్యటించిన ప్రధాని మోదీ ఆదిలాబాద్, సంగారెడ్డి, జగిత్యాల, నాగర్‌కర్నూల్, మల్కాజ్‌గిరి సభల్లో పాల్గొన్న ప్రధాని మోదీ.. ఈ నెల చివరి వారంలో రాష్ట్రంలో పర్యటించబోతున్నట్లు తెలుస్తోంది. మోదీ రాక సందర్భంగా బీజేపీ రాష్ట్ర నేతలు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. నామినేషన్ల పర్వం ఊపందుకోవడంతో మోదీ పర్యటనను దిగ్విజయం చేసేందుకు కషాయం దళం సిద్ధమవుతోంది. ఎక్కువ సభలు, రోడ్ షోలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు నేతలు. మోదీ సభలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్లాన్ చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల తర్వాత ప్రచారాన్ని మరింత హోరెత్తించేలా బీజేపీ ప్లాన్ చేస్తోంది. రెండో దశ పోలింగ్ తర్వాత వరసగా తెలంగాణకు అగ్ర నేతల క్యూ కడుతున్నారు. ఈ నెల చివరి వారంలో తెలంగాణకు రానున్న ప్రధాని మోదీతోపాటు అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో సభలు నిర్వహించేందుకు రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. వీలైనన్ని ఎక్కువ సభలు, రోడ్ షోలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు.

# యూపీలో బీజేపీ ఎంపీ అభ్యర్థి గుండెపోటుతో మృతి

**మొరాదాబాద్,ఏప్రిల్20వెలుతురు:**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. దేశవ్యాప్తంగా తొలిదశ పోలింగ్ ముగిసిన 24 గంటల వ్యవధిలోనే యూపీలో బీజేపీ ఎంపీ అభ్యర్థి మృతి చెందారు. గతకొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన.. గుండెపోటుతో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి కున్వర్ సర్వేశ్ సింగ్ కన్నుమూశారు. ఆయనకు శనివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రావడంతో ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు బీజేపీ ఎమ్మెల్యే రితేష్ గుప్తా వెల్లడించారు.

కున్వర్ సర్వేశ్ సింగ్ భౌతికకాయాన్ని మొరాదాబాద్‌లోని ఠాకూర్‌ద్వారా ప్రాంతానికి తీసుకురానున్నారు. ఆయన గొంతు సమస్యతో శుక్రవారం ఢిల్లీలోని ఎయిమ్స్ లో హెల్త్ చెకప్ కోసం చేరినట్లు యూపీ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు భూపేంద్ర చౌదరి తెలిపారు. ఇటీవలే ఆయన గొంతు సమస్యకు శస్త్ర చికిత్స కూడా చేయించుకున్నట్లు వెల్లడించారు. అనారోగ్య కారణాల దృష్ట్యా ఆయన ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొనలేదని భూపేంద్ర చౌదరి తెలిపారు. మొరాదాబాద్ లోక్‌సభ స్థానానికి శుక్రవారం ఓటింగ్ పూర్తయింది. ఇక్కడ ఎస్పీ, కాంగ్రెస్, బీఎస్పీలతో బీజేపీ పోటీ పడింది.కున్వర్ సర్వేశ్ ఓ వ్యాపార్తవేత్త కాగా.. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. అతను 1991 నుంచి 2007 వరకు, 2012లో ఠాకూర్‌ద్వారా స్థానం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014లో మోడీ హవాలో పార్టీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు.

కున్వర్ సర్వేశ్ సింగ్ కుమారుడు కున్వర్ సుశాంత్ సింగ్ ప్రస్తుతం బర్హాహర్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. మొరాదాబాద్ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కున్వర్ సర్వేశ్ సింగ్ చాలా కాలం ఎమ్మెల్యేగా ఉన్నారు. ఒకప్పుడు అమ్రోహా నుంచి ఎంపీగా కూడా ఉన్నారు. అంతేకాకుండా, అతని తండ్రి కూడా ఈ ప్రాంతం నుంచి ఎంపీగా పనిచేశారు. సర్వేష్ సింగ్ తండ్రి రాజా రాంపాల్ సింగ్ కూడా ఠాకూర్‌ద్వారా నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నారు.

ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం.. కున్వర్ సర్వేశ్ సింగ్ గెలిస్తే మొరాదాబాద్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. అయితే ఎన్నికల్లో ఇతర పార్టీల అభ్యర్థి గెలిస్తే ఉప ఎన్నిక జరగదు. మొరాదాబాద్ లోక్‌సభ స్థానం నుంచి సమాజ్‌వాదీ పార్టీ సిట్టింగ్ ఎంపీ ఎస్టీ హసన్ టిక్కెట్టును రద్దు చేసి రుచి వీరను పోటీకి దింపింది. ఎన్నికల ప్రచారంలో కూడా సర్వేష్ సింగ్ కూడా పాల్గొనలేదు.

సర్వేశ్ సింగ్ కుటుంబం అతని కోసం ప్రచారం చేసింది.బీజేపీ అభ్యర్థి, మాజీ ఎంపీ కున్వర్ సర్వేశ్ సింగ్ మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. ఇది బీజేపీ కుటుంబానికి తీరని లోటని.. మృతుల కుటుంబ సభ్యులకు ఆయన సానుభూతి తెలిపారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య కూడా ఆయనకు నివాళులర్పించారు.

# లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన సీపీఐ, సీపీఎం

**హైదరాబాద్,ఏప్రిల్20వెలుతురు:**
తెలంగాణలో ఎన్నికల పొత్తుపై కాంగ్రెస్ ప్రయత్నాలు ఫలించాయి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి నడిచేందుకు కామ్రేడ్స్ సిద్ధమయ్యారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన సీపీఐ, సీపీఎం మద్దతు కోరారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. దీంతో తెలంగాణలో బీజేపీని ఎదుర్కొనేందుకు తాము కాంగ్రెస్‌ట మద్దతు ఇస్తున్నామని లెఫ్ట్ పార్టీలు ప్రకటించాయి. పార్లమెంటు ఎన్నికల్లో మద్దతు కోరుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుక్రవారం సీపీఎం నేతలతో సమావేశమయ్యారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ నేతలతో భేటీ అయ్యారు. ఇక శనివారం సీపీఐ పార్టీ కార్యాలయంలో సీపీఐ ముఖ్య నేతలతోనూ చర్చలు జరిపారు. పార్లమెంటు ఎన్నికల్లో కలిసి పనిచేయాలని మూడు పార్టీల నేతలు నిర్ణయించారు.

బీజేపీని తెలంగాణలోకి రాకుండా అడ్డుకునేందుకు కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తామని సిపిఐ వెల్లడించింది. ఆ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మీడియా సమావేశంలో తెలిపారు.

సార్వత్రిక ఎన్నికలు దేశ భవిష్యత్తును, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని, నిర్ణయించే ఎన్నికలని ఇరు పార్టీల నేతలు తెలిపారు. మతోన్మాదంతో నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ భారత రాజ్యాంగానికి పెను సవాలు విసురుతున్నారని ఆరోపించారు. ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు లౌకికవాద పార్టీలతో కలిసి ఇండియా కూటమి ఏర్పడినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సహచరుల సూచనల మేరకే మద్దతు కోరినట్లు డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సహకారం, మద్దతు అందించాల్సిందిగా అభ్యర్థించానన్నారు. తెలంగాణలో లౌకికవాదాన్ని కాపాడే క్రమంలోనూ, పేద ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి, రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీని అడ్డుకునేందుకు కలిసి ప్రయాణించాలనే నిర్ణయానికి రావడం జరిగిందన్నారు భట్టి. ఈ సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలోని 17 లోక్ సభ నియోజకవర్గాల్లోనూ కలసి ముందుకు వెళ్ళాలని మూడు పార్టీలు నిర్ణయించాయి.

# నీటి కష్టాలు గట్టెక్కించేందుకు జలమండలి శ్రీకారం

## నాగార్జున సాగర్ ఎమర్జెన్సీ పంపింగ్

**హైదరాబాద్,ఏప్రిల్20వెలుతురు:**
హైదరాబాద్ మహానగరానికి వేసవి నీటి కష్టాలు గట్టెక్కించేందుకు జలమండలి శ్రీకారం చుట్టింది. అందుకోసం నాగార్జున సాగర్ జలాశయంలో ఎమర్జెన్సీ పంపింగ్ మొదలుపెట్టింది. 10 పంపులను ఉన్నతాధికారుల సమక్షంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. నాగార్జున సాగర్ లో నగర తాగునీటి అవసరాల దృష్ట్యా ఎమర్జెన్సీ పంపింగ్ ప్రారంభించినట్లు ఎండి తెలిపారు. అవసరమైతే, రెండో దశ అత్యవసర పంపింగ్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. నీటిలో తేలియాడే సబ్ మెర్సబుల్ పంపుల ద్వారా నీటి సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మే నెల 15 తేదీ నుంచి ఎల్లంపల్లి జలాశయంలో అత్యవసర పంపింగ్ ప్రారంభిస్తున్నట్లు వివరించారు. ఇదే కాకుండా.. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్, సింగూరు జలాశయాల్లో పుష్కలంగా నీరుందని, హైదరాబాద్ మహా నగర తాగునీటి సరఫరాకు ఎలాంటి ఢోకా లేదని స్పష్టం చేశారు. అవసరమైతే రెండు రిజర్వాయర్ల నుంచి ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా తాగునీరు అందించడానికి జలమండలి సిద్ధంగా ఉందన్నారు. నీటి వినియోగదారులందరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎండీ విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే, నాగార్జున సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 508 అడుగులకు చేరింది. నీటి మట్టం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో.. ఈ ప్రభావం హైదరాబాద్ తాగునీటి మీద పడకుండా. ఉండేందుకు ఏడేళ్ల తర్వాత అత్యవసర పంపింగ్ ప్రారంభించారు. చివరి సారిగా

2017 లో పంపింగ్ చేశారు. సాగర్ జలాశయంలోని ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు నుంచి పుట్టగండి అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని లిఫ్ట్ చేసి, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా నీటిని సేకరిస్తున్నారు. అక్కడ నీటిని శుద్ధి చేసి.. వాటిని హైదరాబాద్ కు తరలిస్తున్నారు. ఓఆర్ఆర్ వరకు విస్తరించిన హైదరాబాద్ మహా నగర వాసుల తాగునీటి అవసరాల కోసం జలమండలి సరఫరా చేస్తోంది. నాగార్జున సాగర్ జలాశయం, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్ %-% 1, 2, 3 ద్వారా రోజుకి 270 ఎంజీడీల నీటిని తరలిస్తోంది. ఈ లెక్కన నెలకు 1.38 టీఎంసీల నీటిని సరఫరా చేస్తుంది. అయితే ఏప్రిల్ 20వ తేదీ నాటికి నాగార్జున సాగర్ నీటి నిల్వ సామర్థ్యం 127.630 టీఎంసీ, 507.600 అడుగులు ఉంది. గతేడాది ఇదే రోజున 156.670 టీఎంసీలు, 524.000 అడుగుల నీరు ఉంది. ఈ ఏడాది నగరానికి సరఫరా చేసే సామర్థ్యం 2600 ఎంఎల్డీలకు పెంచారు. గతేడాదితో పోలిస్తే.. ఈ సంవత్సరం 175 ఎంఎల్డీల అదనపు నీటిని సరఫరా చేస్తుంది. ఈ నీటిని ప్రధానంగా బోర్ వెల్స్ ఎండిపోయిన ప్రాంతాల్లో సరఫరా చేస్తున్నట్లు వాటర్ వర్క్స్ అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే ఏప్రిల్15వ తేదీ నుంచి హిమాయత్ సాగర్ నుంచి అదనంగా 7 ఎంజీడీల నీటి సరఫరా చేస్తున్నట్లు జలమండలి పేర్కొంది. వచ్చే నెల 15 నుంచి మరో 30 ఎంఎల్డీల అదనపు నీరును సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది. ఇక ఏప్రిల్ 10వ తేదీ నుంచి ఉస్మాన్ సాగర్ నుంచి 5 ఎంఎల్డీల నీరు సరఫరా చేశారు. రెండు మైక్రో ఫిల్టర్స్ ను ఆక్టివేట్ చేశారు. వచ్చే నెల 5 నుంచి మరో 4 మాడ్యులర్ నీటి శుద్ధి కేంద్రాల ద్వారా 12 ఎంఎల్డీల నీటిని సరఫరా చేయనున్నట్లు హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు తెలిపింది.

# మానవ అవసరాలతో ప్రమాదం అంచున చైనా..

## మునిగిపోతున్న బీజింగ్, షాంఘై

### సహా అనేక నగరాలు

**న్యూఢిల్లీ:,ఏప్రిల్20వెలుతురు:**
మనుషుల అలవాట్లు, పర్యావరణానికి చేస్తున్న హానితో ప్రపంచంలో అనేక ప్రాంతాలకు ముప్పు వాటిల్లనున్నదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వర్షాలు, వరదలు కాలంతో సంబంధం లేకుండా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఓ వైపు భూమి కుంగిపోతుంది.. మరోవైపు మంచు కరిగిపోతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. తాజాగా చైనా కూడా మునిగిపోతోందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఒక నగరం తర్వాత మరొకటి కుంగిపోనున్నాయి. లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులుకానున్నారు. ప్రస్తుతం భారతదేశ పొరుగు దేశంలో పరిస్థితి దారుణంగా ఉంది. భూమిని భవన నిర్మాణాల కోసం, గనుల తవ్వకాలు అంటూ తవ్వేస్తున్నారు. అంతేకాదు నగరాల్లో లోతుగా తవ్వి మరీ నీటి వెలికితీత , పట్టణ భవనాలు , మౌలిక సదుపాయాలతో పెరుగుతున్న బరువు కారణంగా, ఎత్తైన భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించడం వల్ల మట్టిని తవ్వడంతో భూమిబలం తగ్గుతోంది. దీంతో చైనాలోని చాలా నగరాలు ప్రమాదంలో పడుతున్నాయి. బీజింగ్, టియాంజిన్ వంటి పెద్ద , జనసాంద్రత కలిగిన నగరాలు ప్రమాదం అంచున ఉన్నాయని.. ఇప్పటికే కుంగిపోతున్నాయని సైన్స్ జర్నల్‌లో ఇటీవల ప్రచురించిన పరిశోధనా జర్నల్ లో పేర్కొంది. చైనాలోని 45 శాతం శివారు ప్రాంతాలు వేగంగా కుంగిపోయి.. మునిగిపోతున్నాయి. ఇక్కడ భూమి క్షీణత సంవత్సరానికి 3 మిల్లీమీటర్ల వరకు ఉంటుంది. ఏడాదికి 10 మిల్లీమీటర్ల చొప్పున 16 శాతం భూమి కుంగిపోతుంది. 2015 నుంచి 2022 మధ్య, 20 మిలియన్ల కంటే ఎక్కువ జనాభా ఉన్న చైనా నగరాలు వేగంగా నేలకూలుతున్నాయని అధ్యయనం కనుగొంది. గత దశాబ్ద కాలంలో షాంఘై దాదాపు 3 మీటర్ల మేర కుంగిపోయింది. బీజింగ్ సబ్‌వేలు, హైవేలు సంవత్సరానికి 45 మిల్లీమీటర్ల వద్ద స్థిరపడతాయి. ఎత్తైన భవనాలు నిర్మిస్తుండడంతో భూమి కిందకు కుంగిపోతుంది. పొరుగు దేశంలో ఇలాంటి పరిస్థితి ఉండడంతో మన దేశం నగరాల పరిస్థితి ఎలా ఉంది అనే ప్రశ్న తలెత్తుతుంది. ప్రస్తుతం భారతదేశంలో నీటి సంక్షోభం స్పష్టంగా కనిపిస్తోంది. బెంగళూరు ఇప్పటికే పొడిగా మారింది. భూమి కింద నీరు అడుగంటిపోయింది. భారత్‌లో కూడా చైనా పరిస్థితిలా కొనసాగితే.. కోల్‌కతా, ముంబై వంటి పెద్ద మెట్రో నగరాలు కుంగిపోవచ్చని హెచ్చరిస్తున్నారు.

# కరీంనగర్‌లో బీఆర్ఎస్ గెలిస్తే రాష్ట్రంలో17 స్థానాలు గెలిచినట్టే

## బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్

**హైదరాబాద్,ఏప్రిల్20వెలుతురు:**
ఆగస్ట్ లో రైతు రుణమాఫీ చేస్తా అని కాంగ్రెస్ బోగస్ మాటలు చెబుతోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కాంగ్రెస్ పార్టీ చూస్తోందన్నారు. జూన్‌లో రుణమాఫీ చేయాలని 5700కోట్ల రూపాయలు లేని ప్రభుత్వం 30 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ ఎలా చేస్తుందని ప్రశ్నించారు.

ప్రజలను తిరిగి మోసం చేయాలని చూస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు లేవని.. రైతులను ఈ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. మళ్ళీ దళారి వ్యవస్థ నడుస్తోందని పేర్కొన్నారు. నామినేషన్లు మొదలు అయిన ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించలేదని విమర్శించారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ గెలిస్తే రాష్ట్రంలో17 స్థానాలు గెలిచినట్టేనన్నారు. ఇప్పుడు కరీంనగర్‌లో పోటీ చేస్తున్న అభ్యర్థులపై ఒక్క కేస్ కూడా లేదని.. ప్రజల కోసం పోరాటం చేసిన సంజయ్ పై కేసులున్నాయన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకి ఓడిపోతే పదవులు ఇవ్వలేదా? అవి పునారావాస కేంద్రాలా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే బీజేపీలో చేరుతానంటే తాము ప్రోత్సహించ లేదని.. బీజేపీలోకి ఎవ్వరు వచ్చినా.. రాజీనామా చేసి రావాల్సిందే నన్నారు. బీఆర్ఎస్ పార్లమెంటు ఎన్నికలలో మూడవస్థానానికి పరిమితమవుతుందన్నారు. కారు గుర్తు మీద పోటీ చెయడానికి ఎవ్వరూ ముందుకు రావడం లేదని విమర్శించారు. మాకు ప్రధాన పోటీ కాంగ్రెస్ తోనే వార్ వన్ సైడ్.. దేశంలో బీజేపీదే హవా చెప్పారు. కరీంనగర్ లో నన్ను ఓడగొట్టడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటయ్యారని ఆరోపించారు. నామినేషన్ లు ప్రారంభం అయిన కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి దొరకడం లేదని దుయ్యబట్టారు. గత పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా రాలేదని.. బీజేపీని ఎదుర్కొనే దమ్ము, ధైర్యం కాంగ్రెస్ కి లేదన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com